ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నల్లగొండ fb.com/vaartha
PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
6-7-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 156 పేజీలు : 10+4 వెల : 6.50

మరో నాలుగు రాష్ట్రాలపై బిజెపి ఫోకస్ 3లో
కాంగ్రెస్‌లో చేరిన 'ఆదిపురుష్' హనుమాన్ 5లో

# తెలంగాణలో బిజెపిని పవర్‌లోకి తెస్తా

## క్రమశిక్షణగల కార్యకర్తను
## పార్టీ ఆదేశాలు శిరసావహించా..
## త్వరలో ఖాజీపేటకు రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్
## బిజెపి కొత్త అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



బుధవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టు వద్ద రాష్ట్ర బిజెపి కొత్త అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న ఈటల, కార్యకర్తలు

**హైదరాబాద్, జూలై 5 ప్రభాతవార్త:** తాను పార్టీని ఎప్పుడు ఏదీ అడగలేదని, అధిష్టానం గురించి ఇచ్చిన అన్ని బాధ్యతలను, క్రమశిక్షణ గల కార్యకర్తగా నిర్వహించానని బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షులు కిషన్‌రెడ్డి వెల్లడించారు. తెలంగాణ బిజెపి అధ్యక్షుడిగా నియమించిన తరువాత మొదటిసారిగా ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. మొదటిసారి ఎంపిగా గెలిచా, నాలుగు సంవత్సరాలలో రెండేళ్ల కేంద్ర హోంశాఖ సహాయం మంత్రిగా చేశానని, కేంద్ర మంత్రిగా మోడి నాకు బాధ్యతలు అప్పగించారన్నారు. మరో రెండేళ్ల కేంద్ర, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రిగా పనిచేశానని అన్నారు. ఎప్పుడుపార్టీని ఏది అడగలేదని, మంత్రి అవుతానని కావాలని, ఏదీ అడగలేదు, పార్టీయే నన్ను గుర్తించింది, ఇప్పటి వరకు పార్టీ ఆదేశాలను పాటిస్తూ వచ్చానన్నారు. 1980 నుంచి ఈ రోజు వరకు పార్టీ సైనికుడిగా పనిచేశానని అన్నారు. పార్టీకి మించింది నాకు ఏదీ లేదు, పార్టీయే నా శ్వాస, పార్టీ కోసం, పార్టీ సిద్ధాంతం కోసం పనిచేసే ఒక క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను జాతీయ నాయకత్వం, రాష్ట్ర నాయకత్వంతో అందరితో కలిసి సమన్వయం చేసుకుంటూ ముందకెళ్తాం అన్నారు. వారి చర్చించి తెలంగాణలో వచ్చే శాసనసభలో ఎన్నికల్లో బిజెపిని అధికారంలోకి తీసుకొచ్చే లక్ష్యంతో ముందుకెళ్తాం అన్నారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి తీసుకొచ్చే ఆలోచనలో పార్టీ అధిష్టానం ఉందన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు. పార్టీ ముఖ్యనేతలతో సమావేశం ఏర్పాటు చేశాం అన్నారు. జూలై 8న ప్రధాని మోడి వరంగల్ వస్తున్నారని, ఈ రెండు రోజులు వరంగల్ సభ ఏర్పాటుపై చర్చించి, సభను విజయవంతం చేస్తామన్నారు. ఖాజీపేటలో రైల్వే పిరియాడిక్ ఓవర్‌హాలింగ్ యూనిట్ పెట్టాలని మొదట్లో కేంద్ర ప్రభుత్వం భావించినా, ప్రధాని నరేంద్రమోడి పెద్ద ≫2



బుధవారం హైదరాబాద్‌లోని మెట్రోభవన్‌లో అభివృద్ధి నివేదికను విడుదల చేస్తున్న మంత్రి కెటిఆర్. చిత్రంలో జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి

# హైదరాబాద్‌కు వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులు

## త్వరలోనే ప్రారంభం: మంత్రి కెటిఆర్
## 2022-23 వార్షిక నివేదిక విడుదల

**హైదరాబాద్, జూలై 5 ప్రభాతవార్త:** పల్లెలు దేశానికి పట్టుగొమ్మలు అయితే పట్టణాలు దేశానికి ఆర్థిక ఇంజన్లు అని పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత మున్సిపల్ శాఖ సాధించిన విజయాలను, అభివృద్ధి నివేదికను బుధవారం మెట్రో భవన్‌లో విడుదల చేశారు. ఎంఎయుడి 2022-23 వార్షిక నివేదిక, అర్బన్ తెలంగాణలో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై పది సంవత్సరాల 2014-2023 నివేదికను వివరించారు. ఈ ≫2



## బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడుగా రాజగోపాల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై5:** తెలుగు రాష్ట్రాలకు కొత్త అధ్యక్షులను నియమించిన భారతీయ జనతా పార్టీ అధిష్ఠానం బుధవారంనాడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నియమించింది. ఈ మేరకు బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఉత్తర్వులు వెలువరించారు. ≫2



## ఎన్సీపి అధ్యక్షుడుగా శరద్‌పవార్ తొలగింపు

### ఇసికి అజిత్ లేఖ

**ముంబయి,జులై 5:** బాబాయిపై తిరుగుబాటు చేసి డిప్యూటి సిఎంగా పదవిని పొందిన ఎన్సీపీ రెబెల్ అజిత్‌పవార్ తాజాగా ఎన్సీపీ జాతీయ అధ్యక్షుడుగా శరద్‌పవార్‌ను తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ఎన్నికల సంఘానికి రాసిన లేఖలో ఈఅంశాన్ని స్పష్టంగా వివరిస్తూ పార్టీ గుర్తు, ఎన్నికల గుర్తు, పార్టీ జెండా, పార్టీపేరు తమదేనని చెపుతూ తమను గుర్తించి ధృవీకరణ ≫2



## నేడు హైదరాబాద్‌కు బండి సంజయ్

### ఢిల్లీలో రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై5:** బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షుడుగా నియమితులైన కిషన్‌రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన తర్వాత హైదరాబాద్‌కు వచ్చారు. అయితే ఆయనతో పాటు కరీంనగర్ ఎంపీ, బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ హైదరాబాద్‌కు రావాల్సి ఉండగా, రాలేదు. బండి సంజయ్ ఢిల్లీలోనే ఉండిపోయి కేంద్ర రైల్వే మంత్రి ≫2



## జగన్ ఆస్తుల కేసులో 'సుప్రీం' నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై5:** జగన్ అక్రమాస్తుల కేసులో.. జగతి పబ్లికేషన్స్,భారతి సిమెంట్స్ తోపాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీనేత విజయసాయిరెడ్డికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. సిబిఐ కేసుల విచారణ తేలేవరకూ.. ఈడీ కేసుల విచారణ అపాలంటూ... తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ≫2

# కొత్త రంగాలపై ఐటి పంజా

## పన్ను ఎగవేత దారుల భరతం పట్టేందుకు చర్యలు
## ఐవిఎఫ్ కేంద్రాలపై ఫోకస్
## ఎన్ఆర్ఐ కోటా వైద్యసీట్లు, చెయిన్‌స్టోర్లపై దృష్టి
## వ్యాపారంగా మారిన మెడికల్ సీట్లు
## కోట్లల్లో పన్నుఎగవేస్తున్న మరికొన్ని రంగాలపైనా నిఘా




**న్యూఢిల్లీ, జులై 5:** దేశంలో ఇప్పటివరకూ పన్నుల ఎగవేతపై కేవలం కార్పొరేట్, వ్యాపార వర్గాలు, చలనచిత్ర నిర్మాతలు, పంపిణీ సంస్థలకే పరిమితం అయిన ఐటి సోదాలు దాడులు ఇకపై విభిన్న రంగాలకు విస్తరించాయి. పన్ను చెల్లింపులపరిధిని మరింత విస్తృతంచేసేందుకు వీలుగా కొత్తకొత్తరంగాలపై దృష్టి సారించింది. తాజాగా దేశంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఐవిఎఫ్ సెంటర్లపైనే ఫోకస్ పెంచింది. కృత్రిమ గర్భధారణ చికిత్స కేంద్రాల్లో ఐవిఎఫ్‌పేరిట లక్షల్లో గుంజుతున్న సంగతి తెలిసిందే. ఐవిఎఫ్ క్లినిక్‌లతోపాటు డిజైనర్ దుస్తుల మల్టీస్టోర్లు,చెయిన్ స్టోర్లపైనా దృష్టిపెట్టింది. ఇక వైద్యకళాశాలల్లో ఎన్ఆర్ఐ కోటా వైద్యవిద్య సీట్లు కోట్లరూపాయలకు అమ్ముడవుతున్నాయి. ఎన్ఆర్ఐకోటా పిజీసీట్లకయితే ముందు ఏడాదినుంచే అడ్వాన్సు రిజర్వేషన్లలో పోతుంటాయి. 2023-24లో పన్ను పరిధిని మరింత పెంచేందుకువీలుగా ఆదాయపు పన్నుశాఖ ఈ రంగాలపై సోదాలునిర్వహించేందుకు కసరత్తులు ముమ్మరంచేసింది. వీరంతా కోట్లల్లోనే పన్నులు ఎగవేతకు పాల్పడుతున్నట్లు అంచనా. చిన్న చిన్న క్లినిక్కుల తరహాలో ఇపుడు నగరానికి వెళ్లినా పదుల సంఖ్యలోకృత్రిమ గర్భోత్పత్తికేంద్రాలు దర్శనమిస్తున్నాయి. ఐవిఎఫ్, ఐసియుఐ ఇతర విధానాల్లో మా సక్సెస్‌రేటు 90శాతం పైనే అంటూ వివిధ రూపాల్లో ఇస్తున్న వ్యాపార ప్రకటనలకు పిల్లలులేని దంపతులు ఆకర్షితులవుతున్నారు. సంపన్నులయితే ఎంతైనా చెల్లించుకోగలుగుతారు. ఇపుడు సామాన్య మధ్యతరగతి కుటుంబాలు కూడా అనివార్యంగా ఈ వ్యవస్థను ఎంచుకుంటుండటంతో కోట్లల్లోనే ఈ వ్యాపారంజరుగుతోంది. దేశవ్యాప్తంగాచూస్తే మెట్రోనగరాలు, మహానగరాలు, మధ్యస్థాయి పట్టణాలకు కూడా ఈ ఐవిఎఫ్‌కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకువచ్చాయి. దేశం మొత్తంగాచూస్తే లక్షల్లోనే వీటి సంఖ్య ఉంది. ఇవేమీ వీలుకానిపక్షంలో అద్దెగర్భం పద్ధతి కూడా ఉందంటూ యువ దంపతులను ప్రోత్సహిస్తున్నారు. వీటిచెల్లింపులు కనిష్టంగా 30 లక్షలవరకూ ≫2



## హైకోర్టు సిజె భూయాన్‌కు 'సుప్రీం' జడ్జిగా పదోన్నతి

### జస్టిస్ వెంకటనారాయణ భట్టి పేరు కూడా సిఫార్సు చేసిన సుప్రీంకోర్టు కొలీజియం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై5:** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎస్.వెంకటనారాయణ భట్టిలకు పదోన్నతి లభించింది. సుప్రీంకోర్టు జడ్జీలుగా నియామకం చేసేందుకు వారి పేర్లను సుప్రీంకోర్టు కొలిజియం సిఫార్సు చేసింది. ఈ విషయాన్ని బుధవారంనాడు సుప్రీంకోర్టు వెల్లడించింది. ఉజ్జల భూయాన్ తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా 2022 జూన్ 28న బాధ్యతలు చేపట్టారు. భూయాన్ అస్సాంలోని గౌహాటీలో 1964 ఆగస్టు 2న జన్మించారు. గౌహతీ ప్రభుత్వ లా కాలేజీలో ఎల్ఎల్‌బి, గౌహతీ యూనివర్సిటీలో ఎల్ఎల్ఎం చేశారు.అస్సాంలోనే 1991లో బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకున్నారు. 2011,జులైలో అస్సాం అదనపు అడ్వకేట్ జనరల్‌గా, 2011 అక్టోబర్‌లో అదనపు జడ్జిగా నియమితులయ్యాడు.జస్టిస్ ఉజ్జల్ భూయాన్ 2019లో అక్టోబర్‌లో బాంబే హైకోర్టు జడ్జిగా నియమితుడై, అక్టోబర్ 3న ప్రమాణ స్వీకారం చేశాడు. జస్టిస్ ఉజ్జల్ భూయాన్ 2021 అక్టోబర్ 5న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితుడయ్యారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టీస్ సతీష్ చంద్ర మిశ్రా బదిలీ అవ్వడంతో ఆయన స్థానంలో 2022, మే 17న జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌ను హైకోర్టు కొత్త సీజేగా పదోన్నతి కల్పిస్తూ సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. జూన్ 28న తెలంగాణ హైకోర్టు సీజేగా ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఇప్పుడు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఆయన పేరును సుప్రీంకోర్టు కొలిజియం సిఫార్సు చేసింది.

# రాష్ట్రంలో 8 కొత్త మెడికల్ కాలేజీలు

## 10 వేలకు చేరువకానున్న ఎంబిబిఎస్ సీట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై5:** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మరో ఎనిమిది ప్రభుత్వ మెడికల్ కాలేజీలను మంజూరు చేసింది. జోగులాంబ గద్వాల్, నారాయణ్‌పేట్, ములుగు, వరంగల్, మెదక్,యాదాద్రి భువనగిరి,రంగారెడ్డి,మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో మెడికల్ కాలేజీలను ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఒక్కో కాలేజీలో 100 ఎంబిబిఎస్ సీట్లను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వం బుధవారంనాడు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి జిల్లాలకు ఒక మెడికల్ కాలేజీ అని సిఎం కెసిఆర్ అనుకున్న లక్ష్యం నెరవేరిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ట్విటర్ వేదికగా తెలిపారు. జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ కలిగిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ అవతరించబోతుందని తెలిపారు. ఈ అరుదైన రికార్డును తెలంగాణ సొంతం చేసుకుంటుందని తెలిపారు. ఈ 9 ఏండ్ల కాలంలో 29 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసిందని హరీశ్‌రావు చెప్పారు. మెడికల్ కాలేజీ ఏర్పాటుతో రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీట్లు 10వేలకు చేరువ కానున్నాయని మంత్రి హరీష్‌రావు అన్నారు. మారుమూల ప్రాంతాలకు సైతం సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు చేరువయ్యాయి. స్థానికంగా ఉంటూనే ఎంబీబీఎస్ చదివేందుకు అవకాశాలు పెరిగాయి. సిఎం కెసిఆర్ నాయకత్వంలో జరిగిన వైద్య విద్య విప్లవమిది అని మంత్రి కొనియాడారు. దేశ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చిన ఎంబీబీఎస్ సీట్లలో 43శాతంతెలంగాణకు చెందినవేనని ఆయన తెలిపారు. ప్రభుత్వ విభాగంలో దేశవ్యాప్తంగా 2118 ఎంబీబీఎస్ సీట్లు కొత్తగా అందుబాటులోకి ≫2



## 8న తెలంగాణలో ప్రధాని మోడీ పర్యటన ఇలా..

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై5:** ఈనెల 8న ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలంగాణ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. మోడీ శనివారం ఉదయం 9.45 గంటలకు ప్రత్యేక విమానంలో హకీంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి 9.50 గంటలకు హెలికాప్టర్‌లో బయల్దేరి 10.35కి వరంగల్ చేరుకుంటారు. 10.45 నుంచి 11.20 వరకు పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్ కాలేజీ మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో 11.30 నుంచి మధ్యాహ్నం 12.10 వరకు పాల్గొంటారు. సభ ముగిసిన అనంతరం 12.15కి హెలికాప్టర్‌లో బయలుదేరి... హకీంపేట విమానాశ్రయానికి 1.10కి చేరుకుంటారు. 1.15కి ప్రత్యేక విమానంలో రాజస్థాన్ వెళ్తారు.

# హైదరాబాద్‌లో జిఎస్టీ అధికారుల కిడ్నాప్

## సంచలనం సృష్టించిన ఘటన.. వెంటాడి పట్టుకొన్న పోలీసులు
## ఘటనపై కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ సీరియస్
## అదుపులో నలుగురు.. ప్రధాన నిందితుడు పరార్



బుధవారం హైదరాబాద్‌లో పోలీసుల అదుపులో సయ్యద్ ఫిరోజ్, ముజీబ్, ఇంతియాజ్, ముశీం

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), జులై 5 ప్రభాతవార్త:** జిఎస్టి అధికారులను కిడ్నాప్ చేసిన సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. ఈ సంఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సీజ్ చేసిన స్క్రాప్ దుకాణానికి పంచనామ చేసేందుకు వచ్చిన జిఎస్టి అధికారులను స్క్రాప్ వ్యాపారులు కిడ్నాప్‌చేశారు. సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని డాక్టర్స్‌కాలనీ, సాయికృష్ణనగర్ కాలనీలో గ్రేడ్‌వన్‌స్క్రాప్ దుకాణం ఉంది. ఆ దుకాణదారులు జిఎస్టి చెల్లించడం లేదన్న ఆరోపణల నేపథ్యంలో మంగళవారం జిఎస్టి అధికారులు దుకాణంపై తనిఖీలు చేపట్టారు. జిఎస్టి చెల్లించడం లేదని నిర్ధారణకు వచ్చిన అధికారులు దుకాణాన్ని సీజ్ చేశారు. బుధవారం దుకాణం పంచనామా చేసేందుకు జిఎస్టి ఇన్స్పెక్టర్ మనీష్, సూపరింటెండెంట్ ఆనంద్‌లు దుకాణానికి వచ్చారు. పంచనామా చేస్తుండగా దుకాణ ≫2

## భారీ వర్ష సూచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై5:** వర్షాకాల నేపథ్యంలో అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని జిహెచ్ఎంసీ అధికారులను మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆదేశించారు. వారాంతం నుంచి హైదరాబాద్‌కు భారీ వర్షం సూచన ఉన్న నేపథ్యంలో అంతర్గత విభాగాలతో పాటు ఇతర శాఖలతో కలిసి వర్షాల వల్ల ఎదురయ్యే పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. పారిశుద్ధ నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను మంత్రి కోరారు. అత్యంత కీలకమైన పారిశుద్ధ్య కార్మికులతో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిహెచ్ఎంసీ పరిధిలో ప్రారంభించిన వార్డు కార్యాలయాల వ్యవస్థపై సమీక్ష నిర్వహించిన ≫2



చైనాలో భారీ వర్షాలు కురవడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలిస్తున్న సహాయక సిబ్బంది

## జిహెచ్ఎంసి కమిషనర్‌గా పనిచేసిన లోకేష్‌కుమార్‌కు మంత్రి కెటిఆర్ అభినందనలు

**హైదరాబాద్, జూలై 5 ప్రభాతవార్త:** సుదీర్ఘకాలం పాటు జిహెచ్ఎంసి కమిషనర్‌గా పనిచేసిన సీనియర్ ఐఎఎస్ అధికారి లోకేష్‌కుమార్‌కు మంత్రి కెటిఆర్ అభినందనలు తెలిపారు. లోకేష్‌కుమార్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి అనేక కార్యక్రమాలను విజయవంతంగా పూర్తిచేసిందన్నారు. ప్రధానంగా ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా నగరంలో మౌలిక వసతుల కల్పన, ప్రజా రవాణా మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన ఎస్ఆర్‌డిపి, లింక్ రోడ్ల నిర్మాణం, ఎస్ఎన్‌డిపి వంటి వ్యూహాత్మక కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ఆయన కృషికి మంత్రి కెటిఆర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. జిహెచ్ఎంసి నుంచి బదిలి అయిన లోకేష్‌కుమార్‌కు శాలువాతో సన్మానించి, ఒక జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్, జలమండలి ఎండి దానకిషోర్, నూతన జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్ రాస్, మెట్రో రైల్ ఎండి ఎన్‌విఎస్‌రెడ్డి, జోనల్‌కమిషనర్లు, డిప్యూటీ కమిషర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి నేతలతో కిషన్‌రెడ్డి అత్యవసర సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై5:** బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన తర్వాత తొలిసారి హైదరాబాద్ విచ్చేసిన కిషన్‌రెడ్డికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. శంషాబాద్ విమానాశ్రయానికి భారీగా చేరుకున్న బిజెపి కార్యకర్తలు,ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ తదితరులు కిషన్‌రెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం గచ్చిబౌలి రాడిసన్ హోటల్‌లో బిజెపి నేతలతో కిషన్‌రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ప్రధాని మోడీ వరంగల్ పర్యటన ఏర్పాట్లపై చర్చించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో కిషన్‌రెడ్డికి ఇది తొలి సమావేశం. పార్టీ నేతలు డాక్టర్ లక్ష్మణ్, డికె అరుణ, ఈటల రాజేందర్,ఎంపీ అర్వింద్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## స్టెల్లాంటిస్ డిజిటల్ కార్యాలయాన్ని ప్రారంభించిన కెటిఆర్

**హైదరాబాద్, జూలై 5 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో అభివృద్ధి విప్లవంగా సాగుతుందని మంత్రి కెటిఆర్ అన్నారు. బుధవారం నానక్‌రాంగూడాలోని స్టెల్లాంటిస్ డిజిటల్ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ మానవ వనరులు, నైపుణ్యానికి హైదరాబాద్ రాజధాని అన్నారు. సస్టెయినబుల్ మొబిలిటీకి మాత్రమే మంచి భవిష్యత్తు ఉందన్నారు. మొబిలిటీ వ్యాలీలో స్టెల్లాంటిస్ భాగస్వామ్యం కావడం సంతోషకరం అన్నారు. హైదరాబాద్‌లో అభివృద్ధి విప్లవంగా సాగుతుందని, వ్యాపార విస్తరణకు నగరం ఎంతో అనుకూలమైందన్నారు. ప్రతి రెండు ఐటి ఉద్యోగాల్లో ఒకటి హైదరాబాద్‌లోనే ఉంటున్నాయన్నారు. రాష్ట్రంలో ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ ఐటి హబ్‌లను ప్రోత్సాహిస్తున్నామన్నారు. సమర్థ ప్రభుత్వం, పటిష్ట నాయకత్వం వల్లే పెట్టుబడులు వస్తున్నాయన్నారు.

## కొత్త రంగాలపై ఐటి పంజా

≫ ఉంటుందన్న అంచనాలున్నాయి. వీటన్నింటి గణాంకాలు సేకరించిన ఆదాయపు పన్నుశాఖ ఇపుడు ఈ రంగాలపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది. వాటి ఆదాయపు పన్ను రిటర్నులను పరిశీలించి తద్వారా వాటికి నోటీసులు జారీచేయాలన్న నిర్ణయానికి వచ్చింది. అలాగే డిజైనర్ బ్రాండ్ దుస్తులవ్యాపారం కూడా వందలకోట్లలో ఉంది. ప్రభుత్వ కల్పించే ప్రోత్సాహకాలు అందుకుంటున్న ఈ వ్యాపార వేత్తలు పన్నులు ఎగవేతకు పాల్పడుతున్నట్లు కచ్చితమైన నిర్ధారణకు వచ్చిన ఐటిశాఖ వీటిపైనా సోదాలకు ఉపక్రమిస్తోంది. ఇక వైద్యవిద్య అంటేనే కోట్లరూపాయల్లో ఖర్చు. అందులోనూ పిజి సీట్ల వ్యాపారం సంగతి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. కొన్ని రాష్ట్రప్రభుత్వాలే ఈ సీట్లను వాణిజ్యక్రమంచేయడంలో పాలుపంచు కుంటున్నాయి. గుజరాత్, రాజస్థాన్, పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్; పుదుచ్చేరి రాష్ట్రాల్లో ప్రభుత్వ వైద్యకళాశాలలు ఎన్ఆర్ఐ కోటాలతో ఉంటున్నాయి. ఎన్నారై కోటాలో గుజరాత్‌లో అయితే 14 నుంచి 20 లక్షలు వసూలుచేస్తున్నారు. రాజస్థాన్‌లో అయితే 16.3 లక్షలు, పంజాబ్‌లో 17 లక్షలు, హిమాచల్ 14 హర్యానాలో 17, పుదుచ్చేరిలో 15.6 లక్షలకు తగ్గకుండా ప్రైవేటు సంస్థలు యాజమాన్య కోటాలో ఫీజులు వసూలుచేస్తున్నారు. నిర్వహణ, మౌలికవనరుల పెంపుకోసమే అభివృద్ధినిధులు రూపంలో తీసుకుంటున్నట్లు మేనేజ్‌మెంట్లు చెపుతున్నాయి.

## భారీ వర్ష సూచన

≫ మంత్రి... ప్రజల నుంచి వస్తున్న స్పందనను అధికారుల ద్వారా తెలుసుకున్నారు. సమస్యలపై వార్డు కార్యాలయాన్ని సందర్శించిన పలువురితో తాము స్వయంగా ఫోన్‌లో మాట్లాడామన్న అధికారులు... వార్డు కార్యాలయం వ్యవస్థ పట్ల పౌరులు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు.

వార్డు కార్యాలయాలను ప్రజల్లోకి మరింతగా తీసుకుపోయేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. వార్డుల పరిధిలో ఉన్న కాలనీ సంక్షేమ సంఘాల భాగస్వామ్యంతో పలు కార్యక్రమాలు చేపట్టాలని వివరించారు. స్థానికంగా ఉన్న మహిళా సంఘాలు,ఇతర సంఘాల సహకారంతో కూడా వార్డు కార్యాలయ వ్యవస్థకు మరింత ప్రచారం కల్పించేందుకు అవకాశం ఉంటుందన్నారు.

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:05/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 489869
2nd Prize Rs.7000/- 95115
3rd Prize Rs.3500/-
05701 18049 20373 26414 47096
50082 51028 57674 76501 94474
4th Prize Rs.200/-
0167 0413 2266 3564 6117 6660 6899
7537 8077 8093
5th Prize Rs.100/-
0153 0686 1395 1764 2684 3809 4046
6207 6771 8023
6th Prize Rs.50/-
0042 1623 2651 4835 6394 7838 9174
0169 1728 2668 4881 6484 7865 9251
0331 1799 2891 4958 6504 7899 9268
0344 1929 2921 5126 6664 7925 9295
0393 1942 3605 5290 6950 8192 9377
0516 2036 3909 5325 7098 8419 9533
0597 2064 4238 5410 7122 8656 9650
0684 2157 4296 5642 7210 8782 9656
0970 2165 4328 5739 7250 8817 9705
1007 2239 4362 5855 7283 8836 9828
1056 2263 4570 5932 7546 8924
1246 2428 4572 5994 7547 8963
1275 2543 4626 6269 7652 8988
1550 2621 4638 6321 7662 8999
1607 2645 4729 6362 7687 9027

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 287350
2nd Prize Rs.7000/- 90685
3rd Prize Rs.3500/-
10167 17079 24563 34750 40085
48580 63532 65318 71823 99959
4th Prize Rs.200/-
0115 1321 2173 3726 4870 5019 6825
6931 7117 9605
5th Prize Rs.100/-
1505 3428 3510 4592 5454 6073 6269
7610 7619 8938
6th Prize Rs.50/-
0023 1174 2743 4159 5967 7268 8820
0049 1518 2828 4198 5980 7468 8884
0091 1532 3034 4419 6162 7543 9158
0140 1585 3048 4444 6262 7625 9209
0296 1726 3073 4652 6393 7655 9226
0401 1884 3171 4909 6411 7856 9297
0413 1960 3229 5049 6420 7920 9585
0447 1964 3339 5126 6442 8131 9636
0486 1977 3347 5194 6635 8383 9754
0583 1990 3404 5466 6650 8427 9762
0602 2098 3423 5536 6679 8499
0781 2448 3472 5635 6700 8508
0856 2596 3561 5725 6874 8604
0972 2719 3676 5828 7070 8654
1074 2734 4158 5870 7176 8656

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:05/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 592947
2nd Prize Rs.7000/- 72821
3rd Prize Rs.3500/-
11370 16274 23150 33530 47872
72670 80366 90453 98646 99297
4th Prize Rs.200/-
0910 1359 1405 1617 2678 2759 3262
3297 7597 9043
5th Prize Rs.100/-
0437 0660 2013 2863 4092 4952 6992
8700 9176 9972
6th Prize Rs.50/-
0110 1237 2681 4240 5508 7358 8685
0163 1437 2731 4322 5726 7443 8909
0223 1613 2897 4331 5743 7516 8942
0478 1762 2925 4364 5843 7663 8959
0514 1983 3072 4630 5992 7667 9010
0548 2033 3108 4704 6063 7677 9033
0694 2073 3148 4777 6118 7841 9039
0819 2099 3290 4838 6326 8138 9193
0837 2277 3306 4949 6436 8214 9265
0905 2280 3735 5010 6452 8320 9952
0913 2532 3739 5229 6485 8321
0958 2556 3955 5255 6525 8344
1153 2567 3964 5377 6727 8473
1155 2647 4035 5455 6818 8474
1218 2673 4214 5464 6854 8518

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 617385
2nd Prize Rs.7000/- 10754
3rd Prize Rs.3500/-
10813 15192 17927 22278 41822
57745 77438 84103 91262 99970
4th Prize Rs.200/-
0200 0864 4891 5619 5971 6246 6616
8662 9492 9847
5th Prize Rs.100/-
0028 0074 3144 4954 5339 6923 8747
8781 9198 9551
6th Prize Rs.50/-
0027 1457 3138 4588 6350 7688 9152
0134 1577 3241 4834 6391 7766 9169
0211 1581 3243 4903 6661 7956 9254
0283 1613 3249 4961 6708 7971 9416
0284 1661 3291 4976 6733 8615 9455
0327 1857 3339 4994 6858 8657 9457
0665 2044 3400 4996 6912 8660 9506
0765 2083 3425 5109 6963 8685 9671
0803 2086 3450 5241 7114 8786 9684
0825 2162 3818 5501 7240 8811 9912
0872 2336 4005 5930 7328 8814
0943 2337 4053 5995 7434 8829
0947 2521 4201 6091 7561 8854
1205 2605 4343 6272 7603 8927
1260 2899 4479 6287 7677 9026

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:05/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 215803
2nd Prize Rs.7000/- 49521
3rd Prize Rs.3500/-
09419 12841 14772 18633 38617
38656 45120 75888 85286 94214
4th Prize Rs.200/-
0076 0724 0871 0924 2453 3454 4741
5669 6736 9170
5th Prize Rs.100/-
0196 2033 2355 2364 2493 2850 3956
4451 9092 9594
6th Prize Rs.50/-
0036 1858 3234 4992 6374 8308 9292
0114 2102 3236 5007 6404 8343 9323
0143 2185 3276 5264 6876 8386 9325
0459 2227 3280 5464 6886 8430 9371
0494 2278 3529 5474 7092 8500 9447
0673 2360 3777 5599 7181 8545 9480
1029 2458 3782 5629 7210 8675 9561
1048 2462 3926 5717 7305 8694 9843
1129 2511 3929 5720 7332 8746 9954
1256 2562 4016 5737 7399 9005 9995
1270 2606 4116 5845 7578 9028
1478 2892 4483 6121 7885 9033
1736 2930 4689 6130 8119 9175
1758 3188 4803 6255 8147 9218
1817 3215 4966 6314 8235 9256

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 964972
2nd Prize Rs.7000/- 92836
3rd Prize Rs.3500/-
36561 40793 51243 53618 71714
82283 89722 95412 97125 99415
4th Prize Rs.200/-
0216 1525 2029 2806 2860 4707 5352
6562 7902 8656
5th Prize Rs.100/-
0963 3457 3470 4835 5529 7092 7280
8916 8978 9134
6th Prize Rs.50/-
0075 1139 2863 4915 6347 7455 9127
0150 1278 3017 4933 6402 7543 9220
0228 1508 3113 4955 6456 7585 9221
0268 1603 3185 5045 6550 7655 9263
0359 1668 3375 5370 6591 7688 9510
0381 1858 3467 5674 6595 7749 9530
0469 1917 3583 5727 6658 7806 9785
0526 1973 3774 5741 6741 7961 9821
0543 2065 3816 5822 6819 8117 9871
0578 2106 3833 5830 6924 8169 9952
0597 2152 4115 5867 7038 8444
0665 2359 4167 6036 7064 8670
0798 2405 4294 6138 7190 8674
0927 2682 4728 6318 7206 8798
1058 2824 4840 6345 7446 8813

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:05/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 514955
2nd Prize Rs.7000/- 27466
3rd Prize Rs.3500/-
00226 29867 32351 33007 42742
47024 51613 51924 78784 98132
4th Prize Rs.200/-
1396 2027 2324 2535 3291 5955 6010
6448 7960 8628
5th Prize Rs.100/-
1354 1466 2496 3411 4554 5387 6712
7911 8546 8688
6th Prize Rs.50/-
0006 1851 3270 4719 5829 7223 8456
0190 1917 3522 4722 5863 7311 8882
0352 1920 3688 4751 5866 7376 8940
0480 2110 3728 4940 5962 7411 9006
0912 2148 3996 5045 6383 7458 9302
1100 2262 4053 5046 6409 7624 9359
1129 2300 4184 5101 6443 7647 9659
1146 2611 4193 5104 6474 7669 9780
1332 2679 4204 5116 6547 7768 9812
1385 2757 4350 5124 6797 7914 9917
1601 2889 4423 5140 6850 8050
1632 2920 4469 5186 6920 8125
1786 2921 4513 5254 7035 8170
1817 2981 4582 5534 7073 8192
1829 3254 4659 5638 7126 8434

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 983574
2nd Prize Rs.7000/- 56247
3rd Prize Rs.3500/-
12979 16796 35594 39131 48259
49334 69107 72843 84525 90492
4th Prize Rs.200/-
0740 1912 2582 5992 6015 6101 7027
8271 8332 8950
5th Prize Rs.100/-
2200 2258 4076 5045 8384 8471 8893
9257 9311 9975
6th Prize Rs.50/-
0174 1609 3308 5252 6419 7661 9065
0198 1724 3338 5399 6564 7748 9132
0268 1798 3351 5448 6589 7820 9175
0351 2147 3362 5526 6667 7829 9219
0377 2252 3684 5778 6745 7863 9402
0520 2259 3800 5804 6978 8118 9468
0526 2319 4086 5816 7059 8200 9502
0710 2597 4400 5929 7105 8438 9850
0713 2621 4599 5970 7378 8482 9881
0905 2636 4650 6051 7409 8508 9988
0924 2904 4711 6137 7427 8649
1038 3033 4898 6251 7485 8662
1082 3099 4951 6332 7496 8699
1447 3202 5079 6339 7498 8851
1564 3266 5235 6349 7615 8964

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:05/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 946813
2nd Prize Rs.7000/- 32285
3rd Prize Rs.3500/-
05175 13552 28373 42542 45262
62007 64368 68140 76650 88944
4th Prize Rs.200/-
0113 1200 1526 2504 2772 4604 6195
6336 7793 8002
5th Prize Rs.100/-
0597 2158 2283 4258 4323 5105 5338
5359 5896 8626
6th Prize Rs.50/-
0098 1498 3524 5535 7071 8692 9455
0112 1594 3564 5544 7174 8839 9500
0477 1663 3584 5679 7262 8874 9511
0512 1728 3632 5831 7276 8896 9639
0604 2057 3673 5956 7319 8898 9678
0764 2076 3694 6035 7475 8934 9679
0815 2143 3719 6219 7647 9132 9691
0848 2215 3781 6246 7739 9175 9697
1012 2335 4019 6318 7848 9192 9880
1016 2645 4062 6368 8041 9200 9910
1088 3117 4153 6404 8059 9273
1160 3181 4533 6449 8099 9337
1329 3182 4973 6729 8413 9410
1337 3372 5152 6744 8459 9414
1435 3478 5529 6993 8649 9436

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 748504
2nd Prize Rs.7000/- 57357
3rd Prize Rs.3500/-
17297 21411 23012 24970 62105
71678 72260 77276 82385 97076
4th Prize Rs.200/-
0666 1445 2439 4520 5202 6147 7301
7518 8265 8273
5th Prize Rs.100/-
0965 3515 4648 4752 5734 6256 6597
7350 7685 9550
6th Prize Rs.50/-
0033 1738 3185 4346 6358 7543 9265
0047 1907 3343 4406 6372 7591 9368
0092 1987 3437 4454 6482 7624 9397
0096 2018 3511 4488 6591 8007 9398
0103 2024 3656 4678 6924 8164 9468
0241 2074 3734 4896 7034 8279 9561
0409 2085 3774 5226 7053 8366 9617
0931 2489 3790 5277 7065 8472 9717
1076 2490 3799 5456 7093 8595 9738
1095 2551 3817 5522 7208 8678 9998
1107 2854 4007 5609 7306 8839
1448 2864 4032 5933 7373 8951
1524 2928 4069 5995 7394 8966
1702 2940 4108 6095 7410 9108
1703 3083 4146 6210 7536 9165

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:05/07/23

SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 816263
2nd Prize Rs.7000/- 38100
3rd Prize Rs.3500/-
16855 27342 38944 49314 51685
62433 73107 84439 84910 95513
4th Prize Rs.200/-
1797 2225 2708 5240 5261 6264 6324
6488 6914 9760
5th Prize Rs.100/-
1004 1992 3890 4530 5573 7382 7460
7939 8733 9392
6th Prize Rs.50/-
0079 1742 3059 3855 6032 7181 9151
0158 1772 3092 4093 6219 7525 9168
0183 1833 3127 4103 6286 7583 9448
0204 2136 3132 4687 6347 7747 9467
0550 2264 3323 4711 6428 7795 9561
0574 2273 3463 4741 6536 8085 9622
0751 2483 3602 4764 6641 8256 9634
0870 2691 3622 5028 6661 8290 9678
0890 2729 3634 5201 6727 8297 9955
1082 2869 3653 5393 6753 8364 9997
1088 2906 3662 5483 6780 8394
1259 2911 3699 5493 6815 8534
1287 2933 3735 5551 6850 8964
1570 2991 3749 5568 6997 9098
1741 3034 3819 5570 7115 9150

DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 948665
2nd Prize Rs.7000/- 26815
3rd Prize Rs.3500/-
15206 15660 26356 37461 48113
59240 61748 72698 83446 94712
4th Prize Rs.200/-
0428 2057 2510 2638 2861 6943 7017
7500 8305 9498
5th Prize Rs.100/-
1505 2157 2229 2682 3942 4759 6594
7186 7504 9268
6th Prize Rs.50/-
0017 1698 3530 4528 6464 7525 8520
0143 1704 3615 4636 6491 7542 8678
0632 1909 3622 4672 6602 7785 8799
0681 2167 3707 4819 6715 7813 8828
0930 2180 3786 4912 6723 7855 8857
0960 2344 3832 4932 6921 7943 9018
1011 2547 3940 5235 6952 7981 9019
1044 2644 3969 5236 6953 8043 9074
1046 2709 3999 5627 6980 8065 9439
1239 2715 4088 5644 7065 8097 9958
1244 2808 4230 5947 7070 8129
1248 2923 4277 6138 7233 8332
1300 3070 4296 6257 7305 8396
1471 3124 4346 6305 7415 8430
1511 3521 4410 6384 7433 8515

## హైదరాబాద్‌కు వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులు

≫ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో అన్ని ఆర్టీసి బస్సులు ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తామని ప్రకటించారు. అలాగే భాగ్యనగరంలో త్వరలోనే 1000 ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభిస్తామని తెలిపారు. 111 జీవో ఎత్తివేతకు విధివిధానాలను రూపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు పురపాలక శాఖ ఖర్చు చేసిన అన్ని అంశాలు ఈ నివేదికలో పొందుపరిచామన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు పురపాలక శాఖ ఖర్చు చేసిన అన్ని అంశాలు ఈ నివేదికలో పొందుపరిచినట్లు తెలిపారు. పురపాలనలో ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గదర్శనంలో వచ్చిన నూతన పురపాలక చట్టం, పట్టణ ప్రగతి వంటి కార్యక్రమాల వల్లనే పట్టణాల అభివృద్ధి సాధ్యమైందన్నారు. ఎవరు అడగకున్న మా చిత్తశుద్ధితో, పారదర్శకంగా ఉండేలా ప్రతి యేడాది నివేదిక విడుదల చేస్తున్నామన్నారు. పల్లెలు దేశానికి పట్టుగొమ్మలు అయితే పట్టణాలు దేశానికి ఆర్థిక ఇంజన్లు అన్నారు. రాష్ట్రానికి ఆదాయం 70శాతం పట్టణాల నుంచే వస్తుందన్నారు. అందుకే పట్టణాల్లో మౌలిక వసతుల కోసం అప్పు తీసుకొచ్చి, దాన్ని భవిష్యత్తు కోసం పెట్టుబడి పెడుతున్నామన్నారు. ప్రధాని మోడి సూచనల మేరకే అహ్మదాబాద్ తరహాలో జిహెచ్ఎంసిలో మున్సిపల్‌బాండ్ల రూపంలో నిధులను సేకరించామన్నారు. రాష్ట్రంలో అన్ని పట్టణాల్లో వచ్చిన మార్పులను ప్రజలు గమనించాలన్నారు. గత తొమ్మిది సంవత్సరాలలో మార్పు ఉందో లేదో చూడాలని ప్రజలు కోరుతున్నాను అన్నారు. ఇంకా పట్టణాల పురోగతి కోసం చేయాల్సిన పనులున్నాయన్నారు.పట్టణాల కోసం నిబద్ధతతో పనిచేశాం కాబట్టే కేంద్రం కూడా గుర్తించాల్సిన పరిస్థితి కల్పించామన్నారు. అందుకే అనేక అవార్డులు, ప్రశంసలను ప్రత్యర్థి అయినా కేంద్రంలోని ప్రభుత్వం కూడా ఇవ్వాల్సి వస్తుందన్నారు. నగరంలో ప్రజా రవాణాను మెరుగుపరచడం, మెట్రో విస్తరణ, బస్సుల ఎలక్ట్రిఫికేషన్, పాతబస్తీకి మెట్రో కనెక్టివిటీ, భవిష్యత్తులో నిరంతరం నీటి సరఫరా, నాలాల మరమత్తుల కార్యక్రమాల వంటి కార్యక్రమాల చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. నగరపాలనలో ప్రజల భాగస్వామ్యం పెంచడం, వార్డు కమిటీల ఏర్పాటు, స్వచ్ఛబడి ఏర్పాటు, ప్రజలను కలుపుకుని పట్టణాలు రూపురేఖలు మార్చడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఐదుగురు కేంద్రమంత్రులు మారినా నగరంలో ప్రజా రవాణాకు రక్షణ భూములంటే ఇవ్వలేదని, ఒకటిన్నర ఎకరం కూడా ఇవ్వలేదన్నారు. శామీర్‌పేట, మేడ్చేల్ వైపు డబుల్ డెక్కర్ స్కైవేలుకడతాం.మెట్రో రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో కోచ్‌లనుపెంచేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. కంటోన్మెంట్‌పైన నిర్ణయం తీసుకోవాల్సి కేంద్రమే,మేము జిహెచ్ఎంసిలో కలుపాలని కోరుతున్నామన్నారు. 111 జిఓను రద్దు కోసం అన్ని పార్టీలు హామీలు ఇచ్చాయని,మేము చెప్పినట్లే జిఓను రద్దు చేశామన్నారు. జలమండలి ద్వారా జంటనగరాలలో సివరేజ్ ప్లాంట్ల నిర్మాణంచేస్తున్నామన్నారు. కొండపోచమ్మ నుంచి నగరానికి నీరు తీసుకుని వచ్చే ఆలోచన ఉందని, ఓఆర్ఆర్ రింగ్ మెయిన్ పూర్తిచేస్తామని, దీంతో నగరానికి నీటి రక్షణ వస్తుందన్నారు.హైదరాబాద్, రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు రూ.1,21,294 కోట్లు వెచ్చించామని, 2004 నుంచి 2014 మధ్యకాలంలో రూ.26,211.50కోట్లు ఖర్చు చేశామని, ఐదు శాతం అధికంగా నిధుల కేటాయింపు జరిగిందన్నారు.



బుధవారం న్యూఢిల్లీలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన బండి సంజయ్

## నేడు హైదరాబాద్‌కు బండి సంజయ్

≫ అశ్విని వైష్ణవ్‌తో భేటీ అయ్యారు. అశ్విని వైష్ణవ్ కార్యాలయానికి వెళ్లి కాజీపేట(హసన్‌పర్తి) నుంచి కరీంనగర్‌కు కొత్త రైల్వే లైన్ నిర్మించాలని కోరారు. ఈనెల 8న వరంగల్‌లో కాజీపేట వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్,పీవోహెచ్‌కు సంబంధించి భూమి పూజ చేస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లపై అశ్విని వైష్ణవ్... బండి సంజయ్‌తో చర్చించారు. కాజీపేట నుంచి కరీంనగర్‌కు కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించి సత్వర చర్యలు తీసుకోవాలని బండి సంజయ్ కోరారు. సానుకూలంగా స్పందించిన అశ్విని వైష్ణవ్ వెంటనే ప్రాజెక్టు సమగ్ర నివేదికను తెప్పించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో బండి సంజయ్‌తో పాటు కేంద్ర జలవనరుల శాఖ సలహాదారు వెదిరే శ్రీరాం. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప పాల్గొన్నారు. కాగా, బండి సంజయ్ గురువారం హైదారబాద్‌కు రానున్నారు.

## బిజెపిని పవర్‌లోకి తెస్తా

≫ మనసుతో ఖాజీపేటకు రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ మంజూరు చేసినట్లు వెల్లడించారు. యేడాదికి 2400 వ్యాగన్లను తయారుచేసే సామర్థ్యంతో 150 ఎకరాల్లో పరిశ్రమ రాబోతుందన్నారు. తెలంగాణాకు ఇంత పెద్ద పరిశ్రమ రావడం ఇదేమొదటి సారి అన్నారు. మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌తో తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగతాయని అన్నారు. 8న హన్మకొండ ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లో జరిగే బహిరంగసభ వేదికనుంచే రైల్వే మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ప్రధాని వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారని దీంతో పాటు రూ.6000వేల కోట్ల విలువైన జాతీయ రహదారులకు ప్రధాని భూమి చేయనున్నారని కిషన్‌రెడ్డి వెల్లడించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలు, దక్షిణాదిలో బిజెపి విస్తరణ తదితర అంవాలకు సంబందించి జూలై 9న హైదరాబాద్‌లో దక్షిణాది రాష్ట్రాల బిజెపి నాయకులతో కేంద్ర నాయకత్వం ఉదయం నుంచి సాయంత్రం వరకు సమావేశం కిషన్‌రెడ్డి వెల్లడించారు.

## జిఎస్టీ అధికారుల కిడ్నాప్

≫ యజమాని ఖయ్యూమ్ మాట్లాడేది ఉందంటూ అధికారులు ఇద్దరిని పక్కకు తీసుకెళ్లాడు. వారిని మాటల్లో పెట్టి మరో ఇద్దరితో కలిసి అధికారులు ఇద్దరిని బలవంతంగా కారులో ఎక్కించారు. అధికారులను కారులోకి ఎక్కించి క్షణాల వ్యవధిలో కిడ్నాప్ చేసి అక్కడి నుంచి పరారయ్యారు. ఇదంతా గమనించిన అధికారులు, కారు డ్రైవర్ వెంటనే తమ ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. పోలీసులకు సమాచారం రావడంతో రంగంలోకి దిగిన పోలీసులు అధికారుల సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా మలక్‌పేటలో అధికారులు వెళ్తున్న కారును గుర్తించారు. రాజీవ్‌చౌక్ వద్ద కిడ్నాపర్ల కారును పట్టుకొని అధికారులను క్షేమంగా వారి నుంచి విడిపించారు. కిడ్నాప్‌కు పాల్పడిన సయ్యద్ ఫిరోజ్, ముజీబ్, ఇంతియాజ్, ముశీర్ అనే స్క్రాప్ వ్యాపారులను సరూర్‌నగర్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మరో ప్రధాన నిందితుడు ఖయ్యూమ్ పరారీలో ఉన్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

**జిఎస్టీ అధికారుల కిడ్నాప్‌పై కేంద్రం సీరియస్ ..**

సరూర్‌నగర్ పరిధిలో జిఎస్టీ అధికారుల కిడ్నాప్ ..పోలీసులు ఆకేసును చేధించిన ఘటనను కేంద్రం తీవ్రంగా పరిగణించింది. ఈమేరకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ..అధికారుల కిడ్నాప్ ఘటనపై తెలంగాణ పోలీసులను ఆరా తీశారు. అధికారుల కిడ్నాప్ ఉదంతాన్ని తీవ్రంగా ఖండించిన ఆమె ..నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ డిజిపి అంజనీకుమార్, పోలీస్ కమిషనర్ ను ఫోన్‌లో కోరారు.

## జగన్ ఆస్తుల కేసులో 'సుప్రీం' నోటీసులు

≫ ఆదేశాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈడీ పిటీషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు... సెప్టెంబర్ 5లోగా సమాధానం చెప్పాలని... ప్రతివాదులుగా ఉన్న విజయసాయిరెడ్డి,భారతి సిమెంట్స్,జగతి పబ్లికేషన్స్ సంస్థకు నోటీసులు ఇచ్చింది. ఈ కేసు పూర్తిస్థాయి విచారణ... సుప్రీంకోర్టులో ద్విసభ్య ధర్మాసనం చేపట్టాలో,లేదంటే త్రిసభ్య ధర్మాసనం చేపట్టాలో... అరోజే నిర్ణయిస్తామని తెలిపింది. సిబిఐ,ఈడీ కేసుల విచారణ సమాంతరంగా కొనసాగించవచ్చని, గతంలో హైదరాబాద్‌లోని సిబిఐ ప్రత్యేక కోర్టు ఆదేశాలివ్వగా... వాటిని నిందితులు తెలంగాణ హైకోర్టులో సవాల్ చేశారు. అయితే, సిబిఐ చార్జిషీట్లపై తీర్పు వెల్లడైన తర్వాతే ఈడీ కేసుల విచారణ చేపట్టాలని తెలంగాణ హైకోర్టు 2021లో తీర్పు ఇచ్చింది. తెలంగాణ హైకోర్టు ఆదేశాలను... ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్... సుప్రీంలో సవాల్ చేసింది.

## వారం - వర్జ్యం

**6-7-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
తదియ ఉ.10-29; శ్రవణం ఉ.07-11
తదుపరి ధనిష్ట తె.05-30
వర్జ్యం ఉ.10-54 ల 12-23
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. భాగస్వామ్య వ్యాపారులకు సమస్యలు.

**వృషభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికంగా ఉంటుంది.

**మిథునం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. రుణాలు తీరుస్తారు.

**కర్కాటకం:** శుభ కార్యాల్లో పాల్గొం టారు. మిత్రులను కలుసుకుంటారు.

**సింహం:** కొత్త విషయాలు తెలుసుకుం టారు. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**కన్య:** మనోధైర్యంతో సమస్యలు ఎదుర్కొం టారు. ధార్మిక చింతన అలవడుతుంది.

**తుల:** ఉద్యోగులకు స్థాన చలనం. విద్యార్థులకు శ్రమ అధికం.

**వృశ్చికం:** ఉత్సాహంగా గడుస్తుంది. స్వల్ప ధన నష్టం. వ్యాపారులకు పోటీ అధికం.

**ధనుస్సు:** ఉద్యోగాభివృద్ధి తృప్తినిస్తుంది. ఉత్సాహంగా గడుస్తుంది.

**మకరం:** విదేశీ వస్తువులు కొనుగోలు చేస్తారు. కుటుంబంలో మనస్పర్థలు.

**కుంభం:** ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండండి. ఖర్చులు అధికం.

**మీనం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించు కుంటారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

## బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడుగా రాజగోపాల్

≫ మంగళవారంనాడు తెలుగు రాష్ట్రాలకు కొత్త అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జేపీ నడ్డా.... హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా ఎంపిక చేశారు. మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిని... జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నియమించారు. ఈ నియామకాలపై ఉత్తర్వులు వచ్చిన తర్వాత కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి.... ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిశారు. ఈ భేటీ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైన వేళ... బిజెపి బుధవారంనాడు రాజగోపాల్‌రెడ్డిని పార్టీ జాతీయ కార్యవర్గంలోకి తీసుకోవడం ప్రాధాన్యం సంతకరించుకుంది.

## శరద్‌పవార్ తొలగింపు

≫ ఇవ్వాలని కోరారు. తమకు మెజార్టీ ఎమ్మెల్యేల మద్దతున్న దని, 29 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎమ్మెల్సీలు తమవైపే ఉన్నందున తమదే అసలు సిసలైన ఎన్సీపీ అని అజిత్ వెల్ల డించారు. పార్టీని స్థాపించిన ఆద్యుడు శరద్‌పవార్‌ను పార్టీనుంచి తొలగించడం ఇపుడు మహారాజకీయాల్లో సంచలనం కలిగించింది. అయితే శరద్‌పవార్ మాత్రం ఇవేమీ తాను లెక్కచేయనని, పార్టీ ఎన్నికల గుర్తులు కూడా తమకే చెందుతాయన్నారు. తన మద్దతుదారులతో మాట్లాడుతూ ఎన్నికల గుర్తు పోతుందన్న ఆందోళన వద్దని భరోసా ఇచ్చారు. ఇపుడు ఎంతమంది ఎమ్మెల్యేలు తమతో ఉన్నారన్నదే చర్చనడుస్తోందని, అయితే తానేమీ ఈ విషయాలపైశ్రద్ధపెట్ట లేదని, గతంలో మాకు 68 మంది ఎమ్మెల్యేలున్నారని, తాను కొంతకాలం బయటకు వెళ్లడంతో 62 మంది తమను వీడివెళ్లిపోయారని ఆసమయంలో నావద్ద కేవలం ఆరుగురు మాత్రమే ఉన్నారని శరద్‌పవార్ గుర్తుచేసారు. ఎన్నికల్లో 62 మంది ఫిరాయింపుదారుల్లో కేవలం నలుగురు మాత్రమే వెనక్కిరాగలిగారని, మేం ఎన్నికల్లో కొత్తముఖాలతో గెలిచామని శరద్‌పవార్‌పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని, నేనుసైతం గతంలో అనేక గుర్తులపై వేరువేరు ఎన్నికల్లో పోటీచేసిన అంశాన్ని శరద్‌పవార్ గుర్తుచేసారు.

## మెడికల్ కాలేజీలు

≫ రాగా అందులో 900 సీట్లు మన రాష్ట్రానికి చెందిన మెడికల్ కాలేజీలవేనని పేర్కొన్నారు. మరోవైపు ఆరోగ్య తెలంగాణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దయాగ్నోస్టిక్స్ సెంటర్లలో ప్రస్తుతం 54 పరీక్షలు ఉచితంగా చేస్తుండగా... మరో 134 వైద్య పరీక్షలు అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో చేసిన పరీక్షలకు సంబంధించిన రిపోర్టులను రోగి,వైద్యుల సెల్‌ఫోన్లకు రిపోర్టులను పంపిస్తారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో టిఫా స్కాన్, 2డి-ఎకో రేడియాలజీ ల్యాబ్‌లను సైతం సర్కార్ అందుబాటులోకి తీసుకొచ్చింది.

## వివేకా హత్య కేసు..పిఎ కృష్ణారెడ్డి పిటిషన్‌ను
# కొట్టివేసిన సుప్రీం కోర్టు

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో తనను బాధితుడిగా చూడాలన్న వివేకా పిఎ కృష్ణారెడ్డి పిటిషన్‌ను సుప్రీంకోర్టు బుధవారం డిస్మిస్ చేసింది. ఇదే సమయంలో దస్తగిరి అప్రూవర్‌గా మారడాన్ని సవాల్ చేసే అధికారం తనకు వున్నట్లుగా కృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఇదే అంశమై బుధవారం ఉదయం సుప్రీం కోర్టులో జరిగిన విచా రణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. వివేకా హత్య కేసులో తాము జోక్యం చేసుకునేందుకు సిద్ధంగా లేమని పేర్కొన్న సుప్రీంకోర్టు, ఈ విషయంలో వాద ప్రతివాదనలు తెలంగాణ హైకోర్టు ముందు చెప్పుకోవాలని పేర్కొంది. దీనిపై తమతో సంబంధం లేకుండా హైకోర్టు స్వతంత్రంగా తగిన నిర్ణయం తీసుకోవచ్చని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. దీనిపై గురువారం లిఖితపూర్వకమైన ఆదేశాలు ఇస్తామని వెల్లడించింది.

## తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి...ఆర్టీసీ ఎండి సజ్జన్నార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై5:** బండ్లగూడ జాగీర్ దుర్ఘటనపై ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ తనదైన శైలిలో స్పందించారు. తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో జాగ్రత్తగా వుండాలని. మితిమీరిన గరాబాం చేస్తే అనవసర ప్రమాదాలకు కారకులైన ఇతరుల మరణాలకు బాధ్యులవుతారని ఆయన తెలిపారు. బండ్ల గూడ జాగీర్ ప్రమాదానికి ఒక యువకుడి నిర్లక్ష్యం కారణంగా తేలడం తెలిసిందే. అతనికి లైసెన్స్ కూడా లేని విషయాన్ని సజ్జన్నార్ ఎత్తిచూపారు. యువకులకు కార్లను అప్పగిస్తున్న తల్లిదండ్రులు, ఇతరులు వారికి అన్ని జాగ్రత్తలు తెలపాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు వాహనాలు నడపడం వల్ల వారితో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పువున్న విషయాన్ని యువకుల తల్లిదండ్రులు గమనించాలని ఆయన సూచించారు. ఈ తరహా ఘటనలపై పోలీసులు మరింత కఠినంగా వ్యవహరించి భవిష్యత్తులో ఇటువంటివి పునరావృత్తం కాకుండా చూడాలని ఆయన కోరారు.

# మరో నాలుగు రాష్ట్రాలపై బిజెపి ఫోకస్

## సంస్థాగత మార్పులపైనే కీలక కసరత్తులు



**న్యూఢిల్లీ,జులై 5:** నాలుగు రాష్ట్రాలకు బిజెపి రాష్ట్ర సారథులను ప్రకటించిన బిజెపి మరికొన్ని రాష్ట్రాలకుసైతం చీఫ్‌లను నియమించడం కొందరిని మార్చడం వంటి వాటిని షురూ చేస్తోంది. వాటిలో మధ్యప్రదేశ్, జమ్ముకాశ్మీర్, కేరళ, కర్ణాటక రాష్ట్రాలుకూడా ఉన్నాయి. కేబినెట్‌లో సమూల మార్పులుంటాయని భావించిన వారు మొదటిసారి భేటీలో ఎలాంటి సంకేతాలు రాలేదు. కాగా బుధవారం కూడా మళ్లీ కేబినెట్‌భేటీ జరిగింది. ఈసమావేశంలో వివరాలపైనే నేతల ఆసక్తి ఉంది. ఎన్నికలు సమీపిస్తున్న రాష్ట్రాలకు మంత్రిపదవుల్లో ఉన్ననాయకులను రాష్ట్రాలకు పంపిస్తున్నట్లు సంకేతాలిచ్చింది. అందులోభాగంగానే జి.కిషన్‌రెడ్డిని తెలంగాణకు నియమించింది. రానున్న రెండుమూడురోజుల్లో కీలక పదవుల్లో మార్పులుచేర్పులు ఉంటాయని హైకమాండ్ సంకేతాలిచ్చింది. కులం, అధికారం, మిత్రపక్షాల్లో ఉన్నపట్టు వంటి వాటిని బేరీజువేస్తూ ఈ నియామకాలు చేపట్టింది. రానున్న 2024 సార్వత్రిక ఎన్నికలతోపాటు, ఏడాది చివరిలో జరిగే అసెంబ్లీ ఎన్నికలపైనా ఫోకస్‌పెట్టింది. అసెంబ్లీ ఎన్నికలకంటే ముందు సార్వత్రిక ఎన్నికలపైనే ఎక్కువ దృష్టిపెట్టిందని తెలుస్తోంది. మహారాష్ట్రలో ఎన్సీపీలో చీలికతో లాభపడిన బిజెపి అదే దారిలో మరికొన్ని రాష్ట్రాలపైనే ఫోకస్‌పెట్టింది. బీహార్‌లో బిజెపిని కాదని, ఆర్జేడితో కలిసి వెళ్లిన నితీష్‌కుమార్‌ను మళ్లీ వెనక్కి చేర్చుకునే కసరత్తులుప్రారంభించిందని సమాచారం. దీనికితోడు ఆర్జేడి అధ్యక్షుడు, డిప్యూటి సిఎం తేజస్వి యాదవ్‌తో పాటు ఆయన కుటుంబం మొత్తంగా సిబిఐ కేసులు నమోదు చేయడం ఛార్జిషీట్లు దాఖలు చేయడంతో అప్రతిష్ట పెరుగుతున్నదని భావిస్తున్న నితీష్ కూడా మళ్లీ కమలంవైపు చూస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే బిజెపి నేతలు కూడా సంప్రదింపులు షురూ చేసారని చెపుతున్నారు. మరో బలమైన గిరిజన నాయకుడు, జార్ఖండ్ మొదటి ముఖ్యమంత్రి బాబూలాల్ మరాండిని రాష్ట్ర చీఫ్‌చేయడం వెనుక మళ్లీ రాష్ట్రాన్ని చేజిక్కించుకునే కార్యాచరణ ఉంది. శక్తివంతమైన గిరిజన నేతగా ఉన్న మరాండి ఆరెస్సెస్ ప్రచారక్‌గా ఉన్నారు. బిజెపి నుంచి వెళ్లిపోయి 2002లో జార్ఖండ్ వికాస్ మోర్చాను ప్రారంభించారు. ఆ తర్వాత 2020లో తన జెవిఎంను బిజెపిలో విలీనంచేసారు. బిజెపి శాసనసభాపక్షనేతగా కూడా ఆయన్ను నియమించింది. 2019లో గిరిజనేతరుడు రఘువర్‌దాస్‌ను సీఎంగా ఎంపికచేసింది. దీనితో 28 సీట్లలో పోటీకి దిగితే కేవలం రెండు గిరిజనస్థానాలు మాత్రమే గెలుచుకుంది. ఇపుడు మరాండిని నియమిం చడంద్వారా గిరిజన సమస్యలపై తమ పార్టీ చిత్తశుద్ధితో ఉందని నిరూపించుకునే యత్నంచేసింది. ఇక పంజాబ్ పరంగా చూస్తే జాట్ ఓట్లను పటిష్టంగా రాబట్టుకు నేందుకు సునీల్‌జాఖర్‌ను బిజెపి చీఫ్‌గా ఎంపిక చేసింది.కాంగ్రెస్‌నుంచి బిజెపిలోకి వచ్చిన జాఖర్ హిందూజాట్‌లలో శక్తివంతమైన నేత. కెప్టెన్ అమరీందర్‌తోపాటే గతఏడాది బిజెపిలోకి వచ్చారు. పట్టణప్రాంతాల్లోని హిందూ ఓటర్లను సైలెంట్‌గారాబట్టేందుకు బిజెపి సునీల్‌కు చీఫ్ పదవి ఇచ్చింది. ఇక కర్ణాటక పరంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓటమి పాలయిన బిజెపి రాష్ట్రచీఫ్‌ను మార్చా లనే నిర్ణయానికి వచ్చింది. కర్ణాటకలో కేంద్ర మంత్రి మన్సుక్ మాండవీయ, బిజెపి నేత వినోద్ తావ్డేలు పరిశీల కులుగా వచ్చారు. లింగాయత్ కులానికి చెందినవారినే శాసనసభ ప్రతిపక్షనేతగా నియమించాలని, వొక్కలిగ వర్గానికి పార్టీ చీఫ్‌పదవి ఇచ్చేందుకు నిర్ణయించింది. పార్టీలో జాతీయస్థాయి సీనియర్లు, కేంద్రమంత్రులను కూడా పార్టీ అవసరాల కోసం రాష్ట్ర చీఫ్‌లుగా పంపించేందుకు బిజెపి హైక మాండ్ నిర్ణయించింది.

## రేపు డయల్ యువర్ ఇఓ

**తిరుమల,జులై 5ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి తిరుమలకు వచ్చిన భక్తులు ఇక్కడ సౌక ర్యాలు, సమస్యలపై సూచనలు, సలహాలతోబాటు ఫిర్యాదు చేయడానికి వీలుగా ప్రతినెలానిర్వహించే



"డయల్ యువర్ ఇఓ"కార్యక్రమం (రేపు)శుక్రవారం ఉదయం జరుగుతుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు తిరుమల అన్నమయ్యభవనంలో ఏర్పాటు చేసిన 0877--2263261 నంబర్‌కు భక్తులు ఫోన్‌చేసి నేరుగా ఇఓ ఏవి ధర్మారెడ్డికి తమ సమస్యలు తెలియజేయవచ్చు.

## పోలవరం ఇక పూర్తి కాదనే స్థితికి తీసుకొచ్చారు
### ఎపి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు ఇక పూర్తి కాదనే స్ధితికి ప్రజలను తీసుకొచ్చారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ,మాజీ ఎంఎల్‌ఏ కె.రామకృష్ణ ఏపీ ప్రభుత్వంపై ఆరోపణలు చేసారు. పోలవరం నిర్మాణం చేస్తున్న వారే నష్టం జరిగిందని చెప్తున్నారన్నారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలవరం నిర్మాణానికి కేంద్రం పూర్తి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. సంవత్సరానికి రూ.15వేల కోట్లు చొప్పున విడుదల చేసిఉంటే ఈ పాటికే పోలవరం పూర్తయ్యేదన్నారు. ఇప్పుడు కేంద్రమే పూర్తి బాధ్యత తీసుకుని, పోల వరం పూర్తి చేయాలని కోరారు. అమూల్ కంపెనీకి విజయ ఆస్తులు ఎందుకు దోచిపెడుతున్నారంటూ ఆరోపించారు. ఈ విషయంలో రైతు సంఘాల ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తాను ఏయే అంశాలపై మాట్లాడింది ప్రజలకు స్పష్టతను ఇవ్వాలన్నారు.

## కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి
### తెలంగాణ రవాణా రంగ కార్మికుల జెఎసి

**హైదరాబాద్,జులై 5,ప్రభాతవార్త:** రవాణా రంగ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని అలాగే ఓలా,ఊబర్,రాయపిడో బైక్ టాక్సీలను రద్దు చేయాలని తెలంగాణ రవాణా రంగ కార్మికుల జేఏసీ డిమాండ్ చేసింది. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రవాణా రంగ కార్మికుల భద్రత కొరకు ఆటో,క్యాబ్, లారీ ,గూడ్స్,మెకానిక్ అసోసియేషన్‌లతో కలిసి తెలంగాణ రవాణారంగ కార్మికుల ఐక్యసమితిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా కన్వీనర్ ఎస్.సదానందం మాట్లాడుతూ మన రాష్ట్రంలో 2కోట్లపైచిలుకు జనాభా రవాణారంగంపై ఆధారపడి జీవనం సాగిస్తుందని ఇంత పెద్ద వ్యవస్థ మీద కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. అందరికీ ఐక్యం చేసి హక్కును సాధించుకోవడం కోసమే రవాణా రంగంలోని కార్మికులందరినీ కలుపుకుంటూ జేఏసీ ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రప్రభుత్వం కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని, తెల్లరేషన్‌కార్డు కలిగిన డ్రైవర్లకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలన్నారు. అలాగే హైదరాబాద్‌లో కొత్త ఆటోలకు పర్మిట్‌లు ..పెరిగిన క్వాటర్ టాక్స్, గ్రీన్‌టాక్స్‌ను తగ్గించాలన్నారు. అలాగే పెట్రోల్,డీజిల్‌ను జిఎస్‌టీ పరిధిలోకి తేవాలని ప్రైవేట్ డ్రైవర్లకు కనీస వేతనచట్టం అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో నాయ కులు రాజశేఖర్‌రెడ్డి, రామకృ ష్ణారెడ్డి,

# భారీ వర్షాలతో నాలుగు రాష్ట్రాలు అతలాకుతలం
## హిమాచల్, ఉత్తరాఖండ్, కేరళలో భారీ వర్షాలు

**న్యూఢిల్లీ,జులై 5:** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. దక్షిణాదిలోని కేరళ రాష్ట్రంలోని తీరప్రాంత జిల్లాలను భారీ వర్షాలు, వరదలు అతలాకుతలంచేస్తున్నాయి. అలాగేవిధంగా హిమాచల్‌ప్రదేశ్‌లోకూడా భారీ స్థాయి వర్షాలు కురుస్తున్నట్లు వాతావరణశాఖ ప్రకటించింది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఎల్లో హెచ్చరికలుజారీచేసింది. భారీ వర్షాలు, ఉరుములు మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. ఈనెల తొమ్మిదవ తేదీవరకూ కొనసాగుతాయని, రానురాను 11వ తేదీవరకూ విస్తరించవచ్చని వాతావరణశాఖ హెచ్చరించింది. సిమ్లా, మండి, సిరమౌర్, సోలన్‌జిల్లాల్లో భారీ వరదలు సంభవించేప్రమాదం ఉందని హెచ్చరించింది. ఖాద్‌గ్రామంలో భారీ వర్షాలకు పది ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈనెల 24వ తేదీనుంచి రుతుపవనాలుప్రవేశించినప్పటినుంచి వర్షాల కారణంగా ఇప్పటివరకూ 275.86 కోట్లు నష్టం వాటిల్లిందని, ప్రజా పనులశాఖకు 144.04 కోట్లు, జల్‌శక్తి విభాగానికి 100.97 కోట్లు నష్టం వాటిల్లిం దని, 23 రోడ్లు దెబ్బతిన్నాయని, వీటిని ట్రాఫిక్ పరంగా మూసివేసినట్లు ప్రభు త్వం ప్రకటించింది. సాగులో ఉన్న పంటలకుసైతం నష్టం ఉంటుందని, పండ్ల జాతులకు అపారనష్టం ఉంటుందని, మంచినీరు, విద్యుత్ సరఫరాలకు అవాంతరం కలుగుతుందని హెచ్చరించింది. కేరళ, ఉత్తరాఖండ్, రాజస్థాన్, పశ్చిమబెంగాల్‌లోని కొన్ని ప్రాంతాలు, సిక్కిం, ఒడిశాలోని కొన్ని ప్రాంతాల్లో రుతుపవనాల ప్రభావం భారీగా ఉన్నట్లు తేలింది. అలాగే మహారాష్ట్రలోని నాసిక్, పూణె ప్రాంతాలతోపాటు ముంబయి



మహానగరంలో కూడా వర్షాలు ముంచెత్తుతున్నాయి.

# మూడు రోజుల పాటు వానలు
## 7 జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలకు అవకాశం

**హైదరాబాద్, జూలై 5, ప్రభాతవార్త:** తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు ఉంటాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో వీటి వివరాలను తెలిపింది. బుధవారం ఆవర్తనం ఉత్తర, మధ్య బంగాళాఖాతంలో సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల నుండి 7.6 కిలో మీటర్ల ఎత్తు మధ్య కొనసాగుతూ పైకి వెళ్లిన కొలది నైరుతి దిశ వైపునకు వంగి ఉందని పేర్కొంది. దీని కారణంగా రాష్ట్రంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలియచేసింది. అదేవిధంగా తూర్పు, పశ్చిమ ద్రోణి సుమారుగా 15 డిగ్రీల ఎస్ అక్షాంశం వెంబడి సగటు సముద్ర మట్టం నుండి 4.5 కిలోమీటర్ల నుండి 7.5 కిలోమీటర్ల ఎత్తు మధ్య స్థిరంగా కొనసాగుతుందని చెప్పింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట్, మహబూబాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ నాగరత్న వెల్లడించారు. అంతేకాకుండా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, హన్మకొండ, సిద్దిపేట్, రంగారెడ్డి, నాగర్‌కర్నూల్, భూపాపల్లి, జగిత్యాల, సిరిసిల్లా, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడే వీలుందని వివరించారు. దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు ఉంటాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## బిజెపి బిసిలను అవమానించడం అలవాటుగా మార్చుకుంది
### బండి సంజయ్ బిసి అయినందునే అధ్యక్ష పదవి నుంచి తప్పించారు: జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్,జులై 5,ప్రభాతవార్త:** దేశంలో బిజెపి రిజ్వేషన్లు వ్యతిరేకించిన బిజెపి పార్టీ నేడు సంవత్సరాల తరబడి జెండా మోసిన బిసిలను పార్టీ పగ్గాల నుంచి తొలగించి అవమానిస్తుందని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజులు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈమేరకు బుధవారం బిసిభవన్‌లో మాట్లాడుతూ బిజెపి పార్టీ అభివృద్ధికోసం సర్వశక్తులు ఒడ్డించి ,బిజెపిలో ఉన్న అగ్రకుల నేతలు చేయలేని పనిని బిసి నేత అయినటువంటి బండి సంజయ్ అనతికాలంలోనే చేసి చూపించారన్నారు.

అలాంటి బండి సంజయ్‌ను పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి తొలగించడం అన్యాయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన పార్టీల పగ్గాలు అగ్రకులాల చేతిలోనే ఉంటే ..ఒక్క బిజెపి పార్టీ మాత్రం బిసి సామాజిక వర్గానికి కట్టబెట్టిందని ..బిజెపి అధికారంలోకి వస్తే బిసిలకు అధికారం వస్తుందని తాము విశ్వసించామన్నారు. కానీ ఇందుకు విరుద్ధంగా ఇతర పార్టీల వలే ఎలాంటి సమాచారం లేకుండానే తమపార్టీ అగ్రకులాలవైపేనని చెప్పకే చెప్పారని మండిపడ్డారు. బిజెపి బిసిగణన చేయకుండా, ప్రత్యేక మంత్రిత్వశాఖ పెట్టకుండా అన్యాయం చేస్తూనే ఇంకోవైపు కీలకపదవుల్లో ఉన్న బిసిలను తొలగిస్తుందని.. వచ్చే ఎన్నికల్లో ఏముఖం పెట్టుకుని బిసిల ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. తమవైఖరి మార్చుకోకపోతే బిజెపిఅధికారానికి శాశ్వతంగా దూరం కావాల్సి వస్తుందన్న జాజుల బండి సంజయ్‌కు బిసి మద్దతు ఎప్పుడూ ఉంటుందని తెలిపారు.

# రేపటి నుంచి 4 రాష్ట్రాల్లో ప్రధాని మోడీ పర్యటన
## ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రచారానికి శ్రీకారం



**న్యూఢిల్లీ,జులై 5:** ప్రధాని నరేంద్రమోడీ ఈ వారంలో నాలుగు రాష్ట్రాల్లో సుడిగాలి పర్యటన చేయనున్నారు. ఛత్తీస్‌ఘర్, ఉత్తరప్రదేశ్‌లలో జులై ఏడున పర్యటిస్తారు. తెలంగాణ రాజస్థాన్‌లలో మరుసటిరోజే పర్యటించనున్నారు. అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ప్రధాని పర్యటనతోనే ఎన్నికల ప్రచారానికి శంఖారావంపూరించినట్ల వుతుందని పార్టీ నేతలు అంచనా. పలుప్రాజె క్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు కూడాచేస్తారు. సుమారు 50వేల కోట్లవిలు వైన ప్రాజెక్టుల ఆవిష్కరణలు ఉంటాయని పిఎంఒ వెల్లడించింది. ఉత్తరప్రదేశ్ మినహా మిగిలిన అన్ని రాష్ట్రాలుకూడా ఈ ఏడాదే ఎన్నికలకు వెళ్లనున్నాయి. ఛత్తీస్‌ఘర్‌లోని రాయ్‌పూర్‌లో ఉదయం అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనచేస్తారు. ఐదునేషనల్ హైవే ప్రాజెక్టులు సుమారు 6400 కోట్లవిలువైన వాటికి శంకుస్థాపనచేస్తారు. నాలుగులేన్ల రహదారి రాయ్‌పూర్, కోడేబాద్ సెక్షన్‌లోను, జబల్‌పూర్, జగ్‌దల్‌పూర్ హైవేకు అను సంధానంగా 53కిలోమీటర్ల నాలుగులేన్లరహదారి బిలాస్‌పూర్, పత్రాపలి భాగాల్లో ఎన్‌హెచ్130పై రహదారులు నిర్మిస్తున్నారు. ఇకారులేన్ల గ్రీన్‌ఫీల్డ్ రాయ్‌పూర్, విశాఖపట్టణం కారిడార్‌సెక్షన్‌కు కూడా భూమిపూజచేస్తారు. 103 కిలోమీటర్ల పొడవాటి రాయ్‌పూర్ ఖరియార్ రోడ్‌రైల్‌లైన్‌ను జాతికి అంకితంచేస్తారు. 17 కిలోమీటర్ల కొత్త రైల్వేలైన్‌ను కూడా ప్రారంభించనున్నారు. కియోటి అంతా ఘర్‌మధ్య ఈ లైన్ నిర్మించారు. ఐఒసికి సంబంధించిన బాట్లింగ్‌యూనిట్‌ను కూడా ప్రారంభిస్తారు. కోర్బా ప్రాంతంలో ఈప్రాజెక్టును ప్రారంభించనున్నారు. అలాగే ఆయుష్మాన్‌భారత్‌కింద 75 లక్షల కార్డులు కూడా అందచేస్తారు. ఆతర్వాత అక్కడినుంచి యుపిలోని గోరక్‌పూర్‌లో పరనయటిస్తారు. గీతాప్రెస్ శతజయంత్సు వాల్లో పాల్గొంటారు. గోరక్‌పూర్‌నుంచి వందేభారత్‌ఎక్స్‌ప్రెస్‌ను కూడా ప్రారంభిస్తారు. గీతాప్రెస్ కార్యక్రమంలోనే చిత్రమయ శివపురాణ గ్రంధాన్ని విడుదలచేస్తారు. అక్కడే లీలాచిత్ర మందిరం కూడా సందర్శిస్తారు. గోరక్‌పూర్ రైల్వేస్టేషన్‌నుంచే లక్నో, జోధ్‌పూర్ అహ్మదాబాద్‌రూట్లలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లనుప్రారంభిస్తారు. గోరఖ్‌పూర్‌లో మోడీ రైల్వేస్టేషన్ అభివృద్ధి ప్రాజెక్టుకు శంకుస్థాపనచేస్తారు. సాయంత్రం ఐదు గంటలకు వారణాశి చేరుకుని అక్కడ బహిరంగసభలో పాల్గొంటారు. అక్కడే అభివృద్ధిపనులకు శంకుస్థాపనచేస్తారు. 12,100 కోట్లవిలువైన ప్రాజెక్టులకు భూమిపూజచేస్తారని తేలింది. పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జంక్షన్ సోన్‌నగర్‌రైల్వేలైన్‌ను ప్రారంభిస్తారు. 6760 కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టునిర్మించారు. వారణాసి బిహెచ్‌యు క్యాంపస్‌లో పెట్రోకెమికల్స్ ఇంజనీరింగ్ టెక్నాలజీ వృత్తిశిక్షన కేంద్రాన్ని సందరిశస్తారు. కర్సారా గ్రామంలో సింధౌరా పోలీస్‌స్టేషన్ క్వార్టర్లు, ఇతర వసతుల కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఇక 8వ తేదీ ప్రధానిమోడీ తెలంగాణలోని వరంగల్‌కు చేరుకుంటారు. అక్కడ జరిగే బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొని వివిధప్రాజెక్టులకు శంకుస్థాపనచేస్తారు. తెలంగాణలో 6100 విలువైన ప్రాజెక్టులకు భూమిపూజచేస్తారు. హైవే ప్రాజెక్టులే 5550కోట్లవరకూ ఉన్నాయి. కరీంనగర్ వరంగల్‌సెక్షన్ ఆధునీకరణ, రెండునుంచి నాలుగులేన్ల రహదారిగా మార్పునిర్మాణపనులను ప్రారం బిస్తారు. ఖాజీపేటలో రైల్వే ఉత్పత్తియూనిట్‌కు శంకుస్థాపనచేస్తారు. సాయంత్రం 4.15 గంటలకు ప్రధానిమోడీ రాజస్థాన్‌లోని బికనీర్‌కు చేరుకుని 24,300 కోట్లతో రూపొందించిన అభివృది ప్రాజెక్టులను ప్రారంభిస్తారని ప్రధాని కార్యాలయం ప్రకటించింది.

## ఎస్వీ వేద పరిరక్షణ ట్రస్టుకు విరాళం

**తిరుమల,జులై 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న అనేక పథకాలు,ట్రస్టులలో ఎస్వీవేదపరిరక్షణ ట్రస్టుకు 10,00,108లక్షల రూపాయలు విరాళంగా అందాయి. కర్నాటక బెంగుళూరుకు చెందిన ఎన్‌టి రంగరాజన్ ఈ విరాళాలను బుధవారం దాతలవిభాగం కార్యాలయంలో సూపరింటెండెంట్ ఈశ్వరయ్యకు చెక్కును అందజేశారు జాతీయ సంస్కృత వర్సిటీ ఆచార్యులు చక్రవర్తి రాఘవన్ పాల్గొన్నారు.

## ఎపిలో నంది నాటకోత్సవాలు

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నాటకరంగాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఏపీ ఫిల్మ్,టీవీ,డ్రామా డెవలప్‌మెంట్ సంస్థ(ఎపిఎఫ్‌టివి విడిసి) చైర్మన్ పోసాని కృష్ణ మురళీ తెలిపారు. నాటక కళాకారులను ప్రోత్సహించేందుకు నంది నాటక పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే ప్రదర్శనల్లో వినూత్న,ఆధునిక సామాజికంశాలతో కూడిన,చైతన్యపూరిత సామాజిక నాటికలకు మంచి ప్రోత్సహం ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించి నోటిఫికేషన్‌ ఈ రోజు (బుధవారం) జారీ చేసేందుకు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏపీ పౌరాణిక, పద్యనాటకాలను, సామాజిక నాటికలకు ఊపిరిపోసింద న్నారు. తెలుగునాట అనే చైతన్య ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచిన సాంఘిక నాటకాలు గతంలో ప్రదర్శితమయినట్లు తెలిపారు. పద్యనాటకాలకు పూర్వ వైభవం తీసుకుని రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పోసాని మీడియాతో మాట్లాడుతూ పద్య,సాంఘిక,నాటికలు,బాలల నాటికలు,యువత నాటికలకు సంబంధించి ఐదు విభాగాల్లో 73 అవార్డులు ఇస్తామన్నారు. నంది అవార్డులు కోసం పోటీ పడే వారు ఏపీఎఫ్‌డీసీ వెబ్‌సైట్ ద్వారా నెల్లోపుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎవ్వరైనా తమ దరఖాస్తును ఉప సంహరించుకోవడానికి వారం గడువు ఉంటుందన్నారు.


తెలంగాణ ప్రభుత్వం

**ఫారం-VII**

(చూడుము సబ్ రూల్ 1 రూల్-25, సెక్షన్-19(1) చట్టము-30/2013)

**రూఢీ ప్రకటన**

| | |
|---|---|
| రెవిన్యూ డివిజనల్ అధికారి, భద్రాచలం మరియు భూసేకరణ అధికారి సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్ట్: ఆర్.సి.నెం.సి/735/2022 | తేది: 27.05.2023 |
| జిల్లా కలెక్టర్ భద్రాద్రి కొత్తగూడెం గారి ఉత్తర్వులు: జి/102/2021 | తేది: 16.05.2023 |
| భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజపత్రము నెం: బి3/48/2023 | తేది: 26.05.2023 |

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం ఆదేశానుసారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలంలో పర్ణశాల గ్రామములో గల విస్తీర్ణం ఎ.18.19 3/4 గుం.లు ఈ దిగువ చూపిన భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్ట్ నిర్మాణము నిమిత్తం భూమి అవసరమైయున్నదని భావించినందున భూసేకరణలోని సముచిత పరిహారం మరియు పారదర్శకత పునరావాస పునరాశ్రయ చట్టం-2013 (నెం.30/2013)లోని సెక్షన్ 19(1) అనుసరించి ప్రకటన జారీ చేయనున్నది.

భూసేకరణ వల్ల భూనిర్వాసితులయ్యే కుటుంబాలు ఏమియూ లేవు. నిర్వాసిత కుంటుంబాల పునరావాస, పునఃనిర్మాణం అంశాలకు చిన బండిరేవు గ్రామములలోని క్రింద షెడ్యూల్‌లో సూచించిన సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్ట్ నిర్మాణము నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు శ్రీయుత కలెక్టర్/జిల్లా మేజిస్ట్రేట్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లావారు శ్రీయుత అదనపు కలెక్టరు,భద్రాద్రి కొత్తగూడెం వారి ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్‌గా నియమించినారు.

కావున ఈ ప్రాజెక్ట్ క్రింద భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలంలో మరియు పర్ణశాల గ్రామములో భూమి విస్తీర్ణం య.ఎ.18.19 3/4 గుం.లు భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

**షెడ్యూల్**

గ్రామం : పర్ణశాల | మండలం : దుమ్ముగూడెం | జిల్లా : భద్రాద్రి కొత్తగూడెం

| PD క్ర. సం. | పి. ఎస్ క్రమ సంఖ్య | సర్వే నెం. (సబ్ డివిజన్ ప్రకారం) | సర్వే నెంబరు(పహాణి ప్రకారం) | భూమి యాజమాన్యం | భూమి యొక్క రకం | ఎంజాయ్‌మెంట్ సర్వే విస్తీర్ణం | ఆసక్తి గల వ్యక్తి మరియు చిరునామా: పట్టాదారుని పేరు | ఆసక్తి గల వ్యక్తి మరియు చిరునామా: అనుభవదారుని పేరు | చెట్లు కట్టడములు రకం & సంఖ్య |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1 | 1 | 12 | 12 | ప్ర.భూ. | మెట్ట | 0.23 | ప్రభుత్వ భూమి | వాగు | లేవు |
| 2 | 2 | 13/1 | 13/1 | ప్ర.భూ. | మెట్ట | 2.38 | ప్రభుత్వ భూమి | గోసంగి ప్రభాకర్ తం: రామదాసు | తాటి-60 |
| 3 | 3 | 13/2 | 13/2 | | మెట్ట | 0.07 | ప్రభుత్వ భూమి | గోసంగి ప్రభాకర్ తం: రామదాసు | లేవు |
| 4 | 4 | | | | | 0.12 | | ఆరుబాళ్ళ శ్రీరామూర్తి తం: వెంకయ్య | లేవు |
| 5 | 5 | | | | | 0.03 | | సకినం సంజీవరావు తం: వెంకటి | తాటి-03 |
| 6 | 6 | | | | | 0.10 | | రాళ్లగుట్ట | లేవు |
| 7 | 7 | 14/1 | 14/1 | ప్ర.భూ. | మెట్ట | 0.03 | ప్రభుత్వ భూమి | ఆరుబాళ్ళ శ్రీరామూర్తి తం: వెంకయ్య | లేవు |
| 8 | 10 | 26 | 26 | ప్ర.భూ. | - | 0.20 | ప్రభుత్వ భూమి | జిపి రోడ్డు | లేవు |
| 9 | 13 | 28/2 | 28/2 | ప్ర.భూ. | మాగాణి | 0.27 | ప్రభుత్వ భూమి | నలదీగ బాలవెంకట లక్ష్మినరసింహాచార్యులు తం:సీతారామనుజ చార్యులు | లేవు |
| 10 | 14 | 50 | 50 | ప్ర.భూ. | - | 0.18 | ప్రభుత్వ భూమి | వాగు | లేవు |
| 11 | 15 | 51 | 51 | ప్ర.భూ. | - | 0.03 | ప్రభుత్వ భూమి | వాగు | లేవు |
| 12 | 21 | 53/1 | 53/1 | ప్ర.భూ. | మాగాణి | 0.24 | ప్రభుత్వ భూమి | యగ్గడి జగన్మోహన్ రావు తం:సీతాపతి | లేవు |
| 13 | 22 | | | ప్ర.భూ. | మాగాణి | 0.16 | | యగ్గడి విజయనిర్మల భ: నాగప్రసాద్ | లేవు |
| 14 | 8 | 25/1 | 25/1అ 25/1ఆ | పట్టా | మాగాణి | 3.25 | నలదీగబాలవెంకట లక్ష్మినరసింహాచార్యులు తం:సీతారామనుజ చార్యులు | నలదీగబాలవెంకట లక్ష్మినరసింహాచార్యులు తం:సీతారామనుజ చార్యులు | లేవు |
| | 9 | 25/2 | 25/2ఏ | పట్టా | మాగాణి | 0.26 | | | లేవు |
| | 12 | 28/1 | 28/1అ | పట్టా | మాగాణి | 0.04 | | | లేవు |
| 15 | 11 | 27 | 27 | పట్టా | మాగాణి | 1.18 | యగ్గడి మంగమ్మ భ: రోశయ్య | యగ్గడి మంగమ్మ భ: రోశయ్య | లేవు |
| 16 | 16 | 52/1 | 52/1 | పట్టా | మాగాణి | 0.07 3/4 | గుగులోత్ గౌను భ: బుచ్చయ్య | గుగులోత్ గౌను భ: బుచ్చయ్య గుగులోత్ రామకృష్ణబుచ్చయ్య | లేవు |
| 17 | 17 | 52/2 | 52/2ఇ | పట్టా | మాగాణి | 0.11 | ఆకుల కృష్ణార్జున రావు తం:నరసయ్య | ఆకుల మధుసూదన రావు తం:రాఘవులు | మామిడి-2 |
| | 18 | | | పట్టా | మాగాణి | 0.10 1/2 | | ఆకుల కృష్ణార్జున రావు తం:రాఘవులు | మామిడి-3 |
| | 27 | 55/1 | 55/1ఇ | పట్టా | మాగాణి | 0.10 | ఆకుల కృష్ణార్జున రావు తం:నరసయ్య | ఆకుల మధుసూదన రావు తం:రాఘవులు | లేవు |
| | 28 | | | పట్టా | మాగాణి | 0.10 | | ఆకుల క్రిష్ణార్జునరావు తం:రాఘవులు | లేవు |
| 18 | 19 | 52/3 | 52/3 | పట్టా | మాగాణి | 0.24 | ఆకుల మధుసూదన రావు తం:రాఘవులు | ఆకుల మంగాదేవి భ: శ్రీనివాసరావు | లేవు |
| 19 | 20 | 52/4 | 52/4 | పట్టా | మాగాణి | 0.37 1/2 | ఆకుల లక్ష్మి భ: నరసింహారావు | ఆకులసత్యనారాయణ తం: కాంతయ్య | తాటి -5 |
| 20 | 23 | 53/2 | 53/2అ | పట్టా | మాగాణి | 0.22 | యగ్గడి నరసింహా శాస్త్రి తం:సీతాపతి | యగ్గడి నరసింహా శాస్త్రి తం: సీతాపతి | లేవు |
| 21 | 24 | | 53/2ఇ | పట్టా | మాగాణి | 0.19 | యగ్గడి జగన్మోహన్ రావు తం:సీతాపతి | యగ్గడి జగన్మోహన్ రావు తం: సీతాపతి | లేవు |
| 22 | 25 | | 53/2ఆ | పట్టా | మాగాణి | 0.17 | యగ్గడి విజయనిర్మల భ: నాగప్రసాద్ | యగ్గడి విజయనిర్మల భ: నాగప్రసాద్ | లేవు |
| 23 | 26 | 55/1 | 55/1అ | పట్టా | మాగాణి | 0.21 | ఆకుల లక్ష్మిపతిరావు తం: నరసయ్య | గౌరారపు దమ్మక్క భ: వెంకటరాజు | మామిడి 3 |
| 24 | 29 | 55/1 | 55/3/1 | పట్టా | మాగాణి | 0.22 | ఆకుల రామారావు తం: నర్సయ్య | ఆకుల రామారావు తం: నర్సయ్య | తాటి 6 మామిడి3 |
| 25 | 30 | 55/2 | 55/2అ 55/2ఇ | పట్టా | మాగాణి | 0.11 | ఆకుల సుశీల భ: యుగంధర్ ఆకుల సత్యనారాయణ తం: కాంతయ్య | గౌరారపు దమ్మక్క భ: వెంకటరాజు | లేవు |
| | | | | మొత్తం | 18.19 3/4 | | | | |

| క్రమ సంఖ్య | భూమి రకం | | విస్తీర్ణం (య.గుం.) | | క్రమ సంఖ్య | మరియు వివరములు | కట్టడములు సంఖ్య | | చెట్లు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | పట్టా భూమి | | 11.15 3/4 | | 2 | తాటి | 0 | | 74 |
| 2 | ప్రభుత్వ భూమి | | 7.04 | | 3 | మామిడి | 0 | | 11 |
| | మొత్తం | | 18.19 3/4 | | మొత్తం | | | | 85 |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |

భూసేకరణ చట్టము నెం. 30/2013లో సెక్షన్-15 అనుసరించి భూసేకరణపై ఆసక్తి గల వ్యక్తులు దాఖలు చేసిన అభ్యంతరములు/ఆక్షేపణలు విచారించిన మీదట ఈ ప్రకటన జారీ చేయడమైనది. రూల్-25 యొక్క ఫారం-7 (సెకండ్ సబ్ రూల్ (1) మరియు చట్టం-30/2013 లోని సెక్షన్-19(1) మరియు భూసేకరణ పునరావాసం మరియు పునరావాస చట్టం, 2013లో బదిలీ (చట్టం నెం: 30/2013).

పై భూసేకరణలో పునరావాస కుటుంబములు లేవు. బొగ్గు గనులు, ఇనుప ఖనిజ సున్నపురాయి లేక ఇతర ఖనిజ సంపద కలిగిన భూమిని లేదా కొంత భాగముగల భూమి త్రవ్వబడిన లేదా తొలగించబడిన లేదా ప్రాజెక్ట్ నిర్మాణము కొరకు ఉపయోగించుచున్న భూమిని భూసేకరణ చేయరాదు. సబ్-కలెక్టర్, భద్రాచలం వారి కార్యాలయంలో భూ సేకరణకు సంబంధించిన భూముల ప్రణాళికను కార్యాలయము పనిచేయు దినములలో తనిఖీ చేసుకొనవచ్చును.

సం/- శ్రీమతి ఆర్.రత్నకళ్యాణి, భూసేకరణ అధికారి,సీతమ్మ సాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్ట్ మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, భద్రాచలం

సం/- శ్రీ కె.వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సం/- శ్రీ అనుదీప్ దిరిశెట్టి, జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

DIPR NO: 435/LA/PP/Advt/Pub/2023-24

వార్త

ధనికులను నాశనం చేసి పేదలను బాగుచేయలేము.

- అబ్రహాం లింకన్

# 'కల్తీ'కి కాపలాదారులెవరు?

ధర్మాధర్మాలు తెలియవని కాదు. మొదటిది వంటబట్టడం లేదు. రెండోది విడిచిపెట్టడం లేదన్నట్లుగా ఉంది కల్తీ విషయంలో పాలక పెద్దలు అనుసరిస్తున్న వైఖరి. కల్తీవల్ల జరుగుతున్న కష్టనష్టాల గూర్చి పాలకులకు తెలియందికాదు. దేశవ్యాప్తంగా కేవలం ఈ కల్తీ కారణంగానే కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. యేడాదికి లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. మరికొందరు ఏళ్లతరబడి మంచానికే పరిమితమై కృంగికృశించి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అయినా ఎందుకోఏమో కానీ ఈ కల్తీని అరికట్టే విషయంలో పాలకులు సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారనే విమర్శలు ఏనాటి నుంచో ఎదుర్కొంటున్నారు. ఫలితంగా కల్తీ పొగమంచులా విస్తరించిపోతున్నది. తినే పప్పులో కల్తీ, ఉప్పులో కల్తీ,నూనెలో కల్తీ, కారంలో కల్తీ, చివరకు ప్రాణాపాయస్థితి నుంచి కాపాడే అత్యవసర మందుల్లో కల్తీ. అదే కాదు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. ఇదీఅదీ అనకుండా మొత్తం కల్తీమయమైపోతున్నది. మొన్న హైదరాబాద్ నేరేడ్‌మెట్ పోలీసు స్టేషన్ పరిధిలో పందుల మాంసం, కొవ్వుతో నూనె తయారుచేసి మార్కెట్లో విక్రయిస్తున్న ముఠా పట్టుబడింది. దాదాపు రెండుమూడేళ్లుగా ఆ ముఠా ఈ వ్యాపారం చేస్తూ కొన్ని హోటల్స్‌కు, మరికొన్ని దుకాణాలకు తక్కువ ధరకు అమ్ముతున్న విషయం వెలుగుచూసింది. అంతకుముందు పిల్లలు తినే చాక్లెట్లలో, తినుబండారాల్లో కల్తీ జరుగుతున్న విషయం కూడా వెలుగు చూసింది. నీళ్లలో జరుగుతున్న కల్తీ గురించి ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. రానురాను ఈకల్తీ మనిషి మనుగడకే ప్రమాదం వాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. కల్తీ ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, అంతటా వ్యాపిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. ఒకటి విడిచి మరొకటి ఉండదు. అందుకే పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ జరుగుతున్నది. కల్తీని అరికట్టేందుకు పటిష్టమైన చట్టాలే చేశారు. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి దేశవ్యాప్తంగా వేలసంఖ్యలో అధికారులను నియమించారు. సదరు చట్టాలు కానీ, ఆ అధికారులు కానీ ఈ కల్తీని నిరోధించలేకపోతున్నారు. దేశంలో విలయతాండవం చేస్తున్నా పాలకులు అవసరం మేరకు శ్రద్ధ తీసుకొని చర్యలు చేపట్టలేకపోతున్నారు. జనం కన్నీరు తుడవడానికి తమ ఉనికిని గుర్తుచేయడానికి మొక్కుబడిగా దాడులు చేస్తున్నారే తప్ప ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్న ఈ కల్తీని నిరోధించేందుకు నిర్మాణాత్మకమైన, పటిష్టమైన చర్యలు చేపట్టి పునరావృతం కాకుండా చేయలేకపోతున్నారు. ఈ కల్తీ ఎక్కడో మూడోకంటికి తెలియకుండా ప్రజలకు చేరుకుంటున్నదంటే అదేమీలేదు. ఇందులో రహస్యమేమీలేదు. పరిశోధించి పరిశీలించి రాత్రింబవళ్లు శ్రమించి మాటువేసి పట్టుకోవాల్సిన పని అంతకంటే లేదు. కల్తీ అమ్మకాలు రహస్యంగా కూడా జరగడం లేదు. ఇందులో దొంగచాటు అసలే లేదు. పబ్లిక్‌గా ప్రదర్శించి అమ్ముకుంటున్నారు. ఎక్కడో మారుమూల గ్రామాల్లో జరగడం లేదు. ఇక్కడా అక్కడా అనితేడా లేకుండా దేశంలోని అన్ని పట్టణాల్లోనూ, నగరాల్లోనూ చివరకు కేంద్రమంత్రులు, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, సీనియర్ అధికారులు కొలువై ఉండే రాజధాని నగరాల్లో సైతం ఈ కల్తీ నిరాటంకంగా జరుగుతున్నది. అమాయక ప్రజలు నిలువుదోపిడీకి గురవుతున్నారు. క్షయ, కేన్సర్, కిడ్నీ వ్యాధులు లాంటి రోగాలకు గురై కోలుకోలేక ఆర్థికంగా చితికిపోయి కృంగికృశిస్తున్నారు. కల్తీవ్యాపారులను పట్టుకుంటూనే ఉన్నారు. కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయినా ఇది ఆగడం లేదు. అంతకంతకు పెరుగుతూనే ఉన్నది. నిరుపేదల నుండి కోటీశ్వరులు నిత్యం వాడే కాఫీ, టీ పొడుల్లో పెద్దఎత్తున కల్తీ జరుగుతున్నట్లు సమాచారం. భారత్‌లో కాఫీ,టీపొడి దాదాపు నలభై, యాభైకోట్ల కిలోలకుపైగా వాడుతుండగా తెలుగు రాష్ట్రాల్లో మూడునాలుగు కోట్లకుపైగా వినియోగిస్తున్నట్లు అధికారవర్గాల అంచనాను బట్టి తెలుస్తున్నది. ఇందులో భారీఎత్తున కల్తీ జరుగుతున్నది. జీడిమామిడికాయల పైపొరతోపాటు ఆకులను ఎండబెట్టి పొడిచేసి కలుపుతున్నారు. జీడిమామిడితోటలు విస్తారంగా ఉండే ఉత్తరకోస్తా ప్రాంతాల్లో ఈ కల్తీ కార్య క్రమం ఒక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. దీనికితోడు ఇష్టానుసారంగా తూకం బాగా పెరిగేందుకు ఏకంగా ఇనుపరజను కలుపుతున్నారు. అసాం తదితర ప్రాంతాల నుంచి వచ్చే టీ పొడుల్లో క్యాష్యూహస్క్ కలుపుతున్నారు. ఇంకొన్ని ప్రాంతాల్లో హోటళ్లలో వాడేసిన టీపొడిని సేకరించి అందులో నాలుగోవంతు కొత్తపొడిని కలిపి ఇనుపరజను జోడించి అమ్ముకుంటున్నారు.ఇవేవీ కొత్త విషయాలు కాదు. అప్పుడప్పుడు అధికారులు చేసినదాడుల్లో బయటపడు తూనే ఉన్నాయి.ఇలాంటి పొడులు వాడితే తొలిదశలో అజీర్ణ సమస్యతో ప్రారంభమై క్రమంగా అల్సర్‌గామారి తుదిదశలో కేన్సర్‌కు దారితీసేప్రమాదం ఉందని డాక్టర్లే చెబుతున్నారు.కారం పొడిలో రంపంపొట్టు, కందిపొట్టు కలుపుతున్నారు.నూనెల్లో కల్తీ తారా స్థాయికి చేరింది. అసలు స్వచ్ఛమైన కల్తీలేని నూనెదొరకడం అసాధ్యంగా మారిపోయింది.రానురాను ఈ కల్తీ మానవజీవనానికి ప్రశ్నార్థకంగా పరిణమిస్తున్నది. పాలకులు రాజకీయాలకు అతీతంగా కల్తీని అరికట్టేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

యుద్ధకాలంలోనైనా, శాంతి సమయంలోనైనా ప్రభుత్వ ఆశయం ఒక్కటే కావాలి.



విలియం హెన్రీ బ్యారన్

ఇద్దరితోగాని, ముగ్గురితో గాని యదార్థాన్ని గురించి ధైర్యంగా చెప్పలేనివారు బానిసల వంటివారు.



లోవెల్

# నేతన్నలను పట్టించుకోని పాలకులు!

**ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయ పార్టీలకు చేనేత కార్మికులు, చేనేత కులాలు గుర్తుకువస్తాయి. గెలిచిన తర్వాత పేరుకి మాత్రమే ఏదో ఒక పథకం ప్రవేశపెట్టి మమ అనిపిస్తారు. ఇన్ని కోట్లు ఇచ్చాం, అన్ని కోట్లుఇచ్చాం అనిలెక్కలు చెప్పేస్తారు. నిజంగా నేత నేసే కార్మికులకు ఆ పథకం అందినా అందకపోయినా పట్టించుకోరు. రాజకీయ పార్టీలకుగాని, ప్రభుత్వాలకుగాని చిత్తశుద్ధి ఉంటే ఒక్క నెలరోజుల స్పెషల్‌డ్రైవ్ ద్వారా చేనేత కార్మికులను శాస్త్రీయంగా లెక్కించవచ్చు. చేనేతసహకార వంటి సంబంధితశాఖల అధికారులు మండలాలవారీగా ప్రతి చేనేత కార్మికుని ఇంటికి, ప్రతి సొసైటీకి, ప్రతిచేనేత షెడ్డువద్దకు వెళ్లి మగ్గాలను ప్రత్యక్షంగా పరిశీలించి, ఆ మగ్గాలను నేసే స్త్రీ, పురుష కార్మికులను గుర్తించాలి. అలాగే పడుగుల సాగుల వద్దకు, ఆసుల వద్దకు వెళ్లి అక్కడ పనిచేసే కార్మికులను గుర్తించాలి. చేనేత కార్మికులుగా వారికి అధికారికంగా ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఆ కార్డులద్వారా వారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పొందే అవకాశం కల్పించాలి.**



శిరందాసు నాగార్జున
సీనియర్ జర్నలిస్టు

దేశంలో చేనేత రంగం తర్వాత అత్యంత ప్రాధాన్యం కలిగి అత్యధిక మందికి ఉపాధి కల్పించేది చేనేత రంగం. స్వాతంత్ర్యోద్యమంలో కూడా ఈ రంగం కీలకపాత్ర పోషించింది. భారతీయ చేనేత వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. చేనేత అనేది ఎంతో కళాత్మకమైనది. మనదేశ ఆర్థిక వ్యవస్థ బలపడటంలో కీలకపాత్ర పోషిస్తోంది. అయితే ప్రభుత్వాలు మాత్రం ఈ రంగం అభివృద్ధికి తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కేంద్రంలో, రాష్ట్రంలో అనేక ప్రభుత్వాలు మారాయి.కానీ దేశంలో రాష్ట్రంలో ఎన్ని చేనేత మగ్గాలు ఉన్నాయో, ఎంతమంది చేనేత కళాకారులు లేక కార్మికులు ఉన్నారో లెక్కలు తేల్చలేకపోయాయి. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే అన్ని రాజకీయ పార్టీలకు చేనేత వర్గాలు గుర్తుకు వస్తాయి. ఆ సమయంలో ఎక్కడలేని ప్రేమ ఒలకపోస్తాయి. అవి చేస్తాం, ఇవి చేస్తాం అని హామీలపై హామీలు ఇస్తారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం చిత్తశుద్ధిని ప్రదర్శించవు. తూతూ మంత్రంగా ఆకర్షణీయమైన పథకాలు ప్రవేశపెట్టి చేతులు దులుపుకుంటాయి. ఆంధ్రప్రదేశ్‌లో చేనేత మగ్గం చేసే కార్మికులు దాదాపు మూడు లక్షల మంది వరకు ఉన్నారు. దేశంలో అత్యధిక మంది చేనేత రంగంపై జీవిస్తున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే ఆంధ్రప్రదేశ్‌లో చేనేత సహకార సంఘం సభ్యులు 2,00,310 మంది ఉన్నారు. సహకార సంఘాలలో లేని కార్మికులు 1,58,902 మంది ఉన్నారు. అంటే మొత్తం దాదాపు 3.60 లక్షల మంది ఉన్నారు. సహకార సంఘాల్లో ఓ లక్ష మంది బోగస్ సభ్యులు ఉన్నా 2.60 లక్షల మంది చేనేత కార్మికులు ఉంటారు. వైఎస్‌ఆర్ నేతన్న నేస్తం పథకం కింద 81,700 మంది మాత్రమే లబ్ధిపొందుతున్నారు. లక్ష మందికిపైగా కార్మికులకు ఈ పథకం అందడం లేదు. ఈ పథకం వర్తించడానికి రూపొందించిన నిబంధనలు కూడా చాలా విచిత్రంగా ఉన్నాయి. సొంత ఇల్లు లేక అద్దెకు ఉండే ఇంట్లో మగ్గం ఉన్న కార్మికులకు మాత్రమే ఈ పథకాన్ని వర్తింపచేశారు. ఇల్లు లేక మగ్గం పట్టేంత ఇంటికి అద్దె చెల్లించలేక మగ్గాల షెడ్లలో నేత నేసే నిజమైన చేనేత కార్మికులకు మాత్రం ఈ పథకం వర్తించడం లేదు. వారు ఈ పథకం కింద లబ్ధిపొందలేకపోతున్నారు. ప్రభుత్వం దృష్టిలో వారు చేనేత కార్మికులు కారు. చేనేత కార్మికులను శాస్త్రీయంగా గుర్తించే విధానాన్ని ఏ ప్రభుత్వం అనుసరించ లేదు. ఆ ఆలోచన కూడా ఏప్రభుత్వం చేయలేదు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయ పార్టీలకు చేనేత కార్మికులు, చేనేత కులాలు గుర్తుకువస్తాయి. గెలిచిన తర్వాత పేరుకి మాత్రమే ఏదో



ఒక పథకం ప్రవేశపెట్టి మమ అనిపిస్తారు. ఇన్ని కోట్లు ఇచ్చాం, అన్ని కోట్లు ఇచ్చాం అని లెక్కలు చెప్పేస్తారు. నిజంగా నేత నేసే కార్మికులకు ఆ పథకం అందినా అందకపోయినా పట్టించుకోరు. రాజకీయ పార్టీలకు గాని, ప్రభుత్వాలకు గాని చిత్తశుద్ధి ఉంటే ఒక్క నెల రోజుల స్పెషల్‌డ్రైవ్ ద్వారా చేనేత కార్మికులను శాస్త్రీయంగా లెక్కించవచ్చు. చేనేత సహకార వంటి సంబంధిత శాఖల అధికారులు మండలాల వారీగా ప్రతి చేనేత కార్మికుని ఇంటికి, ప్రతి సొసైటీకి, ప్రతిచేనేత షెడ్డు వద్దకు వెళ్లి మగ్గాలను ప్రత్యక్షంగా పరిశీలించి, ఆ మగ్గాలను నేసే స్త్రీ, పురుష కార్మికులను గుర్తించాలి. అలాగే పడుగుల సాగుల వద్దకు, ఆసుల వద్దకు వెళ్లి అక్కడ పనిచేసే కార్మికులను గుర్తించాలి. చేనేత కార్మికులుగా వారికి అధికారికంగా ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఆ కార్డుల ద్వారా వారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పొందే అవకాశం కల్పించాలి. ఈ విధంగా లెక్క తేల్చి, వారికి గుర్తింపు కార్డులు ఇచ్చిన నాడే వారికి న్యాయం చేసినవారవుతారు. ఏ ప్రభుత్వం అయిన ఈ పద్ధతిని పక్కాగా అనుసరించవలసిన అవసరం ఉంది. గతంలో కేంద్ర ప్రభుత్వం కార్వే సంస్థ ద్వారా సర్వే చేయించి కొంతమందికి కార్డులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా హ్యాండ్‌లూమ్ శాఖ ద్వారా గుర్తింపు కార్డులు ఇచ్చింది. కానీ ఇప్పుడు వారికి పథకాలు వర్తించడం లేదు. అంటే ప్రభుత్వం కార్డులు ఇచ్చినా ప్రయోజనం లేకుండాపోయింది. ఇక పథకాల విషయానికివస్తే ప్రభుత్వం మారినప్పుడల్లా వారి పేర్లతో పథకాలు ప్రవేశపెడతారు. పాత పథకాలు రద్దు చేస్తారు. వారికి ఏ పథకాలు ఉపయోగపడతాయో ఆలోచన చేయరు. పాఠశాలలు పిల్లలకు చేనేత వస్త్రాలతో తయారు చేసిన యూనిఫాం ఇవ్వవలసిన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయడంలేదు. కేంద్ర ప్రభుత్వం 2014 తర్వాత నేషనల్ హ్యాండ్లూమ్ బోర్డు, హోంఫర్ వర్క్‌షెడ్, మార్కెటింగ్ ఇన్సెంటివ్, చేనేత కార్మికులకు ఎంతో ప్రయోజనకరమైన మహాత్మాగాంధీ బంకర్ బీమావంటి పథకాలను రద్దుచేసింది. దేశంలో నూలు ఉత్పత్తి చేసే స్పిన్నింగ్ మిల్లులు 40 శాతం చిలప నూలును గతంలో చేనేత అవసరాల కోసం సరఫరా చేసేవారు. ఇప్పుడు దాన్ని 15 శాతానికి తగ్గించారు. దీంతో నూలు ధరలు పెరిగాయి. ముడిసరుకు అందుబాటులో లేకపోవడంతో చేనేత వృత్తికి తీరని అన్యాయం జరుగుతోంది. లక్షలాది మంది జీవిస్తున్న చేతివృత్తి ద్వారా తయారయ్యే చేనేత వస్త్రాలపై కేంద్రం ఐదు శాతం జీఎస్టీ విధించడం అత్యంత దారుణం. అంతేకాకుండా చేనేతకు ఉపయోగించే నూలుకు వేసే రంగులు, రసాయనాలపై 18 శాతం జీఎస్టీ విధించారు. చేనేతపై జీఎస్టీ రద్దు చేయాలని, రద్దు చేసిన చేనేతకు సంబంధించిన పథకాలను పునరుద్ధరించాలని, చేనేత వృత్తి చేస్తూ 80 సంవత్సరాలుపైబడి మరణించిన చేనేత కార్మికుల కుటుంబాలకు కేంద్ర మత్స్యకారులకు ఇచ్చే విధంగానే ఐదు లక్షల రూపాయల బీమా వర్తింపచేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. చేనేతను జౌళి రంగం నుంచి విడగొట్టాలని చేనేతకు బడ్జెట్‌లో యేటా కేంద్రం రూ.ఐదువేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.2వేల కోట్లు కేటాయించాలని, స్పిన్నింగ్ మిల్లులు చేనేతకు ఉపయోగించే నూలుని 50 శాతం ఉత్పత్తి చేయాలని, 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వాలని వారు కోరుతున్నారు. చేనేత సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి,వాటి పరిష్కారంకోసం చీరాలలో భారీప్రదర్శన,బహిరంగసభ నిర్వహించాలని చేనేత ఐక్యకార్యాచరణ కమిటీ నిర్ణయించింది.●

# చికిత్సకాదు నివారణే ప్రధానం

ఎస్.కిష్టయ్య

పశువుల, జంతువుల నుండి మానవాళికి వ్యాప్తి చెందే వ్యాధులను 'జునోటిక్ వ్యాధులు' అంటారు. ఈవ్యాధి కారకాలు సూక్ష్మజీవి, సూక్ష్మాతి సూక్ష్మజీవులు (వైరస్), పరాన్నజీవులు( ప్యారసైట్స్ )లు ఏమైనా కావచ్చు.ఈ వ్యాధుల గురించి మానవాళి తెలుసుకునేందుకు, తీసుకునే జాగ్రత్తల గురించి అప్రమత్తంగా ఉండేందుకు 1885 జులై 6న 'లూయిపాశ్చర్' అనే శాస్త్రవేత్త మొట్టమొదటిసారిగా పిచ్చికుక్క కాటుకు గురైన బాలునికి, వ్యాధి రాకుండా వ్యాధి నిరోధక టీకా మందును, విజయవంతంగా ఇచ్చిన నేపథ్యంలో జులై 6న జూనోసిస్ డేగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. జంతు సాంక్రమిత వ్యాధులలో బ్రుసెల్లోసిస్, జపనీస్ ఎన్సిఫిలైటిస్, రేబిస్, దొమ్మరోగం, హైడాటిడోదిస్, అనే వ్యాధులు ముఖ్యమైనవి. బ్రూసెల్లోసిస్ వ్యాధిని పశువుల్లో అకాల ప్రసవం అని, మనుషుల్లో మాల్టా ఫీవర్ అని పిలుస్తారు. ఇది అంటువ్యాధి. ఇది అన్ని పశువులను, పశువుల నుండి మనుషులకు వస్తుంది. బ్రుసెల్ల అనేది సూక్ష్మజీవి. ఇవి పశువుల్లో గర్భాశయంలో పెరిగి కోడెల ద్వారా, ఇతర పశువులకు సంక్రమిస్తుంది. మనుషులకు పాలు, వెన్న, మాంసపు ఉత్పత్తుల ద్వారా వ్యాపిస్తుంది. ఇది ఎక్కువగా పశువులతో సమేతంగా ఉండే పశువుల కాపరులకు, పశువైద్యులకు, సిబ్బందికి గర్భస్రావ పదార్థాల ద్వారా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువుల్లో గర్భస్రావం జరుగుతుంది. ఈ వ్యాధి వలన మనుషులలో జ్వరం వస్తుంది. కీళ్లనొప్పులు, వృషణాల వాపు, వంధ్యత్వము ఉంటాయి. రేబిస్ వ్యాధిని 'పిచ్చి కుక్క కాటువ్యాధి' అని పిలుస్తారు. పిచ్చికుక్క మనుషులను, పశువులను కరవడం వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుంది. ఈ వ్యాధి 'రాబ్డో జాతి'కి చెందిన వైరస్ వలన వస్తుంది. ఈ వైరస్ గబ్బిలాలలో వృద్ధిచెంది వాటి ద్వారా అడవి జంతువుల నుండి నక్కలకు, కుక్కలకు సంక్రమించి అవి పిచ్చిగా మారి వాటికి ఎదురు వచ్చిన పశువులు, మనుషులను కరచినప్పుడు మాత్రమే వారికి సోకుతుంది. ఈ వ్యాధి సోకిన కుక్కల నోటి నుండి చొంగ కారడం, నాలుక బయట పెట్టడం, మతిలేక తిరగడం, కనబడిన వస్తువులను మనుషులను, పశువులను కరవడం, అరవడం మొదలగు లక్షణాలు లేదా కొన్ని కుక్కలు తిండిలేక



నిశ్శబ్దంగా పడుకొని ఉంటాయి. ఈ వ్యాధి సోకిన కుక్కలు వారం రోజుల్లో చనిపోతాయి. వ్యాధి లక్షణాలు 10 రోజుల నుండి 10 సంవత్సరాలలో ఎప్పుడైనా కనబడవచ్చు. వ్యాధి సోకిన మనుషులు నీరును చూసి భయపడడం, గొంతు కండరాలు బిగుసుకుపోవడం, శరీర కండరముల విపరీతంగా నొప్పి కలగడం, అరవడం ఇలాంటి లక్షణాలు కాకుండా, మరణించడం జరుగుతుంది. ఈ వ్యాధికి చికిత్స దు. నివారణ ఒక్కటే మార్గం. జపనీస్ ఎన్‌సెపలైటిస్ ఈవ్యాధిని 'మెదడువాపు' అని కూడా అంటారు. ఇది దోమకాటు ద్వారా మనుషులకు సంక్రమిస్తుంది. పందులలో, కొంగలలో ఈ వ్యాధి కారకం అభివృద్ధి చెందుతుంది. ఇది 'ఆర్బోజాతి'కి చెందిన వైరస్ వల్ల వస్తుంది. ఈ వైరస్ పందులలో, కొంగలలో వృద్ధిచెంది వీటిని దోమలు కుట్టినప్పుడు, వాటి రక్తంతోపాటు వైరస్ దోమలోకి ప్రవేశించి తర్వాత మనుషులకు కుట్టినప్పుడు సోకుతుంది. సాధారణంగా మూడు నుండి 12 సంవత్సరాల మధ్య గల పిల్లలు వ్యాధికి గురి అవుతారు. ఇది ఎక్కువగా దోమలు వృద్ధి చెందే కాలంలో సంభవిస్తుంది. వ్యాధి సోకినప్పుడు మనుషులలో వారి ప్రవర్తన ప్రవృత్తిలో తీవ్ర మార్పులు సంభవిస్తాయి. తీవ్ర జ్వరం, తల నొప్పి ఉంటుంది. వాంతులు, మెడనొప్పి, మెలికలు తిరగడం, మగత వంటి లక్షణాలు ఉంటాయి. ఈ వ్యాధికి చికిత్సలేదు. నివారణ ఒక్కటే మార్గం. ఆంత్రాక్స్ ఈ వ్యాధిని 'దోమరోగం' అంటారు. ఇది పశువుల వ్యర్థ పదార్థాల నుండి పశువు ఉత్పత్తుల నుండి వస్తుంది. ఇది ఎక్కువగా పశువుల కాపరులు, గొర్రెల కాపరులు, పశువుల తోలుపరిశ్రమలలో పనిచేసే వారిలో కనబడుతుంది. ఇవి బేసిల్లస్ ఆంత్రాసిస్ వల్ల వస్తుంది. గాలి ద్వారా తొందరగా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువులలో జ్వరం తీవ్రత పెరిగి నోటి నుండి, మలద్వారం నుండి రక్తం స్రవించి 24గంటల్లో చనిపోవడం జరుగుతుంది. హైడాటిడోసిస్ ఈ వ్యాధి ఎకైనోకోకస్ అను వైరస్‌వల్ల వస్తుంది. ఇది కుక్కల్లోని చిన్న ప్రేవులలో ఉండి, వాటి గుడ్లు మలవిసర్జన ద్వారా బయటకు వస్తుంది. కుక్కల ద్వారా ఈ వ్యాధి మనుషులు సోకే ప్రమాదం ఉంది. ఈ వ్యాధిసోకితే మెదడు, కాలేయం, ఊపిరితిత్తులలో కాయల రూపంలో పెరుగుతాయి. ఈ వ్యాధి మనిషి శరీర ప్రక్రియలకు అడ్డుగాఉండి మనిషి పెరుగుదలను క్షీణింపచేస్తుంది. ఇది కుక్కల మలం ద్వారా వ్యాపి చెందుతుంది. కనుక పరిశుభ్రతను పాటించాలి. పెంపుడు కుక్కలకు పరీక్ష చేసి క్రమం తప్పకుండా టీకాలు వేయించాలి.●

# ఆర్టీఐ చట్టం అమలు పటిష్టం చేయాలి

డాక్టర్ పి.ఎస్.చారి

సమాచార హక్కు అనేది 2005లో చేసిన భారత పార్లమెంటు చట్టం. ఇది పౌరుల సమాచార హక్కుకు సంబంధించిన నియమాలు, విధానాలను నిర్దేశిస్తుంది. ఇది పూర్వపు సమాచారస్వేచ్ఛ చట్టం 2002 స్థానంలో తెచ్చారు. ఆర్‌టిఐచట్టం నిబంధనల ప్రకారం భారతదేశంలోని ఏ పౌరుడైనా పబ్లిక్ ఆథారిటీ నుండి సమాచారాన్ని అభ్యర్థించవచ్చు. దీనికి త్వరితగతిన లేదా ముప్ఫైరోజులలోపు సమాధానం ఇవ్వాలి. దరఖాస్తుదారు స్వేచ్ఛకు సంబంధించిన అంశం విషయంలో 48 గంటల్లో సమాచారాన్ని అందించాలి. పౌరుల అధికారికంగా సమాచారం కోసం అభ్యర్థించడానికి అవసరమయ్యేలా ప్రతి పబ్లిక్ ఆథారిటీ విస్తృత వ్యాప్తి కోసం వారి రికార్డులను కంప్యూటరీకరించాలని, నిర్దిష్ట వర్గాల సమాచారాన్ని ముందస్తుగా ప్రచురించాలని చట్టం పేర్కొంటుంది. సెప్టెంబర్ 20, 2020న అశ్విని కె.సింగ్ కేసులో సమాచార హక్కు ప్రాథమిక హక్కు అని నిర్ధారించబడింది. సమాచార హక్కు చట్టం 2005 లక్ష్యాలు ప్రతి పబ్లిక్ ఆథారిటీ పనిలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం. ఈచట్టం మొత్తం భారత దేశానికి వర్తిస్తుంది. ఇది కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థతో సహా అన్ని రాజ్యాంగ అధికారాలను కవర్ చేస్తుంది. పార్లమెంటులో లేదా రాష్ట్ర శాసనసభ చట్టం ద్వారా స్థాపించబడిన ఏదైనా సంస్థ, ప్రైవేట్ సంస్థలు ఈ చట్టం పరిధిలోకి రావు. సర్బ్‌జిత్ రాయ్ వర్సెస్ ఢిల్లీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ నిర్ణయంలో ప్రైవేటీకరించబడిన ప్రజాప్రయోజనం కలిగిన కంపెనీలు ఆర్‌టిఐ పరిధిలోకి వస్తాయని కేంద్ర సమాచార కమిషన్ కూడా పునరుద్ఘాటించింది. రాజకీయ పార్టీలు ప్రజా అధికారాలనీ, సమాచార హక్కు చట్టం ప్రకారం పౌరులకు జవాబుదారీగా ఉంటాయని కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ) పేర్కొంది. 2013 ఆగస్టులో ప్రభుత్వం సమాచార హక్కు (సవరణ)బిల్లును ప్రవేశపెట్టింది. ఇది చట్టం పరిధి నుండి రాజకీయ పార్టీలను తొలగిస్తుంది. ప్రస్తుతం ఏ పార్టీలు ఆర్టీఐ చట్టం కింద లేవు. అన్ని రాజకీయ పార్టీలను దాని పరిధిలోకి తీసుకురావడానికి కేసునమోదు చేయబడింది. సమాచార హక్కు చట్టం 2019జులై 25, 2019న ఆమోదించబడింది. కేంద్రం, రాష్ట్రాల్లోని సమాచార కమిషనర్ల సేవా నిబంధనలు షరతులను సవరించింది.సమాచార కమిషన్లస్వతంత్ర ప్రతిపత్తిని నీరుగార్చడమేనని విమర్శించారు. భారత ప్రధాన న్యాయమూర్తి కార్యాలయాన్ని సమాచార హక్కుచట్టం పరిధిలోకి తెస్తూ ఢిల్లీ హైకోర్టు నిర్ణయాన్ని 13 నవంబర్ 2019న భారత సుప్రీంకోర్టు సమర్థించింది. ఈ చట్టం ప్రయోజనాలు చూస్తే దేశంలోని సామాన్యులు చొరవ ద్వారా ఏదైనా సమాచారం గురించి తెలియచేయడానికి పూర్తి హక్కులనుపొందడం. సమయ పరిరక్షణ, సమాచార రక్షణ, బాధ్యతాయుతమైన అధికారి ద్వారా సమాచారాన్ని పొందడం, అవినీతికి అవకాశాలు తగ్గడం లాంటివి చెప్పుకోవచ్చు. ఆర్‌టిఐ ప్రతికూలతలు చూస్తే తప్పుడు సమాచారాన్ని పొందడం, వివిధ స్థాయిల్లోని వివిధ అధికారుల నుండి




ఆకస్మిక సమాచారం అడగడంపై కేసులు నమోదు చేయడం, ప్రక్రియను నిర్వహించడం అధికారులకు అదనపు భారం, మినహాయించబడిన సంస్థలు ఆర్‌టిఐ రూపంలో ఎక్కువగా ఉండడం మొదలైనవి. చట్టం పనితీరు చూస్తే ఆర్‌టిఐ అభ్యర్థనలు తిరస్కరించబడటమే కాక అధికార వ్యవస్థలు లక్షలాది అభ్యర్థలనతో కూరుకుపోవడంతో ప్రభుత్వాన్ని పారదర్శకంగా జవాబుదారీగా చేయాలనే సమాచార హక్కుచట్టం అసలు ఉద్దేశం కుంటుపడుతుందని మేధావులు వాదిస్తున్నారు. ఢిల్లీలోని సమాచార కమిషనర్‌లకు చేసిన ఆర్‌టిఐ అప్పీళ్లలో 60శాతం అప్పీళ్లు టైప్ చేయకపోవడం లేదా ఇంగ్లీషులో రాయకపోవడం లేదా జతచేసిన పేపర్‌ల లేక తేదీల జాబితా లేకపోవడం వంటి వివిధ కారణాలతో తిరస్కరించబడ్డాయి. చాలామంది పౌరులు తమ ఆర్‌టిఐలను ఫైల్ చేయడానికి ఎన్‌జిఓలు, ఆర్‌టిఐ కార్యకర్తలు లేదా న్యాయవాదులను సంప్రదించవలసి వస్తుంది. బీహార్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, కేరళ, సమాచార హక్కు చట్టం 2005 కింద సంవత్సరానికి గరిష్ట సగటు దరఖాస్తులను స్వీకరించిన మొదటి ఐదు భారతీయ రాష్ట్రాలు. బీహార్ రాష్ట్ర సమాచార కమిషన్ దాని పనితీరును గణనీయంగా మెరుగుపరిచింది. 2022లో కోరిన సమాచారంలో 67 శాతం అందించినది. మహారాష్ట్రలో అత్యధికంగా ఒక లక్ష సమాచార హక్కు అప్పీళ్లు,ఫిర్యాదులు బ్యాక్‌లాగ్ ఉంది. గుజరాత్ సమాచార కమిషన్ గత రెండేళ్లలో ఆర్‌టిఐ చట్టం కింద దరఖాస్తులను దాఖలు చేయకుండా తొమ్మిది మంది దరఖాస్తుదారులను బ్లాక్‌లిస్ట్ చేసి నిషేధించింది. అలాగే 44 శాతం సమాచార కమిషనర్ల కొరత, అవగాహన లేకపోవడం, దేశంలోని అత్యధిక జనాభాలో పేదల అక్షరాస్యత అవగాహన లేకపోవడం వల్ల ప్రజాప్రయోజనాలను నిర్ధారించడం కోసం వచ్చిన ఆర్‌టిఐ పేలవమైన నిర్వాహనతో ఉంది. ఇటీవల సత్కార్ నాగ్రిక్ సంగతన్(ఎస్ఎన్ఎస్) ఆర్‌టిఐ చట్టం 2021-22 కింద ప్రతిస్పందన నివేదికను విడుదల చేసింది. ఇది తమిళనాడు ఆర్‌టిఐ ప్రతిస్పందనలో అత్యంత అధ్వాన్నంగా ఉందని, కోరిన సమాచారంలో 14 శాతం మాత్రమే అందించిందని చూపిస్తుంది. అడిగిన సమాచారంలో 23శాతం షేర్ చేసుకుంటూ మహారాష్ట్ర రెండోస్థానంలో ఉంది. ఈ మదింపులో భాగంగా దాఖలైన ఆర్టీఐ దరఖాస్తులకు 10రాష్ట్రాలు మాత్రమే పూర్తి సమాచారాన్ని అందించాయి.వీటిలో ఆంధ్రప్రదేశ్, హర్యానా,జార్ఖండ్, ఈశాన్య రాష్ట్రాలు సిక్కిం, నాగాలాండ్, త్రిపుర ఉన్నాయి. ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ తమకు అందిన అప్పీళ్లు లేదా ఫిర్యాదులలో దాదాపు 40శాతం తిరిగి వచ్చాయి. 18 మంది సమాచార కమిషనర్లలో 11 మంది ఎటువంటి ఉత్తర్వులు జారీచేయకుండానే అప్పీళ్లు లేదా ఫిర్యాదులను తిరిగి ఇచ్చినట్లు అంచనా. ఈ చట్టం సమర్థవంతమైన అమలు కోసం ప్రభుత్వ సంస్థలు తమ వెబ్‌సైట్లలో బహిర్గతం చేయదగిన మొత్తం సమాచారాన్ని ఉంచాలి. నకిలీ కేసులను తొలగించడానికి ఒక వ్యవస్థను ఏర్పాటుచేయాలి. పిటిషన్ దాఖలు చేయడానికి కారణాన్ని తెలుసుకునే నిబంధనను ప్రవేశపెట్టడం ద్వారా ఆర్‌టిఐ దుర్వినియోగాన్ని నిరోధించవచ్చు. సమాచార కమిషన్ విలువైన సమయాన్ని వృథా చేసినందుకు జరిమానా విధించే నిబంధన ఉండాలి. సమాచార హక్కుచట్టం పరిధిలోని గోప్యత హక్కుతో సమతుల్యత కలిగిఉండాలి. సంబంధిత స్థానిక ప్రాంతాల్లో ప్రాం తీయ భాషల్లో రేడియో, టెలివిజన్, ప్రింట్ మీడియా ద్వారా అవ గాహన ప్రచారాలను ప్రారంభించడం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచడం సాధ్యమవుతుంది. ●

# ప్రజావాక్కు

## ఎత్తులు పైఎత్తులు

అధికార రాజకీయాలు కూడా సినిమా డైలాగుల స్థాయిలో మాట్లాడటానికి అనువుగా తయారయ్యాయి. నిన్న మహారాష్ట్రలోఅజిత్‌పవార్,ఆయన చీల్చిన ఎన్సీపిపార్టీకి చెందిన తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 2019లో ప్రజలు తీర్పు ఇచ్చిన పిమ్మట నాలుగేళ్లలో మహారాష్ట్రలో ఏర్పడిన మూడు ప్రత్యర్థి ప్రభుత్వాలు మంత్రివర్గాల్లోనూ అజిత్ పవార్ డిప్యూటీ సిఎంగా మూడు ప్రమాణ స్వీకారాల ద్వారా కొనసాగడం ఆధునిక రాజకీయ స్థితికి దర్పణం. గోడ దూకుళ్లను పై లెవెల్‌కి తీసుకెళ్లిన ఘట్టం. మొదట స్నేహం చేసిన బిజెపిని దూరం పెట్టి అంతదాకా ప్రత్యర్థిగా ఉన్న ఎన్‌సిపితో శివసేన చేతులు కలిపింది. అప్పుడు ఎన్‌సిపి నుండి అజిత్ పవార్ బిజెపితో చేతులు కలిపి కొన్ని రోజుల ప్రభుత్వం ఏర్పడటానికి సహకరించాడు. తర్వాత శివసేన ప్రభుత్వంలోకి వచ్చినా డిప్యూటీ సిఎంగా కొనసాగాడు. ఈ చీల్చివేతలు ప్రజాస్వామ్యసంప్రదాయానికి కూల్చివేతలు. నేతల పార్టీల ఎత్తులూ పై ఎత్తులూ ఎలా ఉన్నా చిత్తయ్యేది ప్రజాభిప్రాయం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## పెండింగ్‌లో బిల్లులు

ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన బిల్లులు తప్ప మరేరకమైన సప్లిమెంటరీ బిల్లులు, జిపిఎఫ్, టిఎస్‌జిఎల్, సరెండర్‌లీవ్, మెడికల్ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. ఉపాధ్యాయులు, ఉద్యోగులు వైద్య అవసరాల కోసం, గృహ నిర్మాణం కొరకు పిల్లల చదువుకు, వివాహాలకు, ఇతరత్రా అవసరాలకు పొదుపు చేసుకునే జిపిఎఫ్,టిఎస్‌జిఎల్‌ఐ నుండి లోన్లు తీసుకోవాలనుకున్నా నెలలతరబడి జాప్యం జరిగి సరైన సమయంలో సొమ్ము అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్‌కార్డులు సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## అవగాహన అవసరం

కేంద్ర ప్రభుత్వఆస్పత్రుల్లోని కొందరు వైద్యులు రోగులకు బ్రాండెడ్ మందులు రాస్తున్న దృష్టాంతాల నేపథ్యంలో వీటికి బదులు చౌకగా లభించే జనరిక్ మందులనే రాయాలని కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక జారీ చేయడంతోపాటుగా ఆస్పత్రుల ప్రాంగణాలకుమెడికల్ రిప్రజెంటేటివ్‌ల రాకపోకలను పూర్తిగా తగ్గించేలా చూడాలని సూచించడం చాలా హర్షణీయం. దీనివలనరోగులపై ఆర్థికభారం తగ్గుతుంది.

-మోహన్‌రావు, శ్రీకాకుళంజిల్లా

## ఇంధన పొదుపు అవసరం

సహజ వనరుల లభ్యత తగ్గుముఖం పడుతున్న వేళ దేశ ఆర్థిక ప్రగతికి ప్రధాన మూలమైన ఇంధనాన్ని ఆదా చేయాలి. ఇంధనాలు అమూల్యమైనవి. ఆ వనరులను కాపాడుకోవడం మన బాధ్యత. వృధా చేసినందువల్ల అటు డబ్బుదండగ. ఇటు ఇంధనానికి కొరత వచ్చే ప్రమాదం ఉంది. ఈ రెండింటిని మించిన మరో జటిలసమస్య పొంచిఉంది. అదే వాతావరణ కాలుష్యం. ఇంధనాలనుఅతిగా ఖర్చుపెట్టడం వల్ల మొక్కలు, జంతువులు, ఇతర సహజ వనరులన్నీ దెబ్బతింటాయి. చెట్లు, జంతువులే లేకపోతే మానవ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది. నదీనదాలు ఎండిపోవడం, ఓజోన్‌పొరకు మరింత చిల్లులు పడటం లాంటి అనర్థాలతో కష్టాల ఊబిలో కూరుకుపోయినట్లవుతుంది మన పని.వాతావరణ కాలుష్యంఅతివృష్టి, అనావృష్టి, భూకంపాలు, మితిమీరిన ఎండలు లాంటి ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలన్నింటికీ కారణమవుతుంది. కనుక ఇంధనాన్ని పొదుపు చేయడం మన కనీస కర్తవ్యంగా భావించాలి.

-పి. బాలాజీరావు, హనుమకొండ

## ఉపాధి కల్పించాలి

తెలంగాణ రాష్ట్రంలోని కేజి టు పిజి విద్యాసంస్థలలో విద్యాబోధన చేయడానికిగాను అంధులైన నిరుద్యోగ పట్టభద్రులను, సబ్జెక్టులపై పట్టు కలిగిన వారిని, వివిధ రకాల బోధన శిక్షణ, బిఈడి పొందినవారిని ఉన్నత విద్యఅభ్యసించినవారిని, అండర్ గ్రాడ్యుయేషన్, పోస్టుగ్రాడ్యుయేషన్ పరిశోధక విద్య, పిహెచ్‌డి పట్టభద్రులకు నిరుద్యోగ నిర్మూలనకోసం ఉపాధి కల్పించడంలో భాగంగా ప్రతి విద్యాసంస్థలలో ప్రతి వంద నియామకాలలో వికలాంగులైన అంధబోధకులకు అవకాశాలు కల్పించాలి. వైకల్యం శరీరాలకి కానీ నైపుణ్యానికి కాదు అని గుర్తించాలి.

-రాపాక రవీందర్, జనగాం

## తెలంగాణ ఏ ఒక్కరిదో కాదు

ఎన్నికల్లో గెలిచినా,గెలవకపోయినా అధికారంలోకి వచ్చినా రాకపోయినా వివిధపార్టీలకు చెందిన నాయకులు రాష్ట్రాల్లో పర్యటిస్తూ ప్రచారం చేసుకుంటారు.అది వారి జన్మహక్కు. అయితే రాష్ట్ర నాయకులు కొందరు వీరి పర్యటనలను విమర్శిస్తున్నారు. జాతీయనేతలు రాష్ట్రంలో అడుగు పెట్టకూడదన్నట్టుగా మట్లాడుతున్నారు. కెసిఆర్ మహారాష్ట్రకు వెళుతూబిఆర్‌ఎస్‌కు ప్రచారం చేసుకుంటున్నట్టుగానే వివిధ పార్టీలకు చెందిన జాతీయ నేతలు కూడా తెలంగాణకు వస్తూ తమ పార్టీలకు ప్రచారం చేసుకుంటున్నారు.

-రాశి, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వైట్‌హౌస్‌లో కొకైన్ కలకలం!



**వాషింగ్టన్, జులై 5:** అమెరికాలోని వైట్‌హౌస్‌లో అధికారులు కొకైన్ (మాదకద్రవ్యం)ను గుర్తించారు. ఓ తెల్లటి పదార్థాన్ని అధికారులు గుర్తించారు. సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లకు ఆ పౌడర్ లభ్యమయిందని సమాచారం. వైట్‌హౌస్‌లోని వెస్ట్ వింగ్ ప్రాంతంలో దీనిని సీజ్ చేశారు. అనంతరం ఆ కాంప్లెక్స్‌లో ఉన్న వారిని మరో ప్రదేశానికి తరలించారు. అయితే కొకైన్‌ను గుర్తించిన సమయంలో వైట్‌హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు బైడెన్ లేరు. ప్రస్తుతం ఆయన తన వీకెండ్‌ను క్యాంప్ డేవిడ్‌లో ఎంజాయ్ చేస్తున్నారు. ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసు సిబ్బంది ఆ తెల్లటి పౌడర్‌ను పలు విధాలుగా పరీక్షించారు. ప్రాథమిక పరీక్షలో అది పౌడర్ కొకైన్ అని గుర్తించారు. ఆ తెల్లటి పౌడర్ ప్యాకెట్ గురించి మరింతగా తెలుసుకునేందుకు టెస్టింగ్ కోసం ల్యాబ్‌కు పంపించారు. మరోవైపు ఆ పౌడర్ వైట్‌హౌస్‌లోకి ఎలా చేరిందనే దానిపై సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు దర్యాప్తు ముమ్మరం చేశారు. వైట్‌హౌస్ వెస్ట్ వింగ్ అనేది అధ్యక్ష భవనానికి సమీపంలో ఉంటుంది. కేబినెట్ రూమ్, ఓవల్ ఆఫీస్, ప్రెస్ రూమ్‌లు కూడా అక్కడే ఉంటాయి. వెస్ట్‌వింగ్ వద్దకు రోజూ ప్రభుత్వ పనుల కోసం వందల సంఖ్యలో జనం వస్తుంటారు.

## ఇడి అధికారాలను అదుపు చేయకపోతే

### సుప్రీంకోర్టులో హారీశ్ సాల్వే కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జులై 5:** మనీలాండరింగ్ కేసుల్లో దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులకు అసాధారణ అధికారాలు కట్టబెట్టారని సీనియర్ న్యాయవాది హారీశ్ సాల్వే అన్నారు. వాటిని అదుపుచేయకపోతే దేశంలో ఎవరికీ భద్రత ఉండదని వాదించారు. గురుగావ్‌కు చెందిన ఎం3ఎం కంపెనీ మనీలాండరింగ్ కేసుకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కంపెనీ తరపున వాదనలు వినిపించిన న్యాయవాది సాల్వే, ఈడీ అధికారాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. 'మనదేశంలో ఈడీకి అసాధారణమైన అధికారాలను ఇచ్చారు. కోర్టు వాటిని అదుపుచేయలేకపోతే, దేశంలో ఎవరూ భద్రంగా ఉండలేరు. ఈ కేసులో ఎలా అరెస్టు చేశారో చూడండి. విచారణకు సహకరించినా అధికారులు అరెస్టు చేశారు. ఇది పూర్తిగా హక్కుల ఉల్లంఘనే. ముందస్తు బెయిల్ షరతులను ఉల్లంఘించినట్లు ఎక్కడా ఆధారాల్లేవ్. అయినా ఈడీ ఇలా దారుణంగా వ్యవహరించి అరెస్టుకు పాల్పడింది' అని సాల్వే కోర్టుకు విన్నవించారు. ఓ అవినీతికి సంబంధించిన మనీలాండరింగ్‌కేసులో ఎం3ఎం డైరెక్టర్లు బసంత్ బన్సాల్, పంకజ్ బన్సాల్‌పై ఈడీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే జూన్ 1వ తేదీన ఈడీ అధికారులు ఎం3ఎం గ్రూప్, బన్సాల్ సోదరుల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు జరిపారు. దీంతో బన్సాల్ సోదరులు జూన్ 9న పంజాబ్, హరియాణా హైకోర్టును ఆశ్రయించగా, జులై 5 వరకు వారికి అరెస్టు నుంచి మధ్యంతర రక్షణ కల్పించింది. అయితే జూన్ 14న వారిని ఈడీ అరెస్టు చేసి పంచకులలోని పిఎంఎల్‌ఎ కోర్టులో హాజరుపర్చింది. దీంతో న్యాయస్థానం వారికి ఐదు రోజుల కస్టడీ విధించింది. ఈ కస్టడీని సవాల్ చేస్తూ వారు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా, ఇందులో జోక్యం చేసుకునేందుకు న్యాయస్థానం నిరాకరించింది. దీంతో బన్సాల్ సోదరులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం విచారణ జరిపింది. బన్సాల్ సోదరుల తరపున హారీశ్ సాల్వే వాదనలు వినిపించారు. వీరి వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం, బన్సాల్ సోదరులు ముందస్తు బెయిల్ కోసం పంజాబ్, హరియాణా హైకోర్టుకు వెళ్లేందుకు అనుమతులు ఇచ్చింది. అనంతరం వీరి పిటిషన్లను కోర్టు కొట్టేసింది.

## యోగి సిఎం అయినా సోదరి గరీబే!

### ఉత్తరాఖండ్‌లో చిన్న టీదుకాణంతో నివసిస్తున్న శశిపాయల్



**డెహ్రాడూన్, జులై 5:** తన సోదరుడు ఉత్తరప్రదేశ్‌రాష్ట్రానికిముఖ్యమంత్రి అయినా కూడా తాను మాత్రం నిరాడంబర జీవితం గడుపుతోంది యుపిసిఎం సోదరి శశిపాయల్. ఉత్తరాఖండ్‌లోని ఒక దేవాలయం సమీపంలో చిన్న టీకొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తోంది. ప్రతి ఏటా రాఖీ పండుగరోజున మాత్రం తన సోదరుడికి రాఖీని పంపిస్తానని చెపుతోంది. శశిసింగ్‌పాయల్ అత్యంత సాదాజీవితం గడుపుతున్న వైనాన్ని ఒకరు నెట్‌లో వైరల్‌చేసారు. ఆదిత్యనాథ్ సొంతరాష్ట్రం ఉత్తరాఖండ్‌లోని ఫౌరీ గర్వాల్‌లోని మాతా భువనేశ్వరి ఆలయ సమీపంలో శశిపాయల్ టీ దుకాణం నడుపుకుంటున్నది. ఈ ఆలయానికి వెళ్లేందుకు రెండుకిలోమీటర్లముందే వాహనాలునిలిపి కాలినడకన చేరుకోవాలి. ఆలాంటిప్రాంతంలో ఆమె ఒక చిన్న టీ దుకాణం నడుపుతోంది. యుపి మాజీ ఎమ్మెల్యే దినేశ్‌చౌదరి శశిపాయల్ వీడియోను తన ట్విట్టర్‌ఖాతాలో షేర్‌చేసారు. తమ్ముడు సిఎం అయినా ఆమెలో ఎంతమాత్రం గర్వంలేదన్నారు. చాలామంది యాత్రీకులకు ఆమె సీఎం సోదరి అన్న సంగతి కూడా తెలియదన్నారు. సీఎం యోగి ఆదిత్యనాథ్ తల్లితండ్రులకు ఏడుగురు సంతానం. వీరిలో శశిపాయల్ అందరికంటే పెద్ద. యోగి ఐదో సంతానం. యోగి సన్యాసం తీసుకునేవరకూ కుటుంబంతోనే ఉన్నారు. 1994లో సన్యసించిన ఆయన అప్పటినుంచి కుటుంబానికి దూరంగా ఉన్నారు. కొఠార్‌గ్రామానికి చెందిన పురాన్‌సింగ్‌ను శశివివాహం చేసుకుని అక్కడే స్థిరపడ్డారు. రక్షాబంధన్‌రోజున ప్రతి ఏటా తన సోదరుడికి రాఖీ పంపిస్తానని శశి తెలిపారు.



## కాంగ్రెస్‌లో చేరిన ఆదిపురుష్ హనుమాన్


**ముంబయి, జులై 5:** వివాదాలకు కేంద్రబిందువుగా మారిన బాలివుడ్‌సినిమా ఆదిపురుష్‌లో హనుమాన్‌పాత్రలో నటించిన విక్రమ్ మస్తాల్ కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయాల్లో అరంగేట్రంచేసారు. ఈసినిమాలో విక్రమ్‌పేరు భజరంగ్. ఆయన స్వస్థలం మధ్యప్రదేశ్. మధ్యప్రదేశ్ బాడీ బిల్డర్‌గా మస్తాల్‌పేరుపొందాడు. అందుకే పాన్ ఇండియా సినిమా ఆదిపురుష్‌లో శక్తివంతమైన అహనుమాన్‌పాత్రకు ఎంపికచేసారు. ఏడాదిచివరిలో మధ్యప్రదేశ్‌లోఎన్నికలు జరగనున్నాయి. అక్కడ ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ వైపు విక్రమ్‌మస్తాల్ మొగ్గుచూపించాడు. మాజీ సిఎం ప్రస్తుత పిసిసిచీఫ్ కమల్‌నాథ్ సమక్షంలో హస్తం పార్టీ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్‌పార్టీ విధానాలు, సిద్ధాంతాలునచ్చి తాను ఆపార్టీలోచేరినట్లు వెల్లడించారు. కమల్‌నాథ్ అభివృద్ధి తనను రాజకీయాల్లోకిప్రోత్సహించిందన్నారు. దేశాన్ని అభివృద్ధిచేసేది కాంగ్రెస్ పార్టీయేనని బలంగా నమ్మి ఆపార్టీలోచేరినట్లు తెలిపారు. ఏడాది చివరిలో జరిగే మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, తనతోపాటు రాష్ట్రంలో అనేకమంది హస్తంవైపు చూస్తున్నారని విక్రమ్‌మస్తాల్ వెల్లడించారు.



## ఆదివాసి యువకుడిపై మూత్ర విసర్జన ఘటన

### నిందితుడిపై ఎన్‌ఎస్‌ఎ కింద కేసు నమోదు

**భోపాల్, జులై 5:** ఆదివాసి యువకుడిపై ఓ వ్యక్తి మూత్ర విసర్జన చేసిన ఘటన మధ్యప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటన వివాదాస్పదం కావడంతో శరవేగంగా గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు, బుధవారం తెల్లవారుజామున నిందితుడిని అరెస్టు చేశారు. జాతీయ భద్రతా చట్టం (ఎన్‌ఎస్‌ఇ) కింద అతడిపై కేసు నమోదు చేశారు. మధ్యప్రదేశ్‌లోని సీధీ జిల్లాలో మూడు నెలల కిందట ఈ ఘటన చోటు చేసుకుంది. కారణమేంటో తెలియదు గానీ, ఓ వ్యక్తి ఆదివాసి యువకుడిపై మూత్ర విసర్జనకు పాల్పడ్డారు. ఇటీవల ఈ విడియో వైరల్ కావడంతో రాష్ట్రంలో రాజకీయ వివాదం నెలకొంది. దీనిపై మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పందిస్తూ, నిందితుడిని అరెస్టు చేసి జాతీయ భద్రతా చట్టం కింద కఠినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే కేసు నమోదు చేసిన పోలీసులు విడియోలో ఉన్న నిందితుడిని ప్రవేశ్ శుక్లాగా గుర్తించారు. అతడు పరారీలో ఉండగా, శుక్లా పట్టుకునేందుకు బృందాలను ఏర్పాటు చేశారు.




# నాకు ముఖ్యమంత్రి కావాలన్న లక్ష్యం ఉంది

## 83 యేళ్ల మీరు ఎందుకు సెలవు తీసుకోరు?

### తన వర్గ ఎమ్మెల్యేల భేటీలో ప్రశ్నించిన అజిత్

**ముంబయి,జులై 5:** మహారాజకీయాల్లో రోజుకో పరిణామం చొప్పున శరవేగంగా మారుతున్న సంఘటనలు తీవ్ర ఉత్కంఠకు దారితీస్తున్నాయి. అగ్రనేతలు ఇరువురూ కూడా వేరువేరు సమావేశాలునిర్వహించి ఎవ్వరూ భయపడాల్సిన పనిలేదని చెప్పుకుంటున్నారు. ఇందులోభాగంగా ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌పై తిరుగుబాటుచేసి డిప్యూటిసిఎం పోస్టు సాధించిన అజిత్‌పవార్‌తనకు ముఖ్యమంత్రి కావాలన్న లక్ష్యం ఉందని ప్రకటించారు. ఉపముఖ్యమంత్రి అజిత్‌ఫవార్‌నిర్వహించిన సమావేశానికి 29 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎమ్మెల్సీలు హాజరయ్యారు. అలాగే శరద్‌పవార్ నిర్వహించిన సమావేశానికి 14 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు హాజరుకావడం గమనార్హం. అందువల్ల బలం బలగం మాకే ఉందని చెపుతూ పార్టీపేరు, గుర్తు తమకే కేటాయించాలని, శరద్‌పవార్‌ను ఎన్సీపీ అధ్యక్షపదవినుంచి తొలగించినట్లు కూడా అజిత్‌ఫవార్‌పేర్కొంటూ లేఖలురాయడం సంచలనం కలిగించింది. సభ లో అజిత్ పవార్ మాట్లాడుతూ శరద్‌పవార్ మానేత, గురువు, మాదేవుడు, అందులో మరో ప్రశ్నేలేదని, ఆయన ఆశీర్వాదలు కోరుకుంటున్నామని, కానీ ప్రస్తుతం దేశంలో జరుగుతున్న రాజకీయాలన్నీ మీరుచూస్తూనే ఉన్నారని ఎమ్మెల్యేలకు వివరించారు. ఎస్సీ,ఎస్టీ ఒబిసి మైనార్టీలకోసం పని చేయాలని లక్ష్యం నిర్దేశించామని, 2004లో కాంగ్రెస్‌కంటే ఎక్కువ సీట్లు వచ్చాయని, సిఎం పదవి ఇచ్చే అవకాశం ఎ న్సీపికి వచ్చినా అప్పుడు వదిలేసామని, రాష్ట్ర సంక్షేమం కోసం కొన్ని ప్రణాళికలు నాకు ఉన్నాయని అజిత్ వివరించారు. నాకు ముఖ్యమంత్రి కావాలన్న లక్ష్యం ఉందని, బిజెపిలో నేతలు 75 ఏళ్లకే రాజకీయాలనుంచి నిష్క్రమిస్తున్నారని, 83 ఏళ్ల ఉన్న శరద్ పవార్ ను ఉద్దేశిస్తూ పరోక్ష వ్యా ఖ్యలు చేసారు. రాష్ట్రప్రయోజనాలకోసం పార్టీ స్థాపించామని, రాష్ట్రానికి ఒక బలమైన నాయకుడు కావాలని, శరద్‌పవారే మాకు స్ఫూర్తి అని అజిత్ అన్నారు. అంతకుముందు ఎన్సీపీ ఎంపి కేంద్ర మాజీ మంత్రి ప్రఫుల్‌పటేల్‌మాట్లాడుతూ మేం చేస్తున్న పనికి మమ్మల్ని ఆశీర్వదించాలనికోరారు. శివసేనతో పొత్తులకు ముందు బిజెపితో ఎన్సీపీ ఐదుసార్లు సమావేశాలు జరిపిందని అజిత్ పవార్ అన్నారు. 2019 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తర్వాత శివసేన, బిజెపి విడిపోయాయని, ఆసమయంలో బిజెపితో కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు శరద్‌పవార్ నాయకత్వంలోని మా ఎన్సీపీ బిజెపి నేతలతో ఐదుసార్లు సమావేశాలు నిర్వహించిందని, తర్వాతేమయిందో తెలియదు కానీ బిజెపితో పొత్తులేదని, శివసేనతో కలిసి వెళుతున్నామని నాకు చెప్పారని శరద్‌పవార్‌పై కుమారుడు అజిత్ ధ్వమజెత్తారు. గత ఏడాదిశివసేనలో ఏక్‌నాథ్‌షిండే తిరుగుబాటుచేసినపుడు కూడా బిజెపితో చేతులు కలపాలని ఎన్సీపీలోని ఎమ్మెల్యేంతా కోరారని,అందరి సంతకాలుకూడా సేకరించామని, తమ అభిప్రాయానికి మద్దతు తెలపాలని శరద్‌పవార్‌ను కోరామని, ఇందుకోసం ఒక కమిటీని కూడా ఏర్పాటుచేసామని అప్పుడు కూడా శరద్‌పవార్ అంగీకరించినట్లే కనిపించి బిజెపితో ఫోన్‌లో మాట్లాడమని చెప్పారు. మళ్లీ వెనుకంజవేసారని అన్నారు. ఇదంతా నిజంకాదని శరద్‌పవార్ చెప్పగలరా ఆనాడు సంతకాలుచేసిన కాపీలు నావద్దే ఉన్నాయని అజిత్‌వెల్లడించారు. అయితే ఇపుడు జరిగిన రాజకీయాల్లో తనను విలన్‌గా చూపిస్తున్నారన్నారు. ఇక తాజాగా బలప్రదర్శనల పరంగా చూస్తే ఎంఇటి బాంద్రాలో అజిత్‌పవార్ వర్గం ప్రత్యేకంగా భేటీ అయింది. ఎన్సీపీ ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ జిల్లా అధ్యక్షులు రాష్ట్రనాయకులు హాజరయ్యారు. 29 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎమ్మెల్సీలు వచ్చారు. మరోవైపు ముంబయిలోని వైబిచవాన్ ఆడిటోరియంలో శరద్‌పవార్ వర్గం ఏర్పాటుచేసిన సమావేశానికి 14 మంది పార్టీ ఎమ్మెల్యేలతోపాటు స్వతంత్ర ఎమ్మెల్యే ఇద్దరు ఎమ్మెల్సీలు, నలుగురు ఎంపిలు హాజరై తమ మద్దతు తెలిపారు. మరో పదిమంది ఎమ్మెల్యేలు మాత్రం ఉభయుల సమావేశాలకు దూరంగా ఉన్నారు. ఎన్సీపీకి మొత్తం 53 మంది ఎమ్మెల్యేలుంటే రెండుగా చీలిపోయారు. ఇక పార్టీగుర్తు, పేరును తమకే కేటాయిం చాలంటూ ఎన్సీపీ అజిత్‌వర్గం ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేసింది. తమకు మద్దతుగా 40 మంది ఎమ్మెల్యే లున్నారని, ఎంపిల అఫిడవిట్లను ఈసీకి సమర్పించింది. పార్టీపేరుతోపాటు ఎన్నికల గుర్తును తమ వర్గానికి కేటాయించాలని అజిత్‌వర్గం ఎన్నికల సంఘాన్ని అభ్యర్థించింది.



## పెచ్చుమీరుతున్న తుపాకీ సంస్కృతి రూపుమాపాల్సిందే

### స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్

**వాషింగ్టన్,జులై 5:** అమెరికా దేశవ్యాప్తంగా జులై4న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వాషింగ్టన్‌లోజరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు జోబైడెన్ మాట్లాడుతూ అమెరికాలో పెచ్చుమీరుతున్న గన్ సంస్కృతిని అరికట్టాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఒక పక్క జరుగుతుంటే మరోపక్క ఫిల డెల్ఫియాలో కాల్పులుజరిగి ఐదుగురు చని పోయారు. అలాగే మరోచోట టెక్సాస్‌లోని ఫోర్ట్‌వర్త్‌లో కూడా ముగ్గురు చనిపోయారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజునే దేశంలో అనేక చోట్ల గన్‌పేలుళ్లు సంభవించాయి. మిచిగాన్‌లోని లాన్సింగ్‌లో ఐదుగురు గాయపడ్డారు. ఛార్లెట్టీలో నలుగురు తీవ్ర గాయాల పాలయ్యారని పోలీసులు వెల్లడించారు.ఓహియోలోని ఆక్రాన్‌లో కూడా మరోచోట కాల్పులుజరిగాయి. దేశం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న తరుణంలో గన్‌కల్చర్‌కు చరమగీతం పాడాలని అధ్యక్షుడు జో బైడెన్ పిలుపునిచ్చారు. ఎంతోపవిత్రమైన స్వాతంత్ర్య దినోత్సవం రోజున అమెరికాలో ఇలా కాల్పుల ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. గత ఏడాది అమెరికా మొత్తంగాచూస్తే 44 వేల మంది ఇలా తూటాలకు బలయ్యారు. 24వేలమంది వీరిలో కేవలం ఆత్మహత్యల వల్లనే చనిపోయినట్లు అధికారులు చెపుతున్నారు. మహమ్మారి తరహాలో ఈ గన్ సంస్కృతి విస్తరిస్తోందని, ఖచ్చితంగా కట్టడి చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.

## 83 యేళ్ల 'యుద్ధ వీరుడి' కి అండగా ఉందాం రండి

### ఎన్సీపి నేతలకు సుప్రియ పిలుపు

**ముంబయి, జులై5:** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాజకీయ కురువృద్ధుడు, 83 ఏళ్ల యుద్ధ వీరుడు శరద్‌పవార్‌కు అండగా నిలిచేందుకు తరలిరావాలంటూ పార్టీ నేతలు, శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుప్రియా సూలె పిలుపునిచ్చారు. పార్టీలో తిరుగుబాటు నేపథ్యంలో శరద్‌పవార్‌కు మద్దతుగా నిలబడి పార్టీ బలాన్ని చాటే సమయం వచ్చిందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీకి, కార్యకర్తలకు సరైన దిశానిర్దేశం చేయడానికే శరద్ పవార్ పార్టీ సమావేశం ఏర్పాటు చేశారని తెలిపారు. ఆఫీస్ బేరర్లు, పార్టీ వర్కర్లు పెద్ద సంఖ్యలో ఈ సమావేశానికి హాజరు కావాలని సుప్రియ అభ్యర్థించారు. ఈ మేరకు పార్టీ శ్రేణులను ఉద్దేశించి సుప్రియా సూలె ఓ వీడియో సందేశాన్ని ట్విటర్‌లో విడుదల చేశారు. ఎన్సీపి సీనియర్ నేత, శరద్‌పవార్ అన్న కుమారుడు అజిత్ పవార్ పార్టీపై తిరుగుబాటు చేసిన విషయం తెలిసిందే. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్ పటేల్ మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలతో అజిత్ షిండేబిజెపి ప్రభుత్వానికి మద్దతు పలికారు. వెనువెంటనే మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం కూడా చేశారు. ఈ క్రమంలో పార్టీపై పట్టు కోసం మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌కు రెండు వర్గాలు లేఖలు రాశాయి. తాజాగా పార్టీ నేతలంతా తమ వెంటే ఉన్నారని నిరూపించుకునేందుకు రెండు వర్గాల నేతలు పార్టీ సమావేశానికి పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే శరద్‌పవార్‌కు అండగా ఉందాం రమ్మంటూ పార్టీ శ్రేణులను సుప్రియా సూలె అభ్యర్థించారు. బిజెపిలో నేతలు 75 ఏళ్లకే పదవీ విరమణ తీసుకుంటారని, మీకు 83 ఏళ్లున్నాయి. మీరు రిటైర్ అవుతున్నారా? లేదా? చెప్పాలని ఎన్సీపి అధినేత శరద్‌పవార్‌ను అజిత్ పవార్ ప్రశ్నించారు. అజిత్ వ్యాఖ్యలపై ఎంపి సుప్రియా సూలే ఘాటుగా స్పందించారు. సైరస్ పూనావాలా వయసు 84 అని, ఇప్పటికి ఆయన పనిచేస్తున్నారని, అమితాబ్ బచ్చన్ 82 ఏళ్ల వయసులోను నటిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. ఇక శరద్‌పవార్ తనకు మాత్రమే తండ్రి కాదని, ఎన్సీపి కార్యకర్తలందరికీ తండ్రిలాంటివాడు అని అన్నారు. నీకు కావాల్సిన వారి మీద మాటల దాడి చేసుకో, కానీ నా తండ్రిపై కాదని మండిపడ్డారు. ఎన్సీపీని అవినీతి పార్టీ అంటూ బిజెపి విమర్శలు చేసిందని, ఇప్పుడు తమ పార్టీలోని ఓ వర్గంతో ఎలా జత కట్టిందని ప్రశ్నించారు. తన మద్దతుదారులతో భేటీ సందర్భంగా శరద్‌పవార్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్యం లేదని, ఓపెన్ కమ్యూనికేషన్ లేదని సామాన్యుడి మనోభావాలను అర్థం చేసుకోవాలంటే మైదానంలోకి వెళ్లాలని మండిపడ్డారు. ప్రధాని అంటే దేశానికి ప్రాతినిథ్యం వహించాలని, కానీ ఒక పార్టీకి కాదని విమర్శించారు. ఎన్సీపీ నేతలపై కేసులు ఉంటే ప్రభుత్వంలో ఎలా చేర్చుకున్నారని ప్రశ్నించారు. పివి నరసింహారావు, మన్మోహన్ హాయంలో ఎంపిలు తమ నియోజకవర్గ సమస్యలపై సమావేశాల్లో మాట్లాడేవారని ఇప్పుడు అలాంటిదేమీ లేదన్నారు. సంప్రదింపులు లేకుండానే నిర్ణయాలు జరిగిపోతున్నాయని, ఇది అప్రజాస్వామికమన్నారు. పార్టీ గుర్తును ఎవరూ లాక్కోలేరని, నాయకులు, కార్యకర్తలు దాని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మీరు నన్ను గురువు అంటున్నారు. నేనే మీకు స్ఫూర్తి అంటున్నారు. అలాంటప్పుడు తనను ఎలా నిర్లక్ష్యం చేశారని నిలదీశారు.



## అమెరికాలో పోలీసు దాష్టీకం - మహిళను కిందపడేసి కాలితో అదిమిపట్టి దాడి చేసిన పోలీస్



**వాషింగ్టన్, జులై 5:** అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి జార్జ్ ఫ్లాయిడ్ తరహా ఘటన చోటుచేసుకుంది. భర్త అరెస్టును వీడియో తీసిన ఓ మహిళపై పోలీసులు దుర్మార్గంగా ప్రవర్తించారు. ఆమె ఫోన్ లాక్కుని నేలపైకి తోసి, మోకాలితో అదిమిపట్టి దాడి చేశారు. అంతటితో ఆగకుండా ఆమె కళ్లలో పెప్పర్‌స్ప్రే కొట్టారు. ఈ దిగ్భ్రాంతికర ఘటన కాలిఫోర్నియాలో చోటుచేసుకుంది. లాస్‌ఏంజిల్స్‌లోని లాంకాస్టర్ ప్రాంతంలో వింకో గ్రాసరీ స్టోర్ బయట జూన్ 24న ఘటన చోటుచేసుకుంది. ఈ స్టోర్‌లో దొంగతనం చేశారన్న ఆరోపణలతో ఓ నల్లజాతి దంపతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే తమను తప్పుడు కేసులో ఇరికించారని ఆ జంట ఆరోపించింది. ఈ క్రమంలోనే భర్త చేతికి పోలీసులు సంకెళ్లు వేస్తుండగా ఆ తతంగాన్ని ఆయన భార్య తన ఫోన్లో రికార్డ్ చేసింది. ఇది చూసిన ఓ పోలీస్ అధికారి వెంటనే ఆమె వద్దకు దూసుకెళ్లి ఆమె చేతిలోని ఫోన్‌ను లాక్కుని ఆమెను లాక్కెళ్లి నేలపైకి తోసేశాడు. ఆమె ఎక్కడికీ వెళ్లకుండా మోకాలితో అదిమిపట్టి దారుణంగా ప్రవర్తించాడు. ఆ తర్వాత తన వద్ద ఉన్న పెప్పర్ స్ప్రేను ఆమె కళ్లల్లో కొట్టారు. దీంతో తీవ్ర మంటతో ఆమె విల విలలాడింది. కళ్లముందే తన భార్యను హింసించడం చూసి ఆవేదనకు గురై ఆమె భర్త ఆమెను ఏం చేయొద్దు ఆమె క్యాన్సర్‌తో బాధపడుతుంది అంటూ పోలీసులను ప్రాధేయపడ్డాడు. ఈ ఘటనను స్థానికులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఇది కాస్త వైరల్ అయింది. దీనిపై లాస్‌ఏంజిల్స్ కౌంటీ షెరిఫ్ విభాగం ఓ ప్రకటన విడుదల చేసింది. ఘటనపై ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోందని, అందువల్ల దీనిపై ఇప్పుడు ఎలాంటి స్పష్టతనివ్వలేమని తెలిపింది. పోలీసులు ప్రజలను ఎప్పుడూ గౌరవించాలి. వారితో మర్యాదగా వ్యవహరించాలి. ఈ నిబంధనలను పాటించని సిబ్బందిపై మేం తప్పక చర్యలు తీసుకుంటాం. ఈ ఘటనలో పారదర్శకంగాఉండేందుకు సదరు పోలీస్ అధికారి బాడీక్యామ్ వీడియోను కూడా విడుదల చేశాం అని కౌంటీ షెరిఫ్ విభాగం వెల్లడించింది. కొన్ని కారణాల దృష్ట్యా ఘటనకు పాల్పడిన పోలీసు అధికారుల వివరాలను బయటపెట్టలేదు. అయితే వారిని ప్రస్తుతానికి ఫీల్డ్ విధుల నుంచి తప్పించి దర్యాప్తు జరుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. కాగా 2020లో మినియాపోలీస్ నగరంలో పోలీసుల కర్కశత్వానికి ఆఫ్రో, అమెరికన్ జార్జ్ ఫ్లాయిడ్ మరణించిన విషయం తెలిసిందే. కస్టడీలో ఉన్న అతడిపై ఓ పోలీసు దాడి చేసిన అతడి మెడను మోకాలితో అదిమిపట్టాడు. దీంతో ఊపిరాడక జార్జ్ మృతిచెందాడు. ఈ ఘటన అప్పట్లో సంచనం సృష్టించింది. ఫ్లాయిడ్ మరణానికి జాతి వివక్షే కారణమని పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి.


## తీస్ హజారి కోర్టులో న్యాయవాది కాల్పులు



**న్యూఢిల్లీ,జులై 5:** దేశరాజధానిలోని తీస్‌హజారి కోర్టు పశ్చిమ విభాగంలో న్యాయవాదులే కాల్పులకు తెగబడ్డారు. పార్కింగ్ ఛాంబర్లపరంగా చెలరేగిన వివాదం చివరకు కాల్పులకు దారితీసింది. ఈ సంఘటనతో న్యాయవాదులమధ్య రెండు చీలికలు ఏర్పడ్డాయి. మనిష్‌శర్మ అనే న్యాయవాది తనవద్ద ఉన్న పిస్టల్‌తో కాల్పులు జరిపినట్లు తేలింది. ఈ న్యాయవాది తీస్‌హజారి కోర్టులోని న్యాయవాదుల సంఘానికి సీనియర్ వైస్‌ప్రెసిడెంట్‌గా ఉన్నారు. తనతో ఉన్న కార్యదర్శి అతుల్‌శర్మతో తనకు కేటాయించిన ఛాంబర్, పార్కింగ్ అంశాలపై వివాదం చెలరేగి ఆతర్వాత కాల్పులకు దారితీసింది. బార్‌కౌన్సిల్ ఢిల్లీచైర్మన్ కెకె మనన్ ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు. సమగ్ర విచారణ జరుపుతామని, ఆయుధాలకు లైసెన్స్ ఉన్నదీ లేనిదీ కూడా విచారణచేస్తామని తెలిపారు. లైసెన్సులు ఉన్న ఆయుధాలే అయినా కూడా ఏ ఒక్క న్యాయవాది లేదా ఏ ఒక్కరు కూడా కోర్టు ప్రాంగణంలోనికి తుపాకులతో ప్రవేశించకూడదని నిబంధనలున్నాయన్నారు. అలాగే మనిష్‌శర్మ లైసెన్సును సస్పెండ్‌చేస్తున్నట్లు ఢిల్లీ బార్‌కౌన్సిల్ వెల్లడించింది. ఢిల్లీ జాయింట్ సిపి సెంట్రల్ రేంజ్ పర్మసిత్యా మాట్లాడుతూ అన్నికోణాల్లోను దర్యాప్తుచేస్తామని, ఎవ్వరినీ ఇప్పటివరకూ అదుపులోకి తీసుకోలేదని తెలిపారు. కోర్టు ఆవరణలోనికి ఆయుధాలు ఎలా వచ్చాయన్న అంశంపై ముందు ఆరాతీస్తున్నట్లు తెలిపారు. గతంలోజరిగిన సంఘటనల్లో కనీసం ఇద్దరు తీవ్రగాయాలపాలయ్యారు. వీరిలో ఒక మహిళ కూడా ఉంది. ఢిల్లీలోని సాకేత్ కోర్టులో ఈసంఘటన చోటుచేసుకుంది. ఢిల్లీపోలీస్, క్రైమ్‌బ్రాంచ్ ఇందుకు సంబంధించి కాల్పులు జరిపిన నిందితుడిని సాకేత్ కోర్టు ఆవరణలోనే అరెస్టుచేసారు. అయితే తీవ్రంగా గాయపడిన మహిళ అనేక మోసం చేసిన కేసులు ఉన్నాయని, కాల్పులుజరిపిన రాజేంద్రఝా సాకేత్‌కోర్టులో న్యాయవాది అనికాల్పులుజరిపిన సమయంలో న్యాయవాది యూనిఫాంలోనే ఉన్నాడని పోలీసులు

## జపొరిజియా అణువిద్యుత్ కేంద్రంలో పేలుళ్లకు రష్యా కుట్ర!

**కీవ్, జులై5:** ఐరోపాలోనే అతిపెద్ద అణువిద్యుత్ కేంద్రమైన జపొరిజియాలో పేలుళ్లను జరిపేందుకు రష్యా దళాలు ప్రయత్నిస్తున్నాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. అణు రియాక్టర్‌కు అత్యంత సమీపంలోనే పేలుడు పదార్థాలను అమర్చాయని వెల్లడించారు. నీపర్ నది ఒడ్డున ఉన్న ఈ నగరం ప్రస్తుతం రష్యా దళాల ఆధీనంలో ఉన్న విషయం తెలిసిందే. ఇక్కడి అణుకేంద్రంలో పేలుడు పదార్థాలను పోలిన వస్తువులను ప్లాంట్ పైకప్పునకు అమర్చినట్లు ఓ ఆంగ్లపత్రిక కథనాన్ని ఉటంకిస్తూ జెలెన్‌స్కీ పేర్కొన్నారు. వీటిని పవర్ యూనిట్లకు అత్యంత సమీపంలోనే అమర్చారన్నారు. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా తాను ఈ విషయం చెబుతున్నట్లు వెల్లడించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్‌తో భేటీ అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ ప్లాంట్‌కు పొంచి ఉన్న అతిపెద్ద ముప్పు రష్యానే అని జెలెన్‌స్కీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అణుకేంద్రం నుంచి రేడియేషన్‌ను లీక్ చేసే ముప్పు కూడా పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు ఉక్రెయిన్ సైన్యం కూడా ఇటువంటి ప్రకటనే చేసింది. అణుప్లాంట్‌లోని మూడు, నాలుగు రియాక్టర్ల లోని పైభాగంలో పేలుడు పదార్థాలు అమర్చినట్లు వెల్లడించింది. భవిష్యత్తు ఈ పరిణామాలను ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించింది. ఈ అణు రియాక్టర్లను వారే ధ్వంసం చేస్తారు.



## భారీగా అక్రమ బంగారం, విదేశీ సిగరెట్లు పట్టివేత

**శంషాబాద్ జులై5,ప్రభాతవార్త:**రాజీవ్‌గాంధీ అంతర్జాతీయవిమానాశ్రయంలో బుధ వారం కోటి 37లక్షల విలువైన రెండు కిలోల 279 గ్రాముల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు సీజ్‌చేశారు.ప్రయాణికుడు అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని గుర్తించిన కస్టమ్స్ అధికారులు దానిని స్వాధీనం చేసుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.నిందితులుచాకచాక్యంగా అండర్ వేర్‌లో బంగారం దాచి తరలిస్తున్నట్లు కస్టమ్స్ అధికారులు గుర్తించారు.మరో కేసులో విదేశీ సిగరెట్లను అక్రమంగా తరలిస్తున్న ముఠాను కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. ముగ్గురు నిందితులను అరెస్టుచేసి వారివద్ద లక్షకుపైగా విదేశీ సిగరెట్లు స్వాధీనం చేసుకున్నారు. కాంబోడియాకు చెందిన స్మగ్లర్లు విదేశీ సిగరేట్లను హైదరాబాద్‌కు తరలిస్తూ పట్టుబడ్డారు.



బిక్షగాడిని హత్య చేసిన నిందితుడికి జీవిత ఖైదు శిక్ష పడేలా చేసిన పోలీసులతో పాటు ఎపిపి ని సన్మానిస్తున్న కొత్వాల్ ఆనంద్

## నిందితుడికి జీవిత ఖైదు శిక్ష పడేలా చేసిన పోలీసులకు సన్మానం

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** నాంపల్లి, హబీబ్‌నగర్, బంజారాహిల్స్‌లలో నాలుగేళ్ల క్రితం రోడ్డుపై నిద్రపోతున్న ముగ్గురు బిక్షగాళ్లను తలపై బండరాయితో మోది దారుణంగా హత్య చేసిన కేసులో మహమ్మద్ ఖాదర్ (46) అనే వ్యక్తిని వెంటనే అరెస్టు చేయడంతో పాటు అతనికి కోర్టులో జీవిత ఖైదు శిక్ష పడే లా చేసిన అప్పటి నాంపల్లి ఇన్‌స్పెక్టర్ ఖలీల్ పాషా బంజారాహిల్స్, హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్లు నరేందర్, సైదాబాబులతో పాటు కానిస్టేబుళ్లు మహమ్మద్ హసీబ్ అహ్మద్, శివాజి, షేక్ ఖధీర్, గణేష్, సాయిప్రసాద్, భానుచందర్, నాలుగవ ఎంఎస్‌జె కోర్టులో అసిస్టెంట్‌పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీవాణిలను కొత్వాల్ ఆనంద్ బుధవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌రూంలో తన ఛాంబర్‌లో ఘనంగా సత్కరించారు. 2019 డిసెంబర్, జనవరి నెలల్లో ఈ మూడు హత్యలు జరిగాయి. ఈ హత్యలు అప్పట్లో సంచలనాలు రేపాయి. ఈ హత్యలను ఒకే వ్యక్తి చేయగా అతను సైకోగా తేలింది. చివరకు అతన్ని అరెస్టు చేసి కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేయగా దీనిని విచారించిన నాంపల్లి నాలుగవ ఎంఎస్‌జె కోర్టు ఐదురోజుల క్రితం నిందితుడికి జీవిత ఖైదు శిక్ష విధించింది. ఈ నేపథ్యంలో పోలీ సులతో పాటు ఎపిపిని కొత్వాల్ ఆనంద్ సన్మానించడంతో పాటు అందరిని అభినందించారు.

## బండి సంజయ్ మార్పు ఎందుకు?

### కెసిఆర్‌తో సౌమ్యంగా ఉండి సఖ్యత నెరపడానికా?

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, జులై 5 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్‌ను తప్పించి కిషన్‌రెడ్డిని అధ్యక్షుడిగా చేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ ప్రశ్నించారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి అధ్యక్షుడిగా నియమించి కెసిఆర్‌తో సౌమ్యంగా ఉండి సఖ్యత నెరవేర్చడానికా అంటూప్రశ్నించారు. డబ్బు వసూళ్ల కూడా బండి సంజయ్ మార్చడానికా అన్నారు. పుస్తులు అమ్మే నామినేషన్ వేసిన బండిసంజయ్ వందల కోట్లరూపాయల ప్రకటనలుఎలా ఇచ్చారని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు స్వయంగా ప్రశ్నించడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు.

ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో రూ.500 కోట్ల రూపాయలు వసూలు చేశారని వార్తలు వస్తున్నాయని, ఈ వసూళ్ల బిజెపి అధిష్టాంన కనుసన్నలలో జరిగాయా అన్నది తేలాలి అన్నారు. తెలంగాణలో బిజెపి వ్యవహారాలు నడిపంఇంచిన మోడి, అమిత్ షా, నడ్డాల వైఫల్యానికి బండి సం జయ్ మార్పు నిదర్శనం అన్నారు. బిజెపి ప్రచార బాధ్యుడిగా నియమించిన ఈటల రాజేందర్‌తో బిజెపికి ఒరిగేది ఏమీ లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇంకా పదిసార్లు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిని మార్చినా బిజెపి గాడిన పడేది లేదన్నారు.

## వృద్ధాప్య పెన్షన్లపై ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు అర్ధరహితం

### టిపిసిసి అధికార ప్రతినిధి సామ రాంమోహన్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 5 ప్రభాతవార్త:** వృద్దాప్య పెన్షన్లపై బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు అర్ధరహితం అని టిపిసిసి అధికార ప్రతినిధి సామ రాంమోహన్‌రెడ్డి మండిపడ్డారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రకటించిన రూ.4000 పెన్షన్ పథకం వృద్దులకు అంటే మహిళలకు, పురుషులకు వర్తిస్తుంది. కాంగ్రెస్ ప్రటించిన ఆసరా పెన్షన్ల పథకంలో వృద్దులకు, వితంతవులు, బీడి కార్మికులకు, ఒంటరి మహిళలకు, కల్లు గీత కార్మికులకు, చేనేత కార్మికులు, ఏయిడ్స్ బాధితులకు, డయాలసిస్ వ్యాధిగ్రస్తులు కూడా వర్తిస్తుందన్నారు.

మహిళలకు, పురుషులకు పెన్షన్లు ఇస్తామని ఈటల చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్రం ఇస్తున్న వృద్దాప్య పెన్షన్లు ఇప్పటి వరకు ఒక్కపైసా పెంచలేదన్నారు. కేంద్రం పెన్షన్లు పెంచకపోగా తగ్గించా రన్నారు. పెన్షన్లపై ఈటల రాజేందర్ ఏముఖం పెట్టుకుని మాట్లాడుతున్నారన్నారు. మోడి తొమ్మిది సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని చరిత్ర అన్నారు. తెలంగాణ ప్రజలు బిజెపి నాయకులు చెప్పే మాటలనునమ్మే పరిస్థితి లేదన్నారు. విభజన హామీలు అమలుచేయని చరిత్ర మోడీ సర్కారుది అన్నారు.

## నాంపల్లి నియోజకవర్గం బోగస్ ఓట్లపై ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, జులై 5 ప్రభాతవార్త:** హైదరాబాద్ జిల్లా పరిధిలోకి వచ్చే నాంపల్లి నియోజకవర్గంలో బోగస్ ఓట్లపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్‌కు కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. బుధవారం నాంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ ఫిరోజ్ ఖాన్, టిపిసిసి ఉపాధ్యక్షులు నిరంజన్,కాంగ్రెస్ ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్ బృందం వికాస్‌రాజ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. నాంపల్లి నియోజకవర్గంలో నమోదైన బోగస్ ఓట్లపై వెంటనే విచారణ చేసి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ నాంపల్లి నియోజకవర్గంలో దాదాపు లక్ష ఓట్లుబోగస్ ఉన్నాయన్నారు. ఇళ్లు లేకపోయినా ఓట్లు నాంపల్లిలో ఉన్నాయన్నారు. ఇళ్లు ఉన్న చోట దొంగ ఓట్లు ఉన్నాయన్నారు. దాదాపు 10వేల ఓట్లు మరణించిన వారివి ఉన్నా, ఇప్పటి వరకు ఆ ఓట్లను తొలగించలేదనానరు. ఎంఐఎం, బిఆర్ఎస్ పార్టీ నేతల ఒత్తిడితోనే బోగస్ ఓట్లు తొలగించడం లేదన్నారు. 35వేల ఓట్లకు అసలు నాంపల్లి నియోజకవర్గంలో ఇండ్లు లేవు అన్నారు. ఎంఐఎం పార్టీ ఎప్పుడు బోగస్ ఓట్లతోనే గెలుస్తుందన్నారు. ఎన్నికల సంగం స్వతంత్ర్యంగా వ్యవహరించాలన్నారు.

## నరేంద్ర మోడీ బిసిలకు ఇప్పటి వరకు ఏం చేయలేదు

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, జులై 5 ప్రభాతవార్త:** ప్రధానిమోడడి బిసిలకు ఇప్పటి వరకు ఏం చేయలేదని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు పేర్కొన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ఇందిరాగాంధీ పేదలకు ఇచ్చిన భూములను బిఆర్ఎస్ ప్రభుత్వం లాక్కుంటుందన్నాఉ. బిసి జనగణన చేపడామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హామి ఇచ్చారన్నారు. కెసిఆర్ విఆర్ఓ వ్యవస్థను రద్దు చేసి తహాశీల్దార్‌కు పని లేకుండా చేశారన్నారు.

వచ్చే ఎన్నికలలో బిసిలకు ప్రాధాన్యత ఇస్తామని రాహుల్‌గాంధీ హామి ఇచ్చారన్నారు. ప్రతి పార్లమెంటులో బిసిలకుమూడు సీట్లు కేటాయించాలన్నారు. ధరణి పోర్టల్ ద్వారా రైతులకు ప్రభుత్వం అన్యాయం జరుగుతుందని, త్వరలో బిసి గర్జన సభ నిర్వహిస్తామన్నారు. కాంగ్రెస్ బిసి గర్జనకు కర్ణాటక సిఎం సిద్దరామయ్యను ఆహ్వానిస్తామన్నారు. తెలంగాణలో బిసి పని ఖతం అన్నారు.

# శివార్లలో ప్రమాదఘంటికలు మోగిస్తున్న వరుస రోడ్డు ప్రమాదాలు

## మితిమీరిన వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తో పలువురు దుర్మరణం

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** నగర శివార్లలో జరుగుతున్న వరుస రోడ్డు ప్రమాదాలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. మంగళవారం నాడు బండ్లగూడ జాగీర్, ఇబ్రహీం పట్నం ప్రాంతంలో జరిగిన రెండు రోడ్డు ప్రమాదాలలో ఐదుగురు మరణించారు. ఇందులో బండ్లగూడ జాగీర్‌లో తల్లీ, కూతుళ్లు, ఇబ్రహీం పట్నం లో ముగ్గురు ఇంజనీరింగ్ విద్యార్థులు వున్నారు. ఈ రెండు ఘటనల్లో వాహనాల డ్రైవర్ల నిర్లక్ష్యం, మితిమీరిన వేగం తో వాహనాలు నడపడం కారణంగా తేలింది. ఈ రెండు ఘటనలే కాదు శివార్లలో ఇటీవల వరుసగా జరిగిన అనేక ఘటనల్లోనూ వాహనాల డ్రైవర్ల రాష్ డ్రైవింగ్ కారణమవుతున్నాయి. ఒక్క బండ్లగూడ జాగీర్, ఇబ్రహీంపట్నం ఘటలే కాదు శివార్లలోని అవుటర్ రింగు రోడ్డు సహా అన్ని రహదారులపై జరుగుతున్న ప్రమాదాలలో 90 శాతం ఈ తరహాలోనే వుంటున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా గత ఏడాది జరిగిన ప్రమాదాలలో 44 శాతం శివార్లలోనే జరగడం గమనార్హం.శివార్లలో రహదారుల వైశాల్యం, విస్తరణ పెరిగిన తరువాత రోడ్డు ప్రమాదాల సంఖ్య కూడా పెరిగిపోవడం అనేక కుటుంబాల్లో విషాదాన్ని నింపుతోంది. ఇతర ప్రాం తాల విషయం ఎలావున్నా నగర శివార్లలో ఇటీవల అనేక రహదారులు గతంతో పోలిస్తే భారీగా అభివృద్ధి చెందాయి. ముఖ్యంగా అవుటర్ రింగ్ రోడ్డు, దాని పక్కనే గల సర్వీస్ రోడ్డు, వీటి పక్కనే గల బస్తీల రహదారులు గతంతో పోలిస్తే బాగా అభివృద్ధి చెందాయని చెప్పాలి. శివార్లలోని అన్ని ప్రాంతాలు బల్దియా లేదా సొంత మున్సిపాలిటీగా వుండడం, ఆయా ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందడంతో పన్నులు దండిగా వస్తుండడం వల్ల రహదారులతో పాటు ఇతర అభివృద్ధి పనులు కూడా



వేగంగా సాగుతున్నాయి. ముఖ్యంగా అవుటర్ రింగ్ రోడ్డు ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలకు వారధిగా మారడంతో నిత్యం ఈ మార్గం దీనికి ఆనుకుని వున్న సర్వీస్ రో డ్డు, వీటి పక్కనే వున్న బస్తీల రోడ్లు వాహనాల రాకపోకలతో క్రిక్కిరిసి పోతోంది. ఇదే సమయంలో శివార్లలో అనేక విద్యా సంస్థలు, ఐటి కంపెనీలు, వ్యాపార సంస్థలు రావడంతో ఇక్కడకు రాకపోకలు సాగించే వారితో వాహనాల సంఖ్య మరింత పెరిగింది. ఇంతవరకు బాగానే వున్నా వాహనాలను నడిపే డ్రైవర్లలో చాలామందికి డ్రైవి ంగ్‌పై పూర్తిస్థాయిలో అవగాహన లేక పోవడం, వాహనాలపై నియంత్రణ కరువవడం, ఎంతసేపు వేగంగా వెళ్లాలనే ఆతృతతో నిర్లక్ష్యంగా మితిమీరిన వేగంతో వాహనాలను

నడుపుతుండడం, రహదారులపై ఆగివున్న వాహ నాలను గమనించక పోవడం, ఓవర్ టేకింగ్ సమయంలో సరిగ్గా వ్యవహరించక పోవడంతో ప్రమాదాల సంఖ్య పెరిగి పోతోంది. ఈ క్రమంలోనే మృతుల సంఖ్య కూడా భారీగా వుంటోంది. మంగళవారం ఉదయం బండ్లగూడ జాగీర్ వద్ద వేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కన మార్నింగ్ వాక్ కోసం వెళుతున్న తల్లీ, కూతుళ్లపై దూసుకుపోవడంతో వారిద్దరు ఘటనా స్థలంలోనే మరణించారు. ఈ ఘటనలో మరో ముగ్గురు కూడా గాయపడ్డారు. ఇందులో ఒకరి పరిస్థితి తీవ్రంగా వుంది. ఈ ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ బద్రుద్దీన్‌కు లైసెన్స్ లేదు. కానీ ట్రావెల్ సంస్థ యజమాని ఇతనికి కారును ఇచ్చేశాడు. తన బర్త్ డే కోసం సదరు యువకుడు వేగంగా కారులో వస్తూ మలుపువద్ద వాహనంపై నియంత్రణ కోల్పోవడంతో మొదట తల్లీ, కూతుళ్లను ఆ త రువాత మరో ముగ్గురిని ఢీకొన్నాడు. ప్రమాదం సమయంలో కారులో ఇతనితో పాటు మరికొందరున్నా అందరు పారిపోయారు. అయితే కారు డ్రైవర్‌ను పోలీసుల అరె స్టు చేశారు. కేవలం ఒక యువకుడు నిర్లక్ష్యంతో అతి వేగంతో వాహనం నడపడం వల్ల ఈ ఘటన జరిగినట్లుగా తేలింది. ఇక శివార్లలోనే ఇబ్రహీంపట్నంలో మంగళవా రం సాయంత్రం ఓ ఇంజనీరింగ్ కాలేజిలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు మోటార్‌సైకిల్‌పై వస్తుండగా ఎదురుగా వస్తున్న కారు వేగంగా వచ్చి ఢీ కొంది. ఈ ఘటన లో మోటార్ సైకిల్‌పై వున్న ముగ్గురు విద్యార్థులు అక్కడికక్కడే మరణించారు. ఈ ఘటనకు కూడా కారు డ్రైవర్ నిర్లక్ష్యం వున్నట్లు తేలింది. ఈ ఘటనలకు ముందు గ త మే నెలలో 12 మంది విద్యార్థులు ఒకే కారులో నార్సింగి పరిధిలో వేగంగా వెళుతూఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేసే క్రమంలో రోడ్డు పక్కన ఆగివున్న లారీని బల ంగా ఢీకొనగా ఐదుగురు విద్యార్థులు మరణించారు. ఇందులో ఇద్దరు అక్కా చెల్లెళ్లు వున్నారు. ఈ ఘటనకు కారును నడిపిన యువకుడి అతివేగం కారణం కాగా ఆరు గురు మాత్రమే ప్రయాణించే వీలున్న కారులో 12 మంది ప్రయాణించడం విశేషం. ఇంతకు ముందు శంషాబాద్‌లో ఇటువంటి ఘటనలు అనేకం జరిగాయి. బెంగుళూరు జాతీయ రహదారిపై వున్న శంషాబాద్ వద్ద రోడ్డు పక్కన భారీ వాహనాలు ఆగడం సాధరణంగా జరిగేదే. అయితే కార్లలో వచ్చే వారు ఈ విషయాన్ని గమనిం చకుండా వెళుతూ వాటిని ఢీకొంటూ మృత్యువాత పడుతున్నారు.

## ఆరోగ్యం సహకరించడం లేదు..రిటైర్మెంట్‌కు అవకాశం కల్పించండి

### ట్రాన్స్‌కో జెన్‌కో సిఎండీ ప్రభాకర్‌రావు

### కాదు మీరే ఉండాలన్న ఉద్యోగులు

**హైదరాబాద్,జులై 5,ప్రభాతవార్త:** తనకు ఆరోగ్యం కూడా సహకరించడం లేదని ..సాధ్యమైనంత త్వరలో పదవీవిరమణకు అవకాశం కల్పించాలని సిఎండీ ప్రభాకర్‌రావు అన్నారు. ఈమేరకు బుధవారం తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జిటిఎస్ కాలనీలోని జెన్‌కో ఆడిటోరియంలో జరిగిన విద్యుత్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి జగదీశ్వర్‌రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా సిఎండీ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ తాను పదవీవిరమణ చేయాలని అనుకుంటున్నానని ..ఈవిషయాన్ని సిఎం కెసిఆర్‌కు, విద్యుత్‌శాఖ మంత్రికి విన్నవించే సాహసం చేయలేకపోతున్నానన్నారు. ఇది ఆత్మీయ సమ్మేళనం కనుక నా ఆత్మీయుల మధ్యే ఈవిషయం బయటకు చెబుతున్నారన్నారు. సాధ్యమైనంత త్వరలో తనకు రిటైర్మెంట్ తీసుకునే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్నికోరారు. అంతకుముందు మంత్రి జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్నిరంగాల్లో సాధించిన విజయాలు ప్రజలకు విద్యుత్ ఉద్యోగులు తెలియజెప్పాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలతో కరెంట్ కోతలకంటే ఇప్పటి తరానికి తెలియని పరిస్థితి ఏర్పాడ్డాయన్నారు. తలసరి విద్యుత్ వినియోగంలో నెంబర్‌వన్‌గా నిలిచిన తెలంగాణ రాష్ట్రం మొట్టమొదటి విజయం విద్యుత్‌రంగానిదే నన్నారు.మహారాష్ట్రలోని షోలాపూర్ వెళ్ళినప్పుడు అక్కడి ప్రజలు కరెంట్‌లేక చెరుకుతోటలు ఎండిపోతున్నాయని ఆరు రోజులకు ఒకసారి మంచినీళ్లు వస్తున్నాయని చెప్పారన్నారు. ఇలాంటి పరిస్థితులే పదేళ్లక్రితం తెలంగాణలో ఉన్నాయని 2014కు ముందు తెలంగాణలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తరప్రదేశ్‌తోపాటు పలు రాష్ట్రాల్లో అలాంటి



సిఎండీ ప్రభాకర్‌రావును సన్మానిస్తున్న మంత్రి జగదీశ్వర్‌రెడ్డి,జేపీసీ ప్రతినిధులు

పరిస్థితులున్నాయన్నారు. ఈసందర్భంగా జేఏసీ కన్వీనర్ రత్నాకర్‌రావు సిఎండీ ప్రభాకర్‌రావు రిటైర్మెంట్ ఆలోచన విరమించుకోవాలని కోరగా ..మంత్రితోపాటు ఉద్యోగులు సైతం నిర్ణయం వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈసందర్భంగా మంత్రి జగదీశ్వర్రెడ్డి, సిఎండీ ప్రభాకర్‌రావు, టిఎస్ ఎస్ఎస్‌పిడిసిఎల్ సిఎండీ రఘుమారెడ్డి, ఎన్పీడిసిఎల్ సిఎండీ గోపాల రావును ఘనంగాసన్మానించారు. ఈకార్యక్రమంలో జేఏసీ చైర్మన్‌సాయి బాబు, రత్నాకర్‌రావు,శ్యామనోహార్,సదానందం, ఈశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

**రివర్షన్ పొందిన ఇంజనీర్లకు న్యాయం చేయాలని మంత్రికి వినతి:** విద్యుత్ సంస్థలో రివర్షన్ పొందిన 166మంది ఇంజనీర్లకు న్యాయం చేయాలంటూ రివర్షన్ పొందిన ఉద్యోగులు మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. విద్యుత్ ఉద్యోగులు మనోవేదనను అర్థం చేసుకుని సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.

## తెలంగాణకు ప్రవాసులు చేయూతనివ్వాలి

### రాష్ట్ర మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి,జులై5,ప్రభాతవార్త:** తెలంగాణకు ప్రవాసులు చేయూతనివ్వాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. అమెరికా దేశంలోని ఫ్లోరిడా రాష్ట్రం టంపాలో బీఆర్ఎస్ యుఎస్ఎ కన్వీనర్ చందు తాళ్ల అధ్యక్షతన నిర్వహించిన ప్రవాస తెలంగాణ వాసుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మంత్రి నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ 9 ఏళ్లలో తెలంగాణ స్వరూపం మారిపోయిందని, హైదరాబాద్ పేరు అంతర్జాతీయంగా మరింత ఆదరణ చూరగొం టున్నదని, ప్రపంచ ప్రసిద్ధి చెందిన పారిశ్రామిక దిగ్గజాలు పెట్టుబడులతో తెలంగాణకు వరుస కడుతున్నారని మంత్రి తెలిపారు.విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి కల్పన రంగాలలో తెలంగాణ వేగంగా విస్తరిస్తున్నదని, తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనతో ముందడుగు వేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. రైతుబీమా, రైతుబంధు, అందుబాటులో విత్తనాలు, వ్యవసాయానికి 24 గంటల కరెంటుతో తెలంగాణ సాగు దశ మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ రంగాలలో ఇస్తున్న అవార్డులే దీనికి నిదర్శనమని అన్నారు. ఎదుగుతున్న తెలంగాణకు మట్టి బిడ్డల సహకారం కావాలని, అంతకుముందు హిందూ టెంపుల్ ఆఫ్ ఫ్లోరిడాలో మంత్రికి వేద పండితులు ఆశీస్సు లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, టోని జాను, మోహిత్ కర్పూరం, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఫ్లోరియా అధ్యక్షులు అనిల్ బందారం, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి కంచర్ల, తెలుగు అసోసియేషన్ ఆఫ్ ఫ్లోరిడా అధ్యక్షురాలు మహతి రెడ్డి, నాట్స్ చైర్మన్ శ్రీనివాస్ గుత్తికొండ, భానుప్రసాద్ ధూళిపాల, శేఖరం కొత్త, హిందూ టెంపుల్ ఆఫ్ ఫ్లోరిడా అధ్యక్షులు సాయి వర్మ, సీతారం రెడ్డి భవనం, శ్రీకాంత్ జలగం, అశోక్ వర్ధనం, నరేందర్ మెతుకు , సుధాకర్, సత్య, ఉదయ్, వెంకట్ ఎంకా,



ప్రవాస తెలంగాణ వాసుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి నిరంజన్ రెడ్డి

నాగరాజు రెడ్డి, నల్లా, అరవింద్ తక్కళ్లపల్లి, రజనీకాంత్ కొసనం తదితరులు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ అడ్వైజరీ కమిటీ చైర్మన్‌గా నీరజ

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** ఆయిల్ పామ్ రిసెర్చ్ అడ్వైజరీ కమిటీ చైర్మన్‌గా డాక్టర్ బి నీరజ ఎంపికయ్యారు. ఈ మేరకు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి హార్టికల్చర్ విజ్ఞాన విభాగం బుధారం వీటికి సంబంధించిన ఉత్తర్వులను విడుదల చేసింది. మూడేళ్ల పాటు వీరు అడ్వైజరీ కమిటీ చైర్మన్‌గా కొనసాగనున్నారు. భవిష్యత్‌లో దేశంలో ఆయిల్ పామ్ పంట పరిశోధనకు సంబంధించిన సలహాలు, సూచనలు నీరజ ఆధ్వ ర్యంలో జరగనున్నాయి. నీరజ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్‌గా వ్యవహరిస్తున్నారు.

## భరద్వాజ రచనలను తలుచుకుంటే ప్రపంచాన్ని చదివినట్టే

### వ్యధాభరిత జీవితం వృధాకారాదన్న సృజనశీలి

### ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జులై 5 ప్రభాతవార్త :** జ్ఞానపీఠ పురస్కార స్వీకర్త డా. రావూరి భరద్వాజ రచనలను తలచుకోవడమంటే ప్రపంచాన్ని చదివినట్లేనని, ఆయన మేథస్సు, ఆలోచనలు, జీవనవిధానం దృష్ట్యా ఆయనొక ఋషితుల్యుడు, ఆయన కంఠం అమృతతుల్యం, స్వరం భాస్వరంలా భాసిల్లిందని, మొత్తంగా భరద్వాజ తెలుగుజాతి రవీంద్రుడని అభివర్ణించిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి వ్యధాభరిత జీవితం వృధాకారాదన్న సూక్తిని దృష్టిలో పెట్టుకొని తన విషాదభరిత జీవితానికి వెలుగులు పూయించి తన కలాన్ని కన్నీళ్లలోముంచి కావ్యాలను వ్రాసారని, తన జీవితం గురించి ఎంత ఆలోచించినా, వ్యధచెందినా తనకుతానుగా తేరుకొని తక్కినవాళ్లకు స్ఫూర్తిని నింపారని, జీవితమంతా రచనల కోసమే కాకుండా కలంతో రచనలు చేశాడు.

గళంతో ఆకాశవాణిలో గొప్పనైనటువంటి సేవలందిం చారని, అంచెలంచెలుగా సారస్వతమూర్తిగా ఎదిగి 189 పుస్తకాలను రచించిన గొప్ప సృజనశీలి రావూరి భరద్వాజ అని కొనియాడుతూ ఆయన 7వ తరగతికిమించి ఎక్కువగా చదువుకోపోయినా చదువుకి తెలివికి విజ్ఞానానికి పెద్ద తేడా సంబంధంలేదని కష్టపడి అందులో ఆనందాన్ని పొందుతూ జ్ఞానపీఠ పురస్కార స్వీకర్తగా ఎదగడం గొప్ప విశేషమని, ప్రతీఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆ మహానుభావుడి జయంతి సందర్భంగా ఆ దంపతులను తలచుకొంటూ స్మారక సాహితీ పురస్కారం డా. ఒలేటి పార్వతీశంకు; స్మారక సాహితీ సేవాపురస్కారం పరిమళా సోమేశ్వరకు అందజేయడం అభినందనీ యమని గుదిబండి వెంకటరెడ్డిని సాహితీసేవను హర్షించారు. జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్



రావూరి పురస్కార స్వీకర్తలతో రమణాచారి, వెంకటరెడ్డి, నరసింహారావు, కోటేశ్వరరావు తదితర అతిథులు

ఆధ్వర్యంలో బుధవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు చైర్మన్ డా. కె.వి.రమణాచారి క్యాంపు కార్యాల యంలో ప్రఖ్యాత జ్ఞానపీఠ పురస్కార స్వీకర్త డా. రావూరి భరద్వాజ జయంతిని పుర స్కరించుకొని అలపర్తి రామకృష్ణ సభాధ్యక్షతన జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి డా. కె.వి.రమణాచారి ఆత్మీయ అతిథులు కళావిపంచి అధ్యక్షుడు బొప్పన నరసింహారావు (బుజ్జి), డా. రావూరి భరద్వాజ-రావూరి కాంతమ్మ ట్రస్ట్ రావూరి వెంకట కోటేశ్వరరావు, జివిఆర్ చైర్మన్ గుదిబండి వెంకటరెడ్డి, రావూరి సాయిసుమంత్ తదితరులతో కలిసి డా. ఒలేటి పార్వతీ శంను ఘనంగా సత్కరించి డా. రావూరి భరద్వాజ స్మారక సాహితీ పురస్కారం, 10వేల రూపాయల నగదుబహుమతి, పరిమళా సోమేశ్వరను ఘనంగా సత్క రించి రావూరి కాంతమ్మ స్మారక సాహితీ సేవాపుర స్కారం, 5వేల రూపాయల నగదు బహుమతిని ప్రదానం చేసి ఎంతగానో అభినందించారు. అనంతరం పురస్కార స్వీకర్తలు డా. రావూరి భరద్వాజను స్మరించుకొంటూ తమ స్పందనను తెలియజేశారు.

## ఐదవ షెడ్యూల్‌లోకి ములుగు జిల్లాలోని 23 గ్రామాలు:హైకోర్టు

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త :** ఆదివాసీ గ్రామాలను ఐదవ షెడ్యూల్ పరిధిలోకి వస్తాయని హైకోర్టు కీలక తీర్పునిచ్చింది. దీంతో ఆదివాసీల 75 ఏళ్ళ పాటు నిర్వహించిన పోరాటానికి ఫలితం దక్కినట్లయింది. రాష్ట్రంలోని ములుగు జిల్లా మంగపేట్ మండలంలోని 23 గ్రామాలు రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ పరిధిలోకి వస్తాయని ధర్మాసనం స్పష్టం చేసింది. చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ బుధవారం దీనిపై తీర్పునిచ్చారు. ఆదివాసీల పోరాటానికి అనుకూలం హైకోర్టు ధర్మాసనం తీర్పును వెలువరించింది.రాజ్యాంగ పరిధిలోని ఐదవ షెడ్యూల్ పరిధిలోకి మంగపేట్ మండలంలోని 23గ్రామాలురావని ఆదివాసీయేతర రాజకీయ నేతలు హైకోర్టును ఆశ్రయించగా ఆదివాసీలకు అనుకూలంగా తీర్పు వచ్చింది.

## నిబంధనలు అతిక్రమించిన.. 8 బ్యాంకులకు రిజర్వ్ బ్యాంక్ షాక్

### మహేశ్ కోపరేటివ్ బ్యాంక్‌కు రూ.65 లక్షల పెనాల్టీ

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** రిజర్వ్ బ్యాంక్ దేశంలోని 8 బ్యాంకులకు ఒకేసారి భారీ షాక్ ఇచ్చింది. నిబంధనలు అతిక్రమించినట్లు గుర్తించి వాటికి భారీగా పెనాల్టీలు వేసింది. ఈ జాబితాలో తెలుగు రాష్ట్రాలకు సేవలు అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ మహేశ్ కోపరేటివ్ బ్యాంక్‌తో పాటు, టెక్స్‌టైల్స్ ట్రేడర్స్ కోపరేటివ్ బ్యాంక్, ఉజ్జైన్ నాగరిక్ సహకారి బ్యాంక్, పానిహాటి కోపరేటివ్ బ్యాంక్, బెర్హంపూర్ కోపరేటివ్ బ్యాంక్, సోలాపూర్ సిద్దేశ్వర కోపరేటివ్ బ్యాంక్, ఉత్తరప్రదేశ్ కోపరేటివ్ బ్యాంక్, ఉత్తరపర కోపరేటివ్ బ్యాంక్ ఉన్నాయి. సైబర్ సెక్యూరిటీ నిబంధనలను అతిక్రమించినందుకు గాను ఆంధ్రప్రదేశ్ మహేశ్ కోపరేటివ్ బ్యాంక్‌కు 65 లక్షల రూపాయల మేర పెనాల్టీ విధించింది. 2022 జనవరి నెలలో హ్యాకర్లు బ్యాంక్ నుండి 12.48 కోట్ల రూపాయలను కొట్టేసిన విషయం తెలిసిందే. బ్యాంకు తప్పిదం వల్లే ఈ దోపిడీ జరిగినట్లు సైబర్ సెక్యూరిటీ పోలీసులు గుర్తించారు. దీంతో బ్యాంకుపై భారీ పెనాల్టీ వేసింది. అలాగే డిపాజిట్లపై వడ్డీ రేటు నిబంధనలను ఉల్లంఘించినందున టెక్స్‌టైల్ ట్రేడర్స్ కోపరేటివ్ బ్యాంక్‌కు 4.5 లక్ష రూపాయలు, ఉత్తరపర కోపరేటివ్ బ్యాంక్‌కు 2.5 లక్షల రూపాయలు, కెవైసీ నిబంధనలు అతిక్రమణ నేపధ్యంలో సోలాపూర్ సిద్దేశ్వర్ సహకారి బ్యాంకుకు 1.5 లక్షల రూపాయలు, బెర్హంపూర్ కోపరేటివ్ అర్బన్ బ్యాంకుకు 1లక్ష రూపాయలు, యూసీబీలు, కేవైసీ సంబంధిత నిబంధనలను అతిక్రమించినందున పనిహాటి కోపరేటివ్ బ్యాంకుకు 2.5 లక్షల రూపాయలు, ఉత్తరప్రదేశ్ కోపరేటివ్ బ్యాంక్‌కు 26 లక్షల రూపాయలు జరిమానాను విధించింది.

## మేడారం జాతరకు రూ.75 కోట్లతో ప్రతిపాదనలు

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించనున్న మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర నిర్వహణకు 75 కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందాయి. గత ఏడాది కూడా మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం 75 కోట్ల రూపాయలను కేటాయించింది. అలాగే వచ్చే జాతరకు సంబంధించి మేడారంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు, మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఈ మొత్తం అవసరమని జిల్లా యంత్రాంగం ప్రతిపాదించింది. భక్తులకు తాగు నీరు, పారిశుధ్య కార్యక్రమాల నిమిత్తం అత్యధికంగా 14.74 కోట్ల రూపాయలు, శాంతి భద్రతల పరిరక్షణ, భద్రతా ఏర్పాట్లను మెరుగుపరచేందుకు 10.50 కోట్ల రూపాయలు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగానికి 8.28 కోట్ల రూపాయలు, జిల్లా పంచాయితీ అధికారి 7.85 కోట్ల రూపాయలు, నీటి పారుదల శాఖ 6.11 కోట్ల రూపాయలు, రెవెన్యూ 5.25 కోట్ల రూపాయలు పంచాయితీరాజ్ శాఖ 4.35 కోట్ల రూపాయలు, విద్యుత్ శాఖ నుండి 4 కోట్ల రూపాయలు, రోడ్లు, భవనాల వాఖ నుండి 2.80 కోట్ల రూపాయలు, ఆర్టీసీ 2.25 కోట్ల రూపాయలు, రెవెన్యూ శాఖ 1.50 కోట్ల రూపాయలు, వైద్య, ఆరోగ్య శాఖ 1 కోటి రూపాయలు, సమాచార, పౌరసంబంధాల శాఖ 50లక్షల రూపాయలు, పర్యాటకశాఖ 50 లక్షల రూపాయలు, పశు సంవర్ధక శాఖ 30లక్షల రూపాయలు, మత్స్య శాఖ 24 లక్షల రూపాయలు, ఐసిడిఎస్ 23 లక్షల రూపాయలు, అగ్నిమాపక శాఖ 20 లక్షల రూపాయలు, అటవీశాఖ 20 లక్షల రూపాయలు, ఎక్సైజ్ శాఖ 20 లక్షల రూపాయలను ప్రతిపాదించాయి.

## సమాచార చట్టం కమిషనర్ల నియామకంపై హైకోర్టు అసంతృప్తి

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:**సమాచార కమిషనర్ల నియామకాల్లో జరుగుతున్న జాప్యంపై హైకోర్టు ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. సమాచార హక్కు చట్టం కమిషన్, హ్యూమన్ రైట్స్ కమిషన్ వంటివాటిని ఖాళీగా ఎందుకు పెడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుపట్టింది. ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ దాఖలు చేసిన పిల్‌పై బుధవారం హైకోర్టు విచారణను చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ ప్రసాద్ సమాచార హక్కు చట్టం కమిషనర్ల నియామకానికి సంబంధించి నోటిఫికేషన్ జారీ చేశామని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఈ నోటిఫికేషన్‌కు అగస్టు 4వ తేదీ వరకూ గడువు ఉందని తెలిపారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ ఆర్టీఐ, హెచ్‌ఆర్సీ తదితర వాటికి సంబంధించిన నియామకాల విషయంలో జాప్యం సరికాదని వ్యాఖ్యానించింది. సమాచార కమిషనర్లు లేని పరిస్థితి తలెత్తవద్దని స్పష్టం చేసింది. ఈ నియామకంపై విచారణను అగస్టు 23కు వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు పేర్కొంది.

## సిఆర్పీఎఫ్ భూమిలో నివాసితులకు అంతరాయం కలిగించొద్దు: హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై5:** మియాపూర్ సీఆర్పీఎఫ్‌కు కేటాయించిన భూమిలో నివాసితులకు అంతరాయం కలిగించొద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. మియాపూర్‌లో 40 ఎకరాల భూమిని ప్రభుత్వం ఇటీవల సిఆర్పీఎఫ్‌కు కేటాయించింది. ఈ నేపథ్యంలో ఈ భూమిలో 40 ఏళ్లుగా నివసిస్తున్న పేదలను ఖాళీ చేయించవద్దని పిల్ దాఖలైంది. వాదనలు విన్న ధర్మాసనం ఆగస్టు 23లోగా కౌంటర్లు దాఖలు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. అప్పటి దాకా నివాసితులకు అంతరాయం కలిగించొద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# విత్తులకు భారీ డిమాండ్

### నకిలీ, నాసిరకం విక్రయాలు
### 30 శాతం దాటని మొలకలు
### ఆందోళనలో అన్నదాతలు

**హైదరాబాద్,జులై5,ప్రభాతవార్త:** ప్రస్తుత వానా కాలం సీజనులో తెలంగాణలో అడపాదడపా వర్షాలు కురుస్తుండటంతో రైతాంగం సాగు పనుల్లో నిమగ్నమయ్యారు. దీంతో వివిధ పంటలకు సంబంధించి విత్తనాలకు డిమాండ్ పెరిగింది. దీంతో నకిలీ విత్తనాలు జోరుగా విక్రయాలు జరుగుతున్నాయి. యధేచ్ఛగా పత్తి, మిరప, వరి తదితర నకిలీ, నాసిరకం, నిషేధిత విత్తనాలను రైతాంగానికి అంటగడుతూ కొందరు అక్రమార్జనకు పాల్పడుతున్నారు. కర్నాటకలోని రాయచూర్, బీదర్, మహారాష్ట్రలోని నాందేడ్, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, గుంటూరు తదితర ప్రాంతాల నుండి తెలంగాణకు తీసుకొచ్చి రైతులకు అంటగడుతున్నారు. సీజను ప్రారంభంలోనే నకిలీ విత్తనాలు రంగ ప్రవేశం చేయడంతో వాటి. కొనుగోలు చేసిన రైతులు భారీగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రాష్ట్రంలోని వరంగల్, సిద్దిపేట్, ఖమ్మం, సూర్యాపేట్, మంచిర్యాల, పెద్దపల్లి, ములుగు, ఆదిలాబాద్, కరీంనగర్, పెద్దపల్లి తదితర జిల్లాల్లో ఏజెంట్లను నియమించుకుని నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లు సమాచారం. కొందరు అక్రమార్కులు ముందుగానే నకిలీ విత్తనాలను మార్చి, ఏప్రిల్ నెలలలోనే గ్రామాల్లోకి చేర్చి వాటిని రైతులకు అంటగట్టి నట్లు పలువురు చెబుతున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా గుర్తింపు ఉన్న కంపెనీ పత్తి విత్తనాల ప్యాకెట్లలో కలిపి విక్రయిస్తున్నారు. కొన్ని చోట్ల లూజుగా దొరికే పత్తి విత్తనాలను కిలో 2 వేల రూపాయల నుండి 2,400 రూపాయల వరకూ పలువురు రైతులు కొనుగోలు చేశారు. కొన్ని చోట్ల విత్తనం 90 శాతం మొలకలు రాగా, మరికొన్ని చోట్ల 10 నుండి 25 శాతం మాత్రమే మొలకలు వచ్చినట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విత్తనం నాటిన వారం రోజుల్లో మొలకలు రావాల్సి ఉండగా రోజుల తరబడి అయినా ఫలితం మాత్రం కనిపించ లేదు. నేలలో తేమ శాతం ఎక్కువగానే ఉండి విత్తనం నాటి 15 నుండి 20 రోజులు గడచినా మొలకలు రాలేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విధంగా వరంగల్ జిల్లాకు చెందిన ఒక రైతు 20 ఎకరాల్లో వేసేందుకు ఈ విత్తనాలను 50 వేల రూపాయలకు కొనుగోలు చేసినట్లు చెబుతున్నారు. దుక్కి దున్ని విత్తనాలు నాటగా 10 నుండి 20 శాతం మాత్రమే మొలకలు రావడంతో 80 వేల రూపాయలకు పైగా నష్టపోయారు. ఇదే విదంగా ములుగు జిల్లాలో యూఎస్-341 రకం మిరప విత్తనాలు అమ్మినట్లు తెలిసింది. హైదరాబాద్ జిల్లాలోని వనస్థలిపురంలో గత ఏడాది నకిలీ విత్తనాల కేసులో ఉన్న ఒక వ్యక్తి ఈ సీజనులో కూడా నాసి రకం విత్తనాలు ఇతర ప్రాంతాల్లో రైతులకు అంటగట్టినట్లు చెబుతున్నారు. ఈ విధంగా పలు జిల్లాల్లో నకిలీ విత్తనాల విక్రయాలు అమ్మకాలు సాగుతున్నట్లు తెలుస్తోంది.

# రాహుల్‌ది అర్థంలేని ఆరోపణ

### కాళేశ్వరానికి ఖర్చు పెట్టింది రూ.80 వేల కోట్లయితే
### లక్ష కోట్ల అవినీతి అని ఎలా అనగలరు?
### కాంగ్రెస్ హయాంలో ఒక్క చెరువు అయినా
### బాగు చేశారా?: మంత్రి హరీష్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతీ జరిగిందని ఇటీవల ఖమ్మంలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ అనుచిత వ్యాఖ్యాలు చేయడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని పత్తిమార్కెట్ యార్డులో బుధవారం ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ తెలంగాణ అయిల్‌ఫెడ్ జిల్లా అధ్వర్యంలో 1001 మంది రైతులకు స్ప్రింక్లర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుకు ఖర్చుపెట్టింది..రూ.80 వేల కోట్లు అయితే రాహుల్‌గాంధీ అవగాహన లేకుండా లక్ష కోట్ల అవినీతి జరిగిందని మాట్లాడం సరికాదన్నారు. కాంగ్రెస్ పాలనలో 7 గంటలు కూడా కరెంటు ఇవ్వలేదని అనాడు కెసిఆర్ లాంటి నాయకుడు లేడు కాబట్టి ఇవ్వలేదని..నేడు కెసిఆర్ వచ్చాడు కాబట్టే 24 గంటలు కరెంటు ఇస్తున్నారని తెలిపారు. పక్కా రాష్ట్రమైన మహారాష్ట్రంలో 6 గంటలు కూడా విద్యుత్ ఇవ్వడం లేదన్నారు. 9 యేండ్లలో రూ.60 వేల కోట్లు ఉచిత కరెంటు సరఫరా కోసం ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. కాంగ్రెస్ హయాంలో ఒక్క చెరువు అయిన బాగు చేశారా..నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు వారిది నోరా..మోరా అంటూ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో గొప్ప మార్పు వస్తే..రాహుల్‌గాంధీ అనుచిత వ్యాఖ్యాలు చేస్తున్నారని రాహుల్‌ను కాళేశ్వరం ప్రాజెక్టులో ముంచితే నీళ్ళు ఉన్నవి లేనిది తెలుస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో బలమైన, బరువైన పంట యాసంగిలో 55 లక్షల ఎకరాలలో పండిందని కాలంతో పని లేకుండా సాగునీరు అందిస్తున్నామన్నారు. 3 యేండ్లలో యుద్దంలా పని చేసి కాళేశ్వరం నిర్మించామన్నారు. కాంగ్రెస్ దేశంలో ఎక్కడ లేని విధంగా సిఎం కెసిఆర్ రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని ధోకే బాజ్ వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. రైతులు ఎవరూ అధైర్యపడొద్దు సిఎం కెసిఆర్ అండగా ఉంటారని తెలిపారు. రైతుల కోసం చుక్క చుక్క ఒడిసి పట్టి కాళేశ్వరం జలాశయాలను నింపాలని..కాళేశ్వరం గేట్లు ఎత్తి రైతులకు కాల్వాల ద్వారా సాగునీరు అందించాలని సిఎం స్పష్టంగా అదేశించారని మంత్రి గుర్తు చేశారు. మల్లన్నసాగర్, రంగనాయక సాగర్, కొండపోచమ్మ, అంతగిరి, గౌరవెల్లి రిజర్వాయర్ల ద్వారా రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. త్వరలోనే దేవాదుల ప్రాజెక్టు ద్వారా తపాస్ పల్లి రిజర్వాయర్ నింపి చేర్యాల ప్రాంత రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు సైతం పూర్తి చేయడం జరిగిందని ఇప్పటికే గోదావరి జలాలు వచ్చి అ ప్రాంతాన్ని ముద్దాడిందన్నారు. ప్రజలు సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులు అయిల్‌ఫామ్ తోటల సాగుపై దృష్టిసారించాలన్నారు. అయిల్‌ఫామ్ తోటల సాగుతో అధిక లాభాలు ఉన్నాయన్నారు. జిల్లాలో 18 వేల ఎకరాలలో అయిల్‌ఫామ్ తోటలు సాగు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. జిల్లాలో ఇప్పటీ వరకు 17 వేల స్ప్రింక్లర్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందుకు గానూ ప్రభుత్వం రూ.20 కోట్ల 18 లక్షల సబ్సీడి భరించిందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు మాణిక్యరెడ్డి, బాలమల్లు, కీర్తి, శ్యామల, ఉమా, నాగిరెడ్డి, సోమిరెడ్డి, రమేష్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, సునితా, ఎఎంసి డైరెక్టర్ శ్రీను, బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డుకు మంత్రి శంకుస్థాపన..అడ్డుకున్న కౌన్సిలర్

### బైఠాయించి నిరసన..మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు
### దళితవార్డుకు నిధులపై నిలదీత..పద్మారావు అరెస్ట్



శివారెడ్డిగూడలో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి మల్లారెడ్డి ( నిధులు కోసం బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న కౌన్సిలర్ పద్మారావు)

**ఘట్‌కేసర్, జూలై 5, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మున్సిపల్ 5వ వార్డులోని శివారెడ్డిగూడలో బుధవారం సిసి రోడ్డు శంకుస్థాపన చేయడానికి మంత్రి మల్లారెడ్డితో పాటు చైర్‌పర్సన్ పావనియాదవ్, వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్ అనురాధలు వచ్చారు. ఆర్‌అండ్‌బి అధికారులు వార్డుకు కేటాయించిన రూ.10 లక్షల ప్రత్యేక నిధులతో సిసి రోడ్డు వేసేందుకు ఏర్పాట్లు చేశారు. శిలాఫలకం వేసి భూమి పూజ చేసేందుకు మొదటగా మంత్రి మల్లారెడ్డి ఇక్కడి రాగా అప్పటికే 12 వ వార్డు కౌన్సిలర్ మేకల పద్మారావు శిలాఫలకం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మంత్రి మల్లారెడ్డి, స్థానిక కౌన్సిలర్ కొమ్మిడి అనురాధలు పద్మారావుతో వాగ్వివాదం చేసి లేవాలని కోరగా పద్మారావు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో ఘట్‌కేసర్ సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ అశోక్‌లు కౌన్సిలర్ పద్మారావును అదుపులోకి తీసుకొని వెళ్తుండగా పద్మారావు మంత్రికి వ్యతిరేకంగా మల్లారెడ్డి డౌన్‌డౌన్, దళితవార్డుపై వివక్ష చూపుతున్నారంటూ నినాదాలు చేస్తుండగా పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో పోలీసులు మంత్రి కార్యక్రమానికి ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. కౌన్సిలర్ పద్మారావు అరెస్ట్‌తో ఘట్‌కేసర్‌లో కొద్దిసేపు ఉద్రిక్తత ఏర్పడింది.

### విద్యుత్ సంస్కరణల ఫలితం..

# డిస్కంలకు రూ.66 వేల కోట్ల రుణం

### 12 రాష్ట్రాలకు అదనపు రుణానికి గ్రీన్‌సిగ్నల్
### రెండేళ్లలో రూ.66,413 కోట్లు మంజూరు
### ప్రోత్సాహకాల కోసం రూ.1.44 లక్షల కోట్లు
### కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అనుమతి

**హైదరాబాద్, జూలై 5, ప్రభాతవార్త:** విద్యుత్ రంగ సంస్కరణల నేపథ్యంలో నష్టాల్లో ఉన్న విద్యుత్ పంపిణీ సంస్థలను ఆర్థికంగా ఆదుకునేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. ఇందుకు గాను వాటికి అదనపు రుణ సౌకర్యాన్ని కల్పించనుంది. ఇందులో భాగంగా 12 రాష్ట్రాలకు రుణాలను మంజూరు చేస్తూ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఈ రాష్ట్రాలకు మొత్తం 66 వేల కోట్ల రూపాయల మేర రుణం తీసుకునేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తాజాగా అనుమతినిచ్చింది. విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికవర్గాల సమాచారం ప్రకారం విద్యుత్ రంగంలో సంస్కరణ కారణంగా అదనపు రుణాలకు ఆమోదం పొందడంలో ఇప్పటికే పశ్చిమ బెంగాల్ ముందుంది. 2021-22 నుండి 2024-25 ఆర్థిక సంవత్సరం వరకూ నాలుగు సంవత్సరాల పాటు స్థూల రాష్ట్ర జాతీయ ఉత్పత్తిలో (జీఎస్‌డీపీ) 0.5 శాతం వరకూ అదనపు రుణాలను రాష్ట్రాలకు అందిస్తుంది. ఈ అదనపు ఆర్థిక రుణాల మంజూరు సంబంధిత రాష్ట్రాల విద్యుత ఁగంలో నిర్థిష్ట సంస్కరణల అమలుపై ఆధారపడి ఉంటుందని అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రధానంగా విద్యుత్ మంత్రిత్వ శాఖ సిఫార్సుల ఆధారంగా 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాల్లో చేపట్టిన సంస్కరణ కోసం ఈ 12 రాష్ట్రాలకు అదనపు రుణాన్ని మంజూరు చేసేందుకు ఆర్థిక మంత్రిత్వ శాఖ అనుమతించినట్లు తెలిపాయి. ఈ విధంగా గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో అదనపు రుణ అనుమతుల ద్వారా వివిధ రాష్ట్రాలు మొత్తం 66,413 కోట్ల రూపాయల మేర ఆర్థిక వనరును సేకరించుకున్నాయి. ఇదే సమయంలో ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విద్యుతన సంస్కరణలో ముడిపడి ఉన్న అదనపు రుణాల సౌకర్యాన్ని రాష్ట్రాలు పొందే అవకాశాన్ని కొనసాగించవచ్చని స్పష్టం చేశాయి. అదేవిధంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో సంస్కరణలు చేపట్టేందుకు రాష్ట్రాలకు మొత్తం 1.44 లక్షల కోట్ల రూపాయలకు పైగా ప్రోత్సాహకాలు కల్పించేందుకు కేంద్రం ముందుకొచ్చింది. 2021-22, 2022-23 సంవత్సరాల్లో సంస్కరణల ప్రక్రియను పూర్తి చేయలేకపోయిన రాష్ట్రాలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వాటిని కొనసాగించినట్లయితే 2023-24 సంవత్సరానికి కేటాయించిన అదనపు రుణాల నుండి కూడా ప్రయోజనం పొందవచ్చని అధికారవర్గాలు తెలిపాయి. కాగా విద్యుత్ రంగ సంస్కరణ కోసం ఆర్థిక ప్రోత్సాహకాల ప్రాథమిక లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణ, ఆర్థిక సామర్థ్యాన్ని మెరుగుపరచడం, విద్యుత్ వినియోగంలో స్థిరమైన పెరుగుదలను ప్రోత్సహించడం, ఇందుకుగాను అర్హత పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా సంస్కరణలను చేపట్టాల్సి ఉంది. విద్యుత్ పంపిణీ సంస్థలైన డిస్కంల నష్టాలకు ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాల్సి ఉంటుంది.

రాయితీల చెల్లింపు, డిస్కంల విద్యుత్ రంగ ఆర్థిక వ్యవహారాల నివేదికలో పారదర్శకత, ఆర్థిఖ, ఇంధన ఖాతాలను సకాలంలో అందించడం, ఆడిట్ చేయడం, చట్టపరమైన, నియంత్రణ అవసరాలకు అనుగుణంగా వ్యవహరించడం వంటి వాటిని అమలు చేసిన తర్వాత సంబంధిత రాష్ట్రం పనితీరు ఆధారంగా జిడిపిలో 0.5 నుండి 0.25 శాతం వరకూ ఉండే ప్రోత్సాహక మొత్తానికి అర్హతలను నిర్ణయిస్తుందని విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

# మోడీ పర్యటన బిజెపికి కలిసివచ్చేనా?

### బండి మార్పుతో కమలం పార్టీలో కంగారు
### రెండుగా చీలిన బిజెపి శ్రేణులు

**ప్రభాతవార్త- హన్మకొండ:** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ చారిత్రాత్మకమైన రాజకీయ నేపథ్యం కలిగిన ఓరుగల్లుపై ప్రధాన పార్టీల అగ్రనేతలు దృష్టి సారించారు. ఓరుగల్లు ఓటర్లను ఆకర్షించడానికి పార్టీలు ఫోకస్ పెట్టాయి. ఈ నెల 8వ ప్రధానమంత్రి నరేంద్రమోడి కాజిపేట హన్మకొండలో జరుగు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా ఓరుగల్లు కమలంలో జోష్ నింపడానికి హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బహిరంగ సభకు కమల శ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా బిజెపి స్టేట్ చీఫ్ బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తప్పించడంతో ఓరుగల్లు కమలనాథుల్లో అలజడి రెండు వర్గాలుగా బండి వర్సెస్ ఈటలగా పార్టీలో అంతర్గత సంఘర్షణ చోటు చేసుకుంది. బండి సంజయ్‌ని మార్చడంతో బండి అభిమానులు నిరాషకు గురయ్యారు. అసలే ఓరుగల్లు కమలం పార్టీలో నిర్మాణాత్మకమైన క్యాడర్ లేకపోవడం ఒక లోటు అయితే ఎన్నికల వేళ పార్టీని భలోపేతం చేసిన బండి సంజయ్‌ను మార్చడం ఏమిటని బండి వర్గీయులు గుర్రుమీద ఉన్నారు. సీఎం పర్యటనపైన్నే ఓరుగల్లు కమలనాథులు ఆశలు పెట్టుకున్నారు. కాగా ఇటీవల ఖమ్మంలో జరిగిన కాంగ్రెస్ జనగర్జన సభ సక్సెస్ కావడంతో ఓరుగల్లు కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ కనిపిస్తుంది. హస్తం పార్టీకి ఓటు బ్యాంకు ఉండటంతో కాంగ్రెస్‌కు కలిసి వస్తుందని ఓరుగల్లు కాంగ్రెస్ క్యాడర్ కదనోత్సవంతో కొట్టివచ్చినట్లు కనిపిస్తుంది. కాగా ఓరుగల్లు కాంగ్రెస్‌లో నేతల మధ్య సమన్వయం లేకపోవడం అంతర్గత కమ్ములాటలతో నియోజకవర్గ స్థాయి నేతలు ఉన్నప్పటికి కార్యకర్తల్లో మాత్రం జోష్ కనిపిస్తుంది. కాగా అభివృద్ధి సంక్షేమ పథకాలతో ముచ్చటగా మూడోసారి తెలంగాణలో తమ పార్టీ అధికారంలోకి వస్తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ శ్రేణులు ఆశాభావం వ్యక్త పరుస్తున్నారు. ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఉన్నప్పటికి ప్రతిపక్షాలు బలహీణ పర్చడంలో టిఆర్ఎస్ అధినేత సీఎం కెసిఆర్ సిద్ద హస్తుడనే పేరు ఉండటంతో తమకు డోకా లేదని సిట్టింగ్ ఎమ్మెల్యేలు భావిస్తున్నారు. కాగా చాపకింద నీరులా కాంగ్రెస్ విస్తరించి తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పట్టం కట్టాలని రాహుల్, పిసిసి అద్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టో డిక్లరేషన్‌ను ప్రకటిస్తూ తెలంగాణ ప్రజల మనసులు తెరవడానికి కృషి చేస్తున్నారు. కాగా బీఆర్ఎస్ పార్టీకి ఓరుగల్లు గత రెండు పర్యాయాలుగా కంచుకోటగా ఉన్న విషయం విధీతమే కాగా కమలం పార్టీలో ఇటీవల జరిగిన రాజకీయ మార్పులతో బీఆర్ఎస్, బిజెపి ఒక్కటే అన్న సంకేతాలు ప్రజల్లోకి వెళ్లాయని దీనిని కాంగ్రెస్ శ్రేణులు ప్రజలను తమ వైపుకు ఆకర్షించే విధంగా ప్రజల్లోకి చొచ్చుకు వెళితే ఈ సారి ఓరుగల్లులో సైతం కాంగ్రెస్‌కు సగానికి పైగా ఎమ్మెల్యే స్థానాలు గెలుస్తామన్న ధీమాతో కాంగ్రెస్ క్యాడర్ ఉంది. మరేం జరుగుతుందో వేచి చూడాలి.

# ఎన్ఎస్ఏటీ-2023 స్కాలస్టిక్ టెస్ట్‌ను ప్రకటించిన నారాయణ




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై5:** దేశ వ్యాప్తంగా ఉన్న యువ విద్యార్థులను ప్రోత్సహించేందుకు నారాయణ విద్యా సంస్థల ఆధ్వర్యంలో స్కాలస్టిక్ అప్టిట్యూడ్ టెస్(ఎన్ఎస్ఏటి-2023) 18వ ఎడిషన్‌ను సగర్వంగా ప్రకటించింది. దేశ వ్యాప్తంగా 7వ తరగతి నుంచి 11వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎన్ఎస్ఏటి పరీక్షలో పాల్గొనే అవకాశం కల్పిస్తోంది. ప్రతిభావంతమైన పేద,మధ్యతరగతి విద్యార్థులను ప్రోత్సహించటం, వారికి విలువైన బహుమతులు అందించటం ఈ ఎన్ఎస్ఏటి ముఖ్యఉద్దేశం, విద్యార్థులను ప్రతిభావంతులుగా మలిచే ప్రక్రియలో భాగంగా విద్యానైపుణ్యాలను పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో ఎదుర్కొనబోయే పోటీ పరీక్షలకు నేటి నుంచి సన్నద్ధత చేయడం కోసం ఎన్ఎస్ఏటీ 2023 ఎంతో ఉపయోగకరం ఉంటుంది. విద్యా రంగంలో 4 దశాబ్దాల ఘన చరిత్ర,అకడమిక్ ఎక్స్‌లెన్స్ పట్ల తిరుగులేని నిబద్ధతతో ఉన్న నారాయణ విద్యా సంస్థ ఎన్ఎస్ఏటి ద్వారా విద్యార్థుల్లో దాగిఇన నిజమైన సామర్థ్యాన్ని వెలికి తీసి ప్రపంచానికి చాటి చెప్పటంతో పాటు అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థులుగా మార్చుడానికి అవకాశాలను మెరుగు పరుస్తుంది. ఎన్ఎస్ఏటీ పరీక్ష ఏటేటా విద్యార్థుల ఆదరణతో విజయవంతం అవుతోంది. గత సంవత్సరం నిర్వహించిన పరీక్షలో దాదాపు 2.5 లక్షల మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారి విద్యా నైపుణ్యాన్ని,అభ్యాసంపై అంకితభావాన్ని ప్రదర్శించారు. ట్రెండ్‌లకు అనుగుణంగా ఎన్ఎస్ఏటీ 2023 అంచనాలను అధిగమించి విజయం సాధిస్తుందని నిర్వాహకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎన్ఎస్ఏటీ 2023 ప్రతిభావంతులైన విద్యార్థులను మరింత పెద్ద సంఖ్యలో ఆకర్షిస్తుందనటం ఎలాంటి సందేహం లేదు. ఈ సందర్భంగా నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్లు డాక్టర్ పి.సింధూర నారాయణ,పి.శరణి నారాయణ మాట్లాడుతూ, ఎన్ఎస్ఏటి 2023... 18వ ఎడిషన్ మునుపెన్నడూ లేనంత పెద్దదిగా,మెరుగ్గా ఏర్పాటు చేయబడిందన్నారు. ఎన్ఎస్ఏటి 2023 దేశవ్యాప్తంగా 3000లకు పైగా పాఠశాలల విద్యార్థులకు చేరువుతుందన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు అనుకూలమైన,ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తుందన్నారు. పరీక్ష సమగ్ర సిలబస్ కలిగి ఉంటుందని, సైన్స్,మ్యాథమెటిక్స్,మెంటల్ ఎబిలిటీ వంటి సబ్జెక్టులను క్రిటికల్ థింకింగ్ స్కిల్స్‌ను ప్రేరేపించే ప్రశ్నలతో కవర్ చేస్తుందన్నారు. తమ సంస్థ విద్యార్థులకు బలమైన పునాదిని వేస్తూ అత్యుత్తమ విద్యను అందిస్తోందని,విద్యార్థులను వారి లక్ష్యాలను సాధించడంలో వారికి సహాయకారిగా ఉంటోందన్నారు.

# ఎపిలో ప్రజాస్వామ్యం నడుస్తోందా! లేక పోలీస్ రాజ్యమా?

### న్యాయం కోసం రైతులు ఆందోళన చేస్తే కేసులు పెట్టి నేరస్తులుగా చిత్రీకరిస్తారా?
### ప్రభుత్వంపై మండిపడ్డ ఉరవకొండ ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మెన్ పయ్యావుల కేశవ్
### రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలంటూ పోలీస్ స్టేషన్‌లో బైఠాయింపు
### శనివారంలోపు కేసు ఎత్తేయకుంటే జైల్‌భరో నిర్వహిస్తామని అల్టిమేటం

**ఉరవకొండ, జూలై 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజాస్వామ్యం నడుస్తోందో లేక పోలీస్ రాజ్యమో అర్థంకావడంలేదని బీమా పరిహారం మంజూరులో తమకు అన్యాయం జరిగిందని శాంతియుతంగా ఆందోళన చేసిన రైతులపై అక్రమ కేసులు పెట్టడం దారుణమని ఉరవకొండ ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ఆవేదన వ్యక్తం చేశారు. బీమా కోసం చిన్నముష్టూరు సచివాలయం ముందు జాతీయ రహదారిలో కూర్చొని మంగళవారం ఆందోళనలు చేసిన రైతులపై ఉరవకొండ పోలీసులు కేసు నమోదు చేయడాన్ని నిరశిస్తూ ఎమ్మెల్యే బుధవారం బాధిత రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే అనంతపురం జిల్లా ఉరవకొండ పోలీస్ స్టేషన్ చేరుకొని రెండు గంటలపాటు బైఠాయించి కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ వి.హరినాథ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామిను రైతు లపై కేసులు ఎలా పెడతారని నిలదీశారు. కేసును ఎత్తివేయడమో లేక మాపై కూడా కేసులు పెట్టి జైలుకు పంపడమో చేయాలని రోజుకు 100 మంది అరెస్టు కావడానికి కూడా తాము సిద్దంగా ఉన్నా మని స్పష్టం చేశారు. భయంకరమైన లా అండ్ ఆర్డర్ సమస్య వచ్చినపుడు కేసులు పెట్టడం సహజ మని అంతేగాని ఇలా తమకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికి నిరసన తెలిపిన రైతులపై కాదన్నారు. మీరు సుమోటోగా పెట్టిన కేసు కాబట్టి వెంటనే ఉప సంహరించుకోవాలని పట్టుబట్టారు. దీంతో సీఐ ఎస్ఐలు ఎమ్మెల్యేను నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ఆయన కేసు ఎత్తివేయాలని డిమాండ్‌కు కట్టుబడటంతో తమ డీఎస్పీ యు.నరసింగప్పకు ఫోన్‌చేసి విషయాన్ని వివరించి ఎమ్మెల్యేతో ఫోన్లో మాట్లాడిం చారు. శనివారంవరకు గడువిస్తామని ఆలోపు కేసు ఎత్తివేయకుంటే జైల్ బరో నిర్వహిస్తామని అప్పుడు ఎంతమందిపై కేసులు పెట్టి జైలుకు పంపుతారో తేల్చుకుంటామని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అల్టిమేటం జారీ చేసి ఆందోళన విరమించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రేగటి నాగరాజు, వి.సుంకరత్నమ్మ, ఎన్.విజయభాస్కర్, నూతేటి వెంకటేశ్వర్లు, యర్రగుంట్ల వెంకటేశులు, నెట్టం రాంబాబు, మోపిడి గోవిందు, దేవినేని పురు షోత్తం, బి.సి.మారెన్న, సుభాష్ చంద్రబోస్, పి. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**365 రోజులూ 30 పోలీస్ యాక్టును అమలు చేస్తారా:** భయంకరమైన శాంతి భద్రతల సమస్య ఉత్పన్న మైనపుడు 30 పోలీస్ యాక్ట్ అమలు చేస్తారని అయితే ప్రశాంతమైన ఉరవకొండ ప్రాంతంలో మాత్రం ఏడాదిలో 365 రోజులూ పోలీస్ యాక్ట్ అమలులో ఉందంటూ ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగం కల్పించిన నిరసన తెలియజేసే హక్కును పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రభుత్వం హరిస్తోందని ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ వాపోయారు. పోలీస్ స్టేషన్‌లో బైఠాయింపు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గడిచిన 4 సంవత్సరాల కాలం నుండి 30 పోలీస్ యాక్ట్‌ను పొడగిస్తూ వస్తున్నారంటే రాష్ట్రంలో శాంతిభద్రలు లేవని ప్రభు త్వమే ఒప్పుకొంటోందన్నారు. నిరసనకారులు ప్రజలు, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించినపుడు, కొట్లాడటానికి వచ్చినపుడు కేసులు పెట్టాలిగాని ప్రశాంతంగా న్యాయం కోసం అధికారుల కాళ్లు సైతం పట్టుకొని నిరసన తెలియజేసే వారిపై కేసులు పెట్టడం ఏంటి ప్రశ్నించారు.



బుధవారం సాయంత్రం న్యూఢిల్లీలో ప్రధాని మోడీని కలుసుకున్న సిఎం జగన్

# తక్షణమే పోలవరం నిధులివ్వండి

### ప్రధాని మోడీని కోరిన ఎపి సిఎం జగన్

### ఢిల్లీలో ప్రధానిని కలిసి రాష్ట్రానికి చెందిన ఇతర డిమాండ్లు కూడా పరిష్కరించాలని కోరిన సిఎం
### ప్రత్యేక హోదా, రిసోర్స్ గ్యాప్ ఫండింగ్ తదితర అంశాలు ప్రస్తావించిన ముఖ్యమంత్రి
### రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్నందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపిన సిఎం

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి మీ నేతృత్వంలో కేంద్రం నుంచి అందుతున్న సహకారం మరువలేనిదని సిఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రానికి జీవనాడి వంటి పోలవరం ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తికావడానికి సంపూర్ణం సహకారం ఇవ్వాలని పిఎం మోడీని సిఎం జగన్ అభ్యర్దించారు.విభజన సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరారు.బుధవారం సాయంత్రం తన ఢిల్లీ పర్యటనల్లో భాగంగా సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రధాని నరేంద్ర మోడీని కలుసుకున్నారు.ఆయనను సముచిత రీతిన సత్కరించి జ్ఞాపికను అందించారు.ఆయన జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనుసరిస్తున్న విధానాలను సొఎం జగన్ అభినందించారు. ఇటీవల ఆమెరికాతో సహా ఆయా దేశాల్లో ప్రధాని మోడీ భారతీయ ప్రతిష్టకు వన్నె తీసుకుని అనుసరించి విధానాలు స్ఫూరిదాయకమని ప్రశంసించారు.

అనంతరం ప్రధానితో భేటీ అయ్యారు.రాష్ట్రానికి సంబంధించిన వివిధంశాలపై ఆయన పోలవరం ప్రాజెక్ట్ తొలిదశ పూర్తికి కేంద్రం నుంచి 17,148 కోట్లు నిధుల మంజూరుకు అంగీకరించిన నేపథ్యంలో అత్యావరసర నిధులుగా రూ.12,911 కోట్లు నిధులు విడుదల చేయాలని ప్రధాని మోడీకి సిఎం జగన్ విజ్ఞప్తి చేసారు. డయాఫ్రం వాల్ నిర్మాణాపికి రూ.2020 కోట్లు నిదులు వెంటనే విడుదల చేయాలని కోరారు.రాష్ట్ర సమస్యలపై ఆయన వినతి పత్రం అందజేసారు.ఈ క్రమంలో లాంఛనప్రాయ మర్యాదల అనంతరం ప్రధాని మోడీతో సీఎం జగన్ భేటీ అయ్యారు.

# చీకటి రహస్యాన్ని ఛేదించే బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్
## నందమూరి కళ్యాణ్‌రామ్ 'డెవిల్' గ్లింప్స్

నందమూరి కళ్యాణ్‌రామ్ కెరీర్ ప్రారంభం నుంచి యూనిక్ కాన్సెప్ట్‌స్క్రిప్టులను ఎంచుకుంటూ తనదైన గుర్తింపును సంపాదించుకున్న వెర్సటైల్ స్టార్. ఆయన హీరోగా నటించిన మరోవైవిధ్యమైన చిత్రం డెవిల్..మూవీ టైటిల్ వినగానే హీరోలోని ఉగ్రరూపాన్ని గుర్తుకుతెచ్చేలా ఉంది.. ఇటీవల డెవిల్ సినిమా ఫస్ట్‌లుక్ రిలీజైనపుడు అందరిలోనూ సినిమాపై తెలియని క్యూరియాసిటీ క్రియేట్ అయ్యింది.. అందుకు కారణం నందమూరి కళ్యాణ్‌రామ్ ఇప్పటి వరకు



కన్పించని సరికొత్త లుక్‌లో కన్పించటమే.. తాజాగా చిత్ర నిర్మాతలు నందమూరి కళ్యాణ్‌రామ్ పుట్టినరోజు సందర్భంగా డెవిల్ సినిమా గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. డెవిల్ అనే క్రూరమైన తెలివైన సీక్రెట్ ఏజెంట్‌ను ఈ గ్లింప్స్ ద్వారా ఆడియెన్స్‌కు పరిచయంచేశారు.. సీక్రెట్ ఏజెంట్ పాత్రలో నందమూరి కళ్యాణ్‌రామ్ అదిరిపోయారు.. బ్యూటిఫుల్ హీరోయిన్ సంయుక్తామీనన్ కూడ కన్పించింది.. అభిషేక్ పిక్చర్స్ దర్శకత్వం పర్యవేక్షణలో దేవాన్ష్ నామా సమర్పకుడిగా, అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై నవీన్ మేడారం దర్శకత్వంలో అభిషేక్ నామా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# నందమూరి కళ్యాణ్‌రామ్ ఎన్‌కెఆర్21 అనౌన్స్‌మెంట్



నందమూరి కళ్యాణ్‌రామ్ టాలెంట్‌ను ప్రోత్సహించటానికి ఎపుడూ ముందుంటారు.. యువ దర్శకులు, వైవిధ్యమైన కథలతో ఆయన చేసి ప్రయోగాలు మంచి ఫలితాలను ఇచ్చాయి.. ఇపుడు ఆయన ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో తన 21న చిత్రానికి సైన్ చేశారు.. కళ్యాణ్‌రామ్ పుట్టినరోజు సందర్భంగా ఈసినిమా అధికారికంగా అనౌన్స్ చేశారు. అశోక క్రియేషన్స్ ఈ భారీ ప్రాజెక్టును నిర్మిస్తోంది.. కల్యాణ్ రామ్ నందమూరి తారక రామారావు ఆర్ట్స్ (ఎన్టీఆర్ ఆర్ట్స్) బ్యానర్‌తో కలిసి పనిచేస్తున్నారు.. ముప్పా వెంకయ్య చౌదరి సమర్పణలో అశోక్ క్రియేషన్స్ ప్రొడక్షన్ నెంబర్2గా అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్‌బాబు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. నందమూరి కళ్యాణ్‌రామ్ కెరీర్‌లో అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది ఈసినిమా.. కళ్యాణ్‌రామ్ తన పంచ్ పవర్‌ను చూపిస్తూ మాస్ అపీలింగ్ పోస్టర్ ద్వారా ఈచిత్రం అవుట్‌అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోందని తెలుస్తోంది..

# అందరికీ నచ్చి తీరుతుంది: నాగశౌర్య




యంగ్‌హీరో నాగశౌర్య, కొత్త దర్శకుడు పవన్ బాసంశెట్టి దర్శకత్వం వహిస్తున్న కంప్లీట్ ఎంటర్‌టైనర్ 'రంగబలి'తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు ఈచిత్రంలో యుక్తితరేజ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈసినిమా టీజర్, థియేట్రికల్ పాలకు మంచి స్పందన రావటం ఆనందంగా ఉందన్నారు. ఒక మంచి జరుగు తున్నపుడు ఆ రోజు మొదలు పెట్టటమే చాలా ఎనర్జీతో పాజిటివ్‌గా ఉంటుందన్నారు. అలాగే ఒకసినిమా చూసిన తర్వాత ప్రమోషన్స్ స్టార్ట్ చేస్తానని చెప్పారు. సినిమా చూసిన తర్వాత నమ్మకం ఏర్పడిందనా్రు.. ప్రేక్షకులు సినిమా గురించి ఇంత నమ్మకంగా చెప్పగలుగుతున్నారని అన్నారు. కొత్త సినిమాల విషయానికొస్తే. 24వ సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యిందన్నారు. ఇంకా టైటిల్ పెట్టలేదన్నారు. సినిమా రిలీజ్ తర్వాత రెండో షెడ్యూల్ స్టార్ట్ అవుతుందని అన్నారు.

# 'జీవి' గ్రాండ్ రిలీజ్

జయం రవి, కోలీవుడ్ సినీ ఇండస్ట్రీ ప్రముఖ హీరోలోన్ల ఒకరిగా గుర్తింపు పొందారు. తన విలక్షణమైన నటనతో వైవిధ్యమైన పాత్రలతో అద్భుతమైన నటుడిగా సరిహద్దులను చెరగని ప్రేక్షకుల హృదయాల్లో చెరగనిస్థానాన్ని సంపాదించుకున్నారు. అర్జునన్ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఫిల్బ్‌ఫేర్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై నిర్మిస్తున్న 25వ సినిమా ఇది. భారీ బడ్జెట్‌తో మేకర్స్ మూవీని నిర్మిస్తున్నారు. తమిళ, కన్నడ, మలయాళ, తెలుగు, హిందీభాషల్లో ఈమూవీ రిలీజ్‌కానుంది.







# అందరినీ ఎంటర్‌టైన్ చేసేలా ఉంటుంది

శ్రీసింహా కోడూరి హీరోగా నటిస్తున్న కొత్త చిత్రం భాగ్‌సాలే.. నేహాసోలంకి హీరోయిన్‌గా నటించింది. ప్రణీత్ బ్రాహ్మండపల్లి దర్శకత్వంలో క్రైమ్‌కామెడీగా రూపొందింది.. ఈచిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ నిర్మాతగా, బిగ్‌బెన్, సినీవ్యాలీ మూవీస్ అసోసియేషన్‌తో అర్జున్ దాస్యన్, యష్ రంగినేని, కల్యాణ్ సింగనమల నిర్మించారు. ఈనెల 7న ఈచిత్రం రిలీజ్‌కు రెడీ అవుతోంది.. ఈ తరుణంలో హీరో శ్రీసింహా మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే.. ఏదోసందేశం ఇవ్వాలని ఈసినిమా చేయలేదు.. థియేటర్‌కు వచ్చిన ప్రేక్షకుడిని నవ్వించాలనే చేశాం.. మేం అనుకున్నదే జరిగింది అందిరనీ ఎంటర్‌టైన్ చేసేలా ఈసినిమా ఉంటుంది. ఫ్యామిలీ బ్యాగ్రౌండన వల్ల లాభాలు, నష్టాలుంటాయి.. బ్యాగేజ్‌లా ఉంటుంది.. కాస్త ఎక్స్‌పోజర్ కూడ ఉంటుంది.. నేరేషన్ వినేటపుడు నేను ఎంజాయ్ చేస్తున్నానా;? లేదా? అన్నదే చూస్తాను తప్ప, ఏ జానర్ , ఏకాన్సెప్ట్ అన్నది పట్టించుకోను. నేను మా అన్నతో కలిసి పనిచేయాలని అనుకోలేదు.. నా సినిమా దర్శకులే కాలభైరవను ఎంచుకుంటారు. ఈ మూవీకి ఫస్ట్‌సెలెక్ట్ అయ్యింది కాలభైరవ అన్ననే.. తర్వాతనే నేను సెలక్ట్ అయ్యాను.. మా దర్శకుడు ప్రణీత్ ఎపుడూ బెటర్‌మెంట్ కోసం ట్రై చేస్తుంటారు.. సెట్స్‌కు వెళ్లేముందే పదిహేను వెర్షన్లు రాసుకున్నారు. ప్రతిసీన్, ప్రతి క్యారెక్టర్‌లో బెటర్‌మెంట్ చూస్తుంటారు. అదే ఆయన బలం. రంగస్థలం సినిమాకు ఏడీగా పనిచేయుటం వల్ల ఎంతో అనుభవం వచ్చింది. నా యాక్టింగ్‌లో ఆ అనుభవం ఉపయోగపడింది. మా నిర్మాతలకు భాగ్‌సాలే సినిమా, కథ పట్ల ఎక్కువ ఆసక్తి ఉండేది.. వాళ్లు మాకు ఎంతో సపోర్ట్‌గా నిలిచారు.



# ప్రజాకవి కాళోజీ బయోపిక్

తెలంగాణకు చెందిన ప్రజాకవి, కాలోజీ నారాయణరావు జీవితాన్ని వెండితెరపై ఆవిష్కరిస్తున్నారు దర్శకుడు ప్రభాకర జైనీ. ప్రస్తుతం స్వాతి వారపత్రిక అధినేత వేమూరి బలరామ్ బయోపిక్ పనుల్లో బిజీగా ఉన్నారు.. కాళోజీ నారాయణరావు బయోపిక్ ప్రజాకవి కాళోజీ చిత్రీకరణ పూర్తయింది.. ఈచిత్రాన్ని జైనీ క్రియేషన్స్ పతాకంపై శ్రీమతి విజయలక్ష్మి జైనీ నిర్మిస్తున్నారు.. టైటిల్ పాత్రలో కాళోజీగా మూల విరాట్ నటించారు..కాళోజీ నారాయణరావు భార్యగా పద్మ, కొడుకుగా రాజ్‌కుమార్, కోడలుగా స్వప్న నటించారు. సెప్టెంబర్ 9న ఈ చిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. ఈసందర్భంగా ప్రభాకర్ జైనీ మాట్లాడుతూ, చిత్రీకరణ చేసేటపుడు మూలవిరాట్‌ను చూసి నిజంగా కాళోజీ గారు వచ్చినట్టు ఉందని చాలా మంది చెప్పారని అన్నారు. పోలికలు అంతలా అచ్చుగుద్దినట్టు ఉంటాయి. కాళోజీ గారి కుటుంబ సభ్యులతోపాటు చూసిన వారంతా కాళోజీయే బ్రతికి వచ్చి తమ కళ్ల ముందు నడయాడతున్నటుగా ఫీలయ్యారు. కాళోజీ జీవితం ఒక అనంతమైన ప్రయాణం.. అయనకు రెండు రాష్ట్రాల్లో అనేక మంది మిత్రులు ఉన్నారు. వారి జీవిత చరిత్ర చదువుతుంటే వారి సన్నిహిత మిత్రులు నుంచి వింటుంటే, పది సినిమాలకు సరిపడినంత కంటెంట్ లభించింది...దానికి ఒక సినిమా పరిధిలోకి కుదించటం., దాదాపు అసాధ్యం.అందుకే ఈచిత్రీకరించాం... ఆయన నివసించిన ఇంట్లోనే సన్నివేశాలు తీశాం.. కాళోజీగారు వాడిన కళ్లజోడు చేతి కర్రను ఆయన కుటుంబసభ్యుల అనుమతితో ఉపయోగించాం..



# వరల్డ్‌వైడ్‌గా 'రివెంజ్' రిలీజ్

అక్షర ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై బాలు పెదపూడి హీరోగా నటిస్తూనిర్మిస్తున్న చిత్రం రెవెంజ్,. నేహాదేశ్‌పాండే హీరోయిన్‌గా నటిస్తోంది. రెట్టడి శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రానికి సంబంధించిన ట్రైలర్ ఇప్పటికే విడులలై అంచనాలను పెంచేసింది. హీరో, నిర్మాత బాబు పెదపూడి మాట్లాడుతూ, మా ఫ్యామిలీ సపోర్ట్‌తో ఆల్‌రెడీ వెళ్లానని, కానీ నాకు మొదటి నుంచి సినిమాలంటే ఇష్టమన్నారు, మూడేళ్ల క్రితం దర్శకుడు శ్రీనివాస్‌గారితో పరిచయం ఏర్పడిందని, ఒక మంచి నటుడిగా నన్ను పరిచయం చేయటానికి నా కోసం చాలా పాత్రలు చేశారు.. ఇలా కొన్ని అవకాశాలు వచ్చినప్పటికీ నాక్ను బిజీ వల్ల చేయలేకపోయాను.. ఈచిత్రానిన అద్భుతంగా తీశారు. చిత్ర దర్శకుడు మాట్లాడుతూ,30 ఏళ్లుగా సినిమా రంగంలో ఉంటున్నానని అన్నారు. జూలై 14న రిలీజ్ చేస్తున్నామని అన్నారు.



# కమల్‌హాసన్ షూటింగ్‌లో జాయిన్

సక్సెస్‌ఫుల్ దర్శకుడు హెచ్ వినోద్ దర్శకత్వంలో ఆర్కేఎఫ్ఐ ప్రొడక్షన్ నెంబర్ 52ని ప్రజెంట్ చేస్తోంది. ప్రముఖ తారాగణం, సిబ్బందితో కూడిన ఈచిత్రం వారి గత బ్లాక్‌బస్టర్ విక్రమ్ తర్వాత మరపురాని చిత్రాల్లో ఒకటిగా ఉంటుందని భరోసా నిస్తోంది.. ప్రముఖ నటుడు కమల్ హాసన్ మాట్లాడుతూ,ఎంటర్‌టైన్‌మెంట్ పరిశ్రమలో ఎన్నో గణనీయమైన మార్పులు చోటుచేసుకుం



టున్నాయని అన్నారు. నూతన ప్రతిభను స్వీకరించటం, ఉన్నత వినోద విలువలతో నాణ్యమైన చిత్రాలను రూపొందించటానికి సహకరించటం అత్యవసరం అన్నారు. కొత్త విషయాలను తెలుసుకోవటానికి నెక్ట్స్ జనరేషన్ ప్రతిభావంతులతో కలిసి పనిచేయటానికి ఎదురుచూస్తున్నానని అన్నారు. వినోద్ సృజనాత్మకత , కంటెంట్ పట్ల నిబద్ధత కలిగియున్న దర్శకుడు అన్నారు. ఈచిత్రానికి ఈ కథ అందిస్తున్నందుకు చాలా ఎక్సయిటెడ్‌గా ఉన్నానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు హెచ్ వినోద్ మాట్లాడుతూ ఇది తనకు ప్రత్యేక ప్రాజెక్టు అన్నారు. కమలహాసన్‌గారితో కలిసి పనిచేయటం చాలా ఆనందంగా ఉన్నానని అన్నారు.

# మన సమస్యల్లోంచి పుట్టిన కథే

**జగపతిబాబు ప్రధాన పాత్రలో నటించిన రుద్రాంగి సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అజయ్ సామ్రాట్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈమూవీలో మమత మోహన్‌దాస్, విమల రామన్, గాయని లక్ష్మన్ నటించారు.. ఈనెల 7న ఈచిత్రం విడుదల కాబోతోంది.. ఈక్రమంలో దర్శకుడు అజయ్ సామ్రాట్ మీడియాతో మాట్లాడారు.ఆయన మాటల్లోనే..**

బాల్యంలో విన్నకథలు, చూసిన పరిస్థితులు,చదివిన చరిత్ర నుంచి ఈ కథను రాసుకున్నాను. పర్టిక్యూలర్‌గా ఇక్కడినుంచి అక్కడి నుంచి తీసుకోలేదు. తెలంగాణ నేపథ్యంలో ఉంటుంది. ఇందులోచూపించిన సమస్యలు ఎక్కడ ఉంటే..అక్కడి నుంచి ఈ కథను తీసుకున్నట్టే అవుతుంది. ఆ సమస్యలు ఎక్కడ వచ్చినా ఇలాంటి పోరాటాలే జరుగుతాయి.. దొరల అణచివేతపై ఇదివరికే చాలా సినిమాలు వచ్చాయి. కానీ ఇది పూర్తి భిన్నంగా రాబోతోంది. ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా, సోషల్ డ్రామాగా తీశాను. పెట్టిన ఖర్చుకంటే విజువల్స్ అద్భుతంగా వచ్చాయి. క్యారెక్టర్ టైంలో జగపతిబాబు గారికి కథ చెప్పాను బాగుందని అన్నారు. లాక్‌డౌన్‌లో మళ్ళీ కథ



చెప్పాను.. ఆయన ఈసినిమాకు చాలా కష్టపడ్డారు.. సినిమా బాగుంటే జనాలు చూస్తారు. కాంతారాను ఎక్కడో తీశారు.. ఇక్కడ ఓ పెద్ద సంస్థ తీసుకుని రిలీజ్ చేసింది. ప్రమోషన్స్ కూడ అంతగా చేయ లేదు. కానీ జనాలు చూశారు.. ఈసినిమా మీద నా నమ్మకం ఏంటోన జనాలు చూసి చెబు తారు. విమర్శకులను కూడ నేను స్వీకరిస్తానున నాకు మమతా మోహన్‌దాస్ గారంటే చాలా ఇష్టం. రుద్రంగిలో జగపతిబాబు గారు ఎక్కువగా లీనమయ్యారు..రోజూ పన్నెండు గంటలు షూటింగ్‌కు రమ్మంటే.. ఉదయం ఎనిమిదిగంటలకే వచ్చి సెట్‌లో ఉండేవారు.. ఆయన నన్ను ఎక్కువగా నమ్మారు. 60 రోజుల్లో ఈసినిమా షూటింగ్‌పూర్తిచేశాం... నిర్మాత నన్నుఎపుడూ సినిమా తీయ మని అడుగుతూనే ఉంటారు.. డబ్బులు వేస్ట్ చేసుకోవద్దని సలహా ఇచ్చేవాడిని... రసమయి గారికి సినిమా తీయాలనే తపన ఎక్కువగా ఉంటుంది..ఇపుడు టైం వచ్చింద. లాక్‌డౌన్‌లోమళ్లీ కలవటంతో ఈసినిమా మొదలైంది.. నిర్మాతగా ఆయన ఏం చేయగలరో అన్నీచేశారు.. నా వదన ఇంకా కథలున్నాయి. రుద్రంగి రిలీజ్ తర్వాత చెబుతాను.. ఈసినిమా మైత్రీ సంస్థ ద్వారా విడుదల అవుతోంది.

# 'గరుడ చాప్టర్ 1 ఫస్ట్‌లుక్

యంగ్ హీరో సత్యదేవ్ విభిన్నమైప జోనర్ సినిమాలతో ఆకట్టుకుంటున్నారు. ఇపుడు భారీ సెటప్‌తో కూడిన యూనిక్ యాక్షన్ థ్రిల్లర్‌కు సైన్ చేశారు.. మంచి అభిరుచి గల నిర్మాత అభిషేక్ నామా నిర్మించనున్న ఈచిత్రానికి కొత్త దర్శకుడు క్రాంతిబాల దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై దేవాన్ష్ నామా సమర్పిస్తున్నారు. ఇది డెవిల్



తర్వాత ఈ ప్రొడక్షన్ హౌస్ నుంచి వస్తున్న సినిమా..సత్యదేవ్ పుట్టినరోజు సందర్భంగా కొత్తసినిమా టైటిల్‌ను అనౌన్స్ చేశారు. ఈచిత్రానికి గరుడ చాప్టర్1 అనే టైటిల్‌ను లాక్ చేశారు.. ఈసినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు.భారీస్థాయిలో తెరకెక్కుతున్న గరుడ సత్యదేవ్‌కు అత్యంత భారీ బడ్జెట్ తో రూపొందించిన చిత్రం కానుంది. ఈచిత్రంలో ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.



# ప్రేమించడంతో సరిపోదు..

**ప్రేమబంధంతో మనసులు కలిశాయనుకుంటే సరిపోదు. దాన్ని నిలబెట్టుకోవడానికి ఇద్దరూ కృషి చేస్తేనే ఆ బంధం శాశ్వతం అవుతుందంటున్నారు నిపుణులు.** కొందరు లవ్ ఎట్ ఫస్ట్ సైట్ అంటూ తేలికగా ప్రేమలో పడిపోతారు. వారి మనసునీ తమ ప్రేమతో ముడిపడేలా చేయగలరు. మరికొందరు అవతలివ్యక్తి గురించి తెలిసిన తర్వాత ప్రేమించడం మొదలు పెడతారు. ప్రేమికులుగా ఆ సమయంలో ప్రేమంత మధుమైది మరేదీ ప్రపంచంలో లేదనిపిస్తుంది. ఒకరికొకరు తమ గురించి అవతలివారికి చెప్పడానికి ప్రయత్నిస్తారు. ఎదుటివారి గురించి తెలుసుకోవడానికి ఉవ్విళ్లూరతారు. ఇరువురి నడుమ ప్రతి చిన్న విషయమూ తీయగా అనిపిస్తుంది. చిన్న చిన్న తగవులు కూడా ఆ ప్రేమికులను మరింత దగ్గర చేస్తాయి. ఒకరితో మరొకరు ఎక్కువ సమయం గడపడానికి ప్రయత్నిస్తారు.

**కృషితో..** ఏడడుగులు నడిచిన తర్వాత కొత్త కాపురాన్ని తీయగా ప్రారంభించడంతో ఆ నూతన దంపతులకు జీవితం రంగుల మయంగా అనిపిస్తుంది. మధురమైన ఆ ప్రేమ బంధానికి రెండో భాగం మొదలవుతుంది. ఆ తర్వాత దాన్ని శాశ్వతం చేసుకోవాల్సిన బాధ్యత ఇరువురిదీ. మొదట్లో ఉండే ప్రేమను కలకాలం ఉండేలా నిలబెట్టు కోవడానికి భార్యాభర్తలిద్దరూ కృషి చేయాలి. ఎదుటివారిని అర్థం చేసుకోవడం ప్రారంభించాలి. వారి బలాలు, బలహీనతలను గుర్తించి గౌరవించాలి. బలాలను ప్రశంసించకపోయినా ఫరవాలేదు. బలహీనతలను మాత్రం విమర్శించకూడదు. అలా చేస్తే వారిని అవమానించినట్లుగా భావించే ప్రమాదం ఉంటుంది.

**పంచుకొని...** మనసుకు నచ్చినవారిని ప్రేమించేలా చేసుకోవడంలో పడ్డ కష్టం కన్నా, ఆ బంధానికి కట్టుబడి, దాన్ని శాశ్వతం చేసుకోవడానికి మరెన్నో రెట్లు కష్టపడాల్సి ఉంది. ఇరువురూ తమకంటూ సమయాన్ని కేటాయించుకోవాలి. సంతోషాన్ని మాత్రమే కాకుండా, జీవితంలో వివిధ దశల్లో వచ్చే సవాళ్లను కూడా కలిపి ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి. సమస్య వచ్చినప్పుడు అది ఏ ఒక్కరిదైనా ఇరువురిదీ అనుకోవాలి. తమ బాధ్యతగా స్వీకరించి పంచుకొని, చర్చించాలి. కుటుంబ సమస్యలనూ సున్నితంగా పరిష్కరించుకోగలగాలి. అప్పుడే ఇరువురి మనసులూ.. ఒకేలా ఆలోచించడం మొదలు పెడతాయి.

ఒకరి కోసం మరొకరు అన్నట్లు మనసులు ముడిపడి, ఇద్దరి మధ్య ప్రేమ బంధం శాశ్వతమవుతుంది. ❑

# గిరిజన మహిళలకు చేయూతనివ్వాలని..



**ఉద్యోగబాధ్యతల తర్వాత గిరిజన మహిళలకు చేయూతనివ్వాలనుకుంది ఓ మహిళాబృందం. ఆ ఆశయమే 'కమలి ట్రైబ్స్' సేవాసంస్థగా మారింది. చదువుకోవాలనే కలను వీడి, ఉపాధి కోసం కూలీగా మారే యువతుల ఆశయాలను బతికిస్తోంది. పేదరికంలోమగ్గుతున్న వేల మంది గిరిజన మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని ఆ మహిళాబృందం స్ఫూర్తి తెలుసుకుందాం..**

రిచా ఖేర్వాడకు టీచర్ అవ్వాలనికల. రాళ్లు పగలగొటే చోట తండ్రి కూలీగా పనిచేసేవాడు. చదువుకొని కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలనుకున్న రిచాకు పదో తరగతిలోనే అనుకోని అవాంతరమెదురైంది. తీవ్ర అనారోగ్యానికి గురై తండ్రి మంచాన పడ్డాడు. దీంతో రిచా చదువు మానేసి కూలీగా మారింది. అప్పుడే తనకు 'కమలి ట్రైబ్స్' గురించి తెలిసింది. హస్తకళల్లో శిక్షణనిచ్చి ఉపాధి కల్పిస్తున్నట్లు తెలుసుకొంది. 18 ఏళ్ల పూర్ణిమది కూడా ఇలాంటి కథే. తల్లిదండ్రుల సంపాదన కుటుంబానికి సరిపోక, చదువుకు దూరమైందీమె. ఉన్నతవిద్యాభ్యాస కలను పక్కనపెట్టి, కూలీ అయ్యింది. ఇలా చదువు మానేసికూలీలుగా మారుతున్న మహిళలెందరికో చేయూత నిస్తోంది 'కమలి ట్రైబ్స్'.



**బృందంగా ఏర్పడి...** గిరిజన మహిళల సామాజికాభివృద్ధి కోసం తమవంతు సేవనందించాలనుకున్నారు కొందరు వదాన్యులు. వారే సరళ ముంద్ర, డాక్టర్ రాధిక, క్రాంతి మాధుర్, కుసుం బోర్దియా, శ్యామల వెర్దియా, విమలా ముంద్ర, సరోజ్‌బాప్నా. వీరంతా వివిధ వృత్తులు, వ్యాపారాల్లో రెండు దశాబ్దాలకుపైగా అనుభవజ్ఞులు, విద్య వంటివి అందించడంలో సేవలందిస్తున్న 'రాజస్థాన్ వనవాసీ కల్యాణ్ పరిషద్ (ఆర్వీకేపి)' అనే ఎన్జీవోతో ఏడేళ్లక్రితం చేయి కలిపి, 'కమలి ట్రైబ్స్' ప్రారంభించారు. ఈ మహిళా బృందం చేయూతతో ఉదయ్‌పూర్ చుట్టు పక్కల భిల్, సహారియా, మీనా, గరాసియాస్, దామోర్ వంటి ప్రాంతాల్లో వెయ్యిమందికిపైగా మహిళలిప్పుడు ఆర్థికంగా నిలబడ్డారు. రిచా, పావెల్ వంటి యువతులు ఇక్కడ పని చేస్తూనే ఉన్నత విద్యాభ్యాసాన్నీ.. పూర్తి చేస్తున్నారు. నచ్చిన రంగాల్లో అడుగు పెడుతున్నారు.

**వర్క్‌షాపులతో....** ఫైన్‌ఆర్ట్స్‌లో మాస్టర్స్ చేసిన సరళా ముంద్ర చీఫ్ డిజైనర్‌గా కమలి ట్రైబ్స్‌లో మహిళలకు పలురకాల హస్తకళల్లో శిక్షణనిస్తున్నారు. 'కాగితాలతో బొమ్మలు, కవర్ల తయారీ, మట్టి పాత్రలపై పెయింటింగ్, హ్యాండ్ బ్లాక్ ప్రింటింగ్, పోట్లీ బ్యాగులు కుట్టడం, కుషన్ కవర్లపై ఎంబ్రాయిడరీ, పూసల ఆభరణాలు వంటి 65 రకాల ఉత్పత్తుల తయారీలో శిక్షణనిస్తాం. వీరికందరికీ ముడిసరకును ఇప్పించడమే కాకుండా 15 మందిని ఒక బృందంగా చేసి దానికి వారిలోనే ఒకరిని నేతృత్వం వహించేలా శిక్షణనిస్తాం. అలా ప్రతి బృందాన్ని ఆ హెడ్ పర్యవేక్షిస్తుంటారు. తయారీ నుంచి మార్కెటింగ్ వరకు కావాల్సిన నైపుణ్యాలు అందిస్తున్నాం. పలు ప్రాంతాల్లో వర్క్‌షాపులు నిర్వహించి కాంతా, క్రాస్ స్టిచ్ తదితర ఎంబ్రాయిడరీల్లో శిక్షణనిస్తున్నాం. కమలి ట్రైబ్స్ ద్వారా ప్రతి మహిళ నెలకు కనీసం రూ.5 నుంచి రూ.10వే ఆదాయాన్ని అందుకుంటూ ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తున్నారు. చదువుపై ఆసక్తి ఉన్నవారు ఇందులో పనిచేస్తూనే ఉన్న విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈ ఉత్పత్తులన్నింటినీ ఆన్‌లైన్ ద్వారా విక్రయిస్తున్నాం. కమలి ట్రైబ్స్ వార్షికాదాయం రూ.50 లక్షలు. అలాగే కొత్తట్రెండ్ డిజైన్స్ కోసం నిఫ్ట్ డిజైనర్స్‌తో కలిసి పనిచేస్తూ, వాటిని గిరిజన మహిళలకు నేర్పుతున్నాం. ఈ సంస్థ ద్వారా మరెందరికో ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కల్పించాలనే లక్ష్యంతో ఉన్నాం' అంటున్నారు సరళాముంద్ర. ❑

# క్యాప్సికంలో భలే పోషకాలు..



సాధారణంగా ప్రతి ఒక్కరికీ కొన్ని కూరగాయలు నచ్చవు. దాంతో వంటకం చేస్తే అస్సలు నోట్లో పెట్టుకోలేం. అలా మీరు క్యాప్సికం లేదా బెల్‌పెప్పర్ తినడానికి ఇబ్బంది పడుతున్నారా? దీని ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదలరు.

- సలాడ్లూ, ఫాస్ట్ ఫుడ్ వంటకాల్లో వీటిని ఎక్కువగా వాడుతుంటారు. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు గ్యాస్ట్రిక్, మూత్రాశయ, గర్భాశయ క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అలానే ఇవి ఫ్రీరాడికల్స్‌కు వ్యతిరేకంగా పోరాడతాయి. చర్మ సంస్యలను తగ్గిస్తాయి. వృద్ధాప్య సంకేతాలను నియంత్రిస్తాయి.
- ఇందులో విటమిన్ సి పుష్కంగా ఉంటుంది. ఇది బలమైన కొలాజెన్‌ని నిర్మించడంలో సహాయపడుతుంది. అలాగే మహిళలకు ఎక్కువగా ఇబ్బంది పెట్టే ఆర్థరైటిస్ ప్రమాదాన్నీ తగ్గిస్తుంది. రోగ నిరోధక శక్తిని కల్పించి అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది.
- క్యాప్సికంలో లైకోపిన్, పొటాషియం పుష్కలంగా ఉన్నాయి. ఇది హోమోసిస్టీన్ స్థాయులను తగ్గిస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ❑






# మగువలకు వైవిధ్యమైన నగలు

తరాలెన్ని మారినా, యుగాలెన్ని గడిచినా.. మగువలకు నగలపై మక్కువ తీరనిది. అందుకే తయారీదారులు ఎప్పటికప్పుడు నయా ట్రెండ్‌లెన్నో సృష్టించి వారిని మెప్పిస్తూ ఉంటారు. అలాంటివే ఈ ఎసెమెట్రికల్ నెక్లెస్‌లు కూడా. విభిన్నమైన డిజైన్లనూ, ఆకృతులనూ కలగలిపి తయారు చేసిన ఆ ఆభరణాలు..అమ్మాయిల మెడ సోయగాన్ని మరింత పెంచేస్తున్నాయి. వాటిని మీరూ ఓసారి చూసేయండి.














**చెలి చిట్కా**

ఎంత ముచ్చటపడి చేయించుకున్నా.. కప్‌బోర్డులు కొద్ది కాలానికే కళ తప్పినట్లుగా తయారవుతాయి కదా! ఒక గిన్నెలో కొబ్బరి నూనె తీసుకుని, వస్త్ర తో తుడవండి. మళ్లీ కొత్తవాటిలా మెరిసి పోతాయి. ❑

**వ్యథ**


# కౌన్సెలింగ్‌తో ప్రవర్తన మార్చవచ్చు !



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** నేను ఒంటరి మహిళను ఐదేళ్ల క్రితం నా భర్త చనిపోయారు డ్రైవరుగా వృత్తి సాగిస్తున్న ఆయన తాగుడుకు బానిసయ్యారు. దీనివల్ల లివర్ వాచి పోయి, చిట్లిపోవడంతో వాంతులు, విరేచనాలలో రక్తస్రావం అయ్యింది. తీవ్రమైన ఈ జబ్బు తగ్గించడానికి లివర్ మార్చడమే పరిష్కరమని డాక్టర్లు చెప్పారు. దీనికి కనీసం 50,60 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. మాకు అంత ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఆయనను బ్రతికించుకోలేకపోయాము. ఆయన చనిపోయిన తరువాత మా నాన్న సహాయంతో చిన్న కొట్టుపెట్టుకుని పిల్లలను పోషించుంటు బతుకుబండిని లాగుతున్నాను. నా కుమారుడు రెండేళ్ళ క్రితం ఇంటర్ ఫెయిలయ్యాడు. ఇక చదవడం తనవల్ల కాదని చెప్పాడు. తాను తన తండ్రి లాగా డ్రైవర్ అవుతానన్నాడు. మా ఆయన అనుభవం వల్ల అతనికి డ్రైవింగ్ నేర్పకుండా, కొద్ది విస్తరించిన మా షాపును చూసుకోమన్నాను. అయితే అతను షాపులో డబ్బు తీసుకుని సినిమాలు, షికార్లకు వెళ్లడం చూసి భయమేసింది. దీంతో తెలిసిన వారి వద్ద పనికి కుదిర్చాను అక్కడా సరిగా పనిచేయడం లేదు. అతన్ని ఎలా బాగుచేయాలో అర్థంకాని పరిస్థితుల్లో నా కూతురి నిర్వాకం నెత్తిన బండలా మారింది. ఆమె ఒక అబ్బాయితో వెళ్లిపోయింది. పోలీసులకు ఫిర్యాదు చేస్తే మూడు రోజులు వెదికి పట్టుకున్నారు. అబ్బాయి కూడ మైనర్ కావడంతో పోలీసులు ఇద్దరికి కౌన్సెలింగ్ చేసి పంపేశారు. అయితే ఆ అబ్బాయి పోతూ పోతూ ఎప్పటికైనా మా అమ్మాయిని తన భార్యను చేసుకుంటానని సవాలు చేశాడు. దీంతో భయపడి ఆమెను కాలేజి మాన్పించేశాను. మా అమ్మ, నాన్న ఇతర పెద్దలు బుద్ధిమాటలు చెప్పి ఆమెను మార్చే ప్రయత్నం చేశారు. అయినా ఆమె ప్రవర్తనలో మార్పురాలేదు. తాను మేజర్ కాగానే వెళ్లి పోయి అతన్నే పెళ్ళి చేసుకుంటానని అంటున్నది. ఆమె కోసం తపిస్తున్న నన్ను విమర్శిస్తున్నది. నా గయ్యాళితనం వల్లనే మావారు తాగుబోతు అయ్యారని అంటున్నది. భర్తను బ్రతికించుకోలేని దద్దమ్మ అంటు ఈసడిస్తున్నది. ఇంట్లో కూర్చుని పని పాటా లేకుండా సెల్‌ఫోన్ చూసుకుంటు కాలం గడుపుతున్నది నాకు ఇంటిపనిలో కొంత సాయం చేయమంటే ససేమిరా అంటోంది. ఎంత సేపు సెల్‌ఫోన్ చూడటం ఎందుకని లాక్కోపోతే ఉగ్రరూపం దాల్చి తిట్టి, తిరగడబడి కొట్టడానికి వస్తోంది. ఆమెకు వ్యతిరేకంగా ఏమి చెప్పినా అరచి కేకలు పెడుతున్నది. అర్థరాత్రి దాటిన సెల్‌ఫోన్ చూస్తూ గడిపేస్తుంది. ఉదయం తొమ్మిది అయినా నిద్ర లేవదు. పదిరోజుల క్రితం చేతిమణికట్టు వద్ద బ్లేడుతో కోసుకుని గాయ పరచుకున్నది. దీంతో స్నేహితుల సలహాతో సైకియాట్రిస్టువద్దకు తీసుకెళ్లాను. ఆయన అన్ని పరీక్షలు చేసి మా అమ్మాయి ఉద్వేగలోపాలతో బాధపడుతున్నదని చెప్పారు. ఆలోచనలు తగ్గి మనసు కుదుటపడేందుకు మందులు రాసిచ్చారు. మందులు వాడుతున్నందున ఆమె కొంత నెమ్మదించింది. అయినా అబ్బాయితో ప్రేమ విషయం మరచి పోవడం లేదు. తాను కాలేజికి వెళతానని అంటున్నది. అయితే ఆమెను కాలేజికి పంపడానికి నాకు ధైర్యం చాలడం లేదు. అయితే సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయిస్తే ఆమెలో మార్పు వస్తుందని నా స్నేహితురాలు ఒకామె చెప్పింది. మేము ఇంతమంది చెప్పినా, డాక్టరు మందులు ఇచ్చినా మారనివ్యక్తి సైకాలజిస్టు చెపితే మారుతుందా అన్నది నా అనుమానం. ఈ దశలో మా అందరి సమస్యలకు తగిన పరిష్కార మార్గాలు చూపగలరు.

- ఒక సోదరి, ఒంగోలు



**జవాబు:** అమ్మా, మీ బాధ అర్థం అయ్యింది. అబ్బాయి అలా, అమ్మాయి ఇలా, ఒంటరి జీవితం ఎలా అన్న సంఘర్షణ మిమ్మల్ని వెంటాడుతున్నది. మీ లాంటి సమస్యలు ఎదుర్కొంటున్న వారు అక్కడక్కడ తారస పడుతుంటారు. అయితే ప్రతి ఇంటిలోను ఏదో ఒక సమస్య మనసును బాధిస్తుంటుంది. సమస్యలు ఎదురయిన పుడు బాధపడటం, సానుభూతికోసం అందరికి చెప్పుకోవడం కంటే నిపుణులను కలవడం మంచిది. మీ అబ్బాయి అమ్మాయి ఇద్దరిలోను ప్రవర్తనా లోపాలు ఉన్నాయి. అమ్మాయిలో ఉద్వేగలోపాలు కూడ ఉన్నాయి. ప్రవర్తనా లోపాలను కౌన్సెలింగ్ ద్వారా సరిదిద్దవచ్చు. ఉద్వేగ లోపాలను ఒక స్థాయి వరకు తగ్గించవచ్చు. ప్రవర్తనా లోపాలకు ఆలోచనలో లోపం, పరిసరాల ప్రభావం, పెంపక లోపాలకు ఆలోచనలో లోపం, పరిసరాల ప్రభావం, పెంపక లోపం లాంటివి కారణం. ఉద్వేగలోపాలకు వీటితోపాటు హార్మోన్ల లోపము ఉండవచ్చు. మీవారు తాగడం, దానివల్ల ఆయన లివర్ పాడవటం మరణించడం దురదృష్టంగా మీరు భావిస్తారు. అయితే మొదటే మేల్కొని ఆయనకు చికిత్స చేయించి మందు మాన్పించి ఉంటే సమస్య వచ్చేది కాదు. చేతులుకాలిన తరువాత ఆకులు పట్టుకున్నట్టు, చాల మంది ఇలానే బాధపడుతుంటారు. మీ భర్త వ్యసనం వల్ల మీరు ఒంటరిగా మిగిలారు. మీ పిల్లల్లో ప్రవర్తనా లోపాలు తలెత్తాయి. సహజంగా ఎదిగే వయసులో సరైన నియంత్రణ లేకపోతే కొందరు పిల్లలు దారితప్పే అవకాశం ఉంటుంది. ఒంటరి మహిళలో పెంపకంలో పెరిగిన వారిలో లోపాలు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి అనుభవం ఉన్న సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయిస్తే మీ సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. మీ అమ్మాయి విషయంలో మరింత జాగ్రత్త అవసరం. ఆమెకు సైకియాట్రిస్టు వద్ద చికిత్స కొనసాగించండి. పిల్లలు ఇద్దరికి సానుకూల ప్రేరణ, మంచి లక్ష్యాల నిర్దేశం అవసరం. సైకాలజిస్టు కాగ్నెటివ్ బిహేవియర్ థెరపి, ఉపశమన మార్గాల ద్వారా వారిలో మార్పు తీసుక వస్తారని నమ్మండి. ❑

**ఆధ్యాత్మికం**

# మీమాంస





సాయి భక్తుడు సాయి బాబానే పూజిస్తాడు. అర్చిస్తాడు. సాయి తెలిపిన పారాయణ గ్రంథాలు పారాయణ చేస్తాడు. ఇలా ఎన్నో మార్గముల ద్వారా సాయిని మదిలో నిలపుకొనటానికి ప్రయత్నిస్తాడు. సాయి తప్ప వేరెవరినీ ధ్యానించడు. ప్రార్థించడు. అంటే కేవలం సాయికే అంకితమై ఉంటాడు.

బెంగళూరు నివాసి శ్రీ ఎం.రామారావు. ఆయన సాయి పరిధిలోనికి వచ్చాడు. ఆయన కుమార్తె అత్తవారు మధ్వ సాంప్రదాయానికి చెందిన వారు. ఆయన మనుమరాలు అంటే కూతురు, కూతురు చిన్న బిడ్డ, రామారావుగారి వద్దనే ఉంటోంది. ఒకసారి ఆ బిడ్డకు నలతగా ఉన్నది. రామారావుగారి భార్య, భర్తను రాఘవేంద్ర స్వామి మఠమునకు పోయి మనమరాలికి నవగ్రహ తాయత్తును తెమ్మని చెప్పింది.రామారావు ఎప్పటికప్పుడు వాయిదా వేస్తూవచ్చారు. ఆ తాయత్తును తేవటానికి. ఎందుకంటే తాను సాయిని నమ్మినాడు. వేరొకరి వద్దకు పోయి తాయత్తును తెచ్చుట సాయి భక్తికి భంగమవుననే ఉద్దేశ్యంతో తెచ్చుట లేదు. కాని ఒకసారి తెచ్చుట తప్పనిసరి అయినది. అది మార్చి 11న 1986లో జరిగింది. అలా ఆయన తాయత్తును తెచ్చుట సమంజసమా? కాదా? అనే మీమాంసలో పడినాడు. ఎటు తేల్చు కొనలేకపోయినాడు ఆయన. ఆ పరిసర ప్రాంతముల వద్ద నుండు శ్రీ టీ.కే. అయ్యం గార్ అనే సత్పురుషుని తాను చేసినది సబబా? కాదా? అని ప్రశ్నించాడు. ఆయన ఉన్నది ఒకటేనని, అంతా ఏకత్వమనే అభిప్రాయాన్ని చెప్పారు. పురందరదాసు శైవ సాంప్రదాయకుడు, అయినను హరిని కీర్తించాడు. విజయదాసు మధ్వ యోగి అయినను శివుని కీర్తించాడు. ఒక సాయి సాహిత్యంలోనికి వస్తే, మాతాజీ కృష్ణప్రియ రాఘవేంద్ర స్వామి భక్తురాలు. చివరకు సాయి భక్తురాలైంది. ఏ యోగి చెప్పినా, యోగులందరూ ఒకటే అనే భావన కలుగుతుంది. నా ప్రయాణంలో కాని తీరం చేరుకున్నాను, తీరా చూస్తే, ఆ తీరంలో ఉన్నది నీవే.. అనే భావన కలిగితే చాలు.

- యం.పి.సాయినాథ్



## టీమిండియా ఆటతీరు మాకు బాగా తెలుసు

### వెస్టిండీస్ కెప్టెన్ బ్రాత్‌వైట్

**డొమినికా:** తమకు భారత్ టీమ్‌గురించి బాగా తెలుసునని దానికితోడు బాగా తెలిసిన పిచ్‌లపై ఆడుతున్నామని వెస్టిండీస్ కెప్టెన్ క్రెగ్ బ్రాత్‌వైట్ అన్నాడు. భారత్ విండీస్ రెండు జట్లు ఈనెల 12నుంచి తొలిటెస్టు ఆడనున్నాయి. డొమినికా వేదికగా జరిగే ఈ మ్యాచ్‌కోసం ఇప్పటికే భారత్‌జట్టుప్రాక్టీస్‌ప్రారంభించింది. కెన్నింగ్టన్ ఓవల్‌లో భారత బృందం ప్రాక్టీస్ చేస్తోంది. టెస్టుసిరీస్‌కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నట్లు విండీస్ కెప్టెన్ చెప్పారు. ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లో విండీస్ ఓటమి పాలయిన సంగతి తెలిసిందే..వరుస మూడు ఓటములతో వరల్డ్‌కప్ రేసు నుంచి టీమ్ తప్పుకుంది.కోలుకుని తమ డబ్ల్యుటిసి సైకిల్‌ను పాజిటివ్‌గా ఆరంభించేందుకు విండీస్‌కృషిచేస్తోంది. ఆటీమ్‌లో ఉన్న జేసన్ హోల్డర్, అల్జారీ జోసెఫ్‌లు ఇద్దరూ విండీస్ జట్టుతో కలిసారు. కరీబియన్ జట్టు చివరిగా భారత్‌ను 2002లో ఓడించింది. తర్వాత నాలుగు సార్లు తలపడ్డాయి. ఈసారి పట్టుదలగా ఆడి విజయం సాధిస్తామని బ్రాత్‌వైట్ అన్నాడు. పిచ్ ఎలా ఉంటుందో మాకు ఒక ఐడియా ఉంటుంది. టీమిండియా ఎలా ఆడుతుందో కూడా మాకు బాగా తెలుసని మెంటల్‌గా సిద్ధం కావడంముఖ్యమని, బౌలర్లు, బ్యాటర్లుగా రెండు విభాగాల్లో ప్లాన్లు సరిగా అర్థం చేసుకోవాలి. వాటిని ఎలా అమలుచేస్తామనేదే ఫలితాన్ని నిర్దేశిస్తుందని బ్రాత్‌వైట్ అన్నాడు. డొమినికాలో తొలిమ్యాచ్ జరుగుతుందని ఫ్యాన్స్ అంతా స్టేడియానికి వచ్చి మద్దతివ్వాలని కోరాడు.

### మార్పులు చేర్పులతో యాషెస్ మూడో టెస్టుకు

# ఇంగ్లిష్‌టీమ్ రెడీ



**లండన్:** యాషెస్‌కు ఆతిథ్యం ఇస్తున్న ఇంగ్లండ్‌కు దారుణపరాభవం ఎదురవుతోంది. వరుస విజయాలతో పట్టుమీదున్న ఇంగ్లండ్‌కు ఆస్ట్రేలియా షాక్ ఇచ్చింది. రెండుమ్యాచ్‌ల్లో గెలిచి ఇంగ్లండ్‌ను సవాల్‌చేసింది. ఈక్రమంలో హెడింగ్లే వేదికగా ఆరోతేదీ మూడో టెస్టుకు రెండు జట్లు రెడీ అవుతున్నాయి. రెండో టెస్టులో బెయిర్‌స్టో స్టంపౌట్‌తో రెండుజట్లమధ్య వివాదం జరుగుతోంది. ఇంగ్లండ్ టీమ్‌తో ఈఘటన పెద్ద నిప్పురాజేసినట్లు తెలుస్తోంది. అందరూ ఊహించినట్లు లెజెండరీ పేసర్‌ను పక్కనపెట్టింది. ఇంగ్లండ్‌ఓడితే యాషెస్ సిరీస్ నష్టపోయినట్లే. గత యాషెస్‌ను కూడా ఆసీస్ గెలిచింది. ఈమ్యాచ్‌తోనే సిరీస్ ముగించేయాలని ట్రోఫీ తమ ఖాతాలో వేసుకోవాలని ఆస్ట్రేలియా భావిస్తోంది. ఆసీస్ స్టార్ స్టీవ్‌స్మిత్‌కు ఇది వందోటెస్టు అవుతుంది. గాయపడిన స్టీవ్‌స్మిత్ ఈ మూడో టెస్టుకు దూరం అయ్యాడు. యువ స్పిన్నర్ టాడ్‌మర్ఫీ ఈ మ్యాచ్‌లో స్పిన్‌బాధ్యతలు తీసుకుని ఆసీస్‌జట్టును నడిపిస్తున్నాడు. ఇక ఇంగ్లండ్‌జట్టుపరంగాచూస్తేమ ఊడో టెస్టు ఆడే జట్టులోకి మార్క్‌వుడ్, క్రిస్ వోక్స్‌ను తీసుకున్నారు. ఇద్దరికోసం జేమ్స్ ఆండర్సన్, జోష్‌టంగ్‌ను పక్కనపెట్టింది. టంగ్ చివరిటెస్టులో భాగా రాణించాడు. మూడు కీలక వికెట్లు తీసుకుని సత్తాచూపించాడు. క్రిస్‌వోక్‌తో బ్యాటింగ్‌లోకూడా బలం పెరిగినట్లయింది. ఇక మోయిన్ ఆలీకూడా రీ ఎంట్రీ ఇస్తున్నాడు. దీనితోమూడో టెస్టుకు ఇంగ్లండ్ టీమ్‌లో జాక్‌క్రాలీ, బెన్‌డకెట్, హ్యారీబ్రూక్,జోరూట్, జానీ బెయిర్‌స్టో, బెన్‌స్టోక్స్, మొయిన్ ఆలీ, క్రిస్‌వోక్స్, ఓలిరాబిన్సన్, స్టువర్ట్‌బ్రాడ్, మార్క్‌వుడ్ తదితరులు ఉన్నారు.

## మా కుటుంబాలకు అదనపు భద్రత పెంచండి

### లీడ్స్ మేనేజ్‌మెంట్‌కు ఆసీస్‌జట్టు వెల్లడి



**లండన్:** యాషెస్‌సిరీస్‌లో ఇంగ్లండ్, ఆస్ట్రేలియాజట్లమధ్య జరుగుతున్న మూడో టెస్టు సందర్భంగా మా కుటుంబాలకు మరింతభద్రత కల్పించాలని ఆసీస్ జట్టు సభ్యులు కోరుతున్నారు. లీడ్స్ వేదికగా జరిగేమూడో టెస్టులోను విజయం సాధిస్తే యాషెస్ సిరీస్ ఆసీస్ సొంతం అవుతుంది. రెండోటెస్టు సందర్భంగా లార్డ్స్ లాంగ్‌రూమ్‌లోని సంఘటనల దృష్ట్యా అలాగేప్రేక్షకులు ప్రవర్తించిన తీరుతో తమ కుటుంబాలకు మరింతభద్రత కల్పించాలని ఆసీస్ ఆటగాళ్లు కోరారు. బెయిర్‌స్టో వివాదాస్పద స్టంపౌట్‌పై రాద్ధాంతం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇంగ్లండ్‌ఫ్యాన్స్ మోసగాళ్లు, మోసగాళ్లు అంటూ ఆసీస్‌టీమ్‌ను లాంగ్‌రూమ్‌వద్ద నినాదాలుచేసి హేళన చేసారు. అలాగే ఆసీస్ ఆటగాళ్లపట్ల ఎంసిసి సభ్యులు దురుసుగా ప్రవర్తించారు. దీనితో వారిపై ఎంసిసి సస్పెన్షన్ వేటువేసింది. మూడో టెస్టు జరిగే లీడ్స్‌లో బెయిర్‌స్టో సొంతమైదానంకావడంతో తమ కుటుంబసభ్యులకు అదనపు భద్రత కేటాయించాలని ఆసీస్ ఆటగాళ్లు విజ్ఞప్తిచేసారు. రెండో టెస్టుతర్వాత లార్డ్స్ మైదానంలో ఫ్యాన్స్ ఆసీస్‌జట్టు సహాయక సిబ్బంది కుమారుడిపట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు మాదృష్టికి వచ్చింది. మరో ప్లేయర్ తల్లిపట్లకూడా దురుసుగా వ్యవహరించినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఆసీస్ స్టార్ బ్యాటర్ స్టీవ్‌స్మిత్ తల్లి మైదానంనుంచి కాస్త ముందుగా బయటకువెళ్లేందుకు వస్తే ఆమెను గుర్తించిన పలువురు అసభ్యంగా వ్యవహరించారు.



## టీమిండియా మాజీ క్రికెటర్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

**మీరట్:** టీమిండియా మాజీ క్రికెటర్‌ప్రవీణ్‌కుమార్‌కు తృటిలో పెద్దప్రమాదం తప్పింది. యుపిలోని మీరట్‌లో ప్రవీణ్‌కారును ఒక వాహనం ఢీకొట్టింది. కమిషనర్ నివాసం సమీపంలోనే ఈప్రమాదంజరిగింది. ప్రవీణ్‌తో పాటు ఆతడికుమారుడుకారులోఉన్నారు. పాండవ్‌నగర్ నుంచి తన ల్యాండ్‌రోవర్‌కారులో వస్తుండగా ఈప్రమాదంజరిగింది. కారుతీవ్రంగా ధ్వంసంకాగా ప్రవీణ్ ఆతడికుమారుడు మాత్రం సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాదానికి కారణమైన వాహనం డ్రైవర్‌ను స్థానిక పోలీసులు అరెస్టుచేసారు. ప్రవీణ్ మీరట్‌లోనిముల్తాన్‌నగర్‌లో ఉంటున్నాడు. 2008లోలో ఆస్ట్రేలియాపై భారత్ సిబి సిరీస్ గెలవడంలో కీలకంగా ఉన్నాడు. టీమిండియా తరపున ఆరు టెస్టులు 68 వన్డేలు, పది టి20లు ఆడినప్రవీణ్‌కుమార్ 119 ఐపిఎల్‌మ్యాచ్‌లు ఆడాడు. వన్డేల్లో 5.13 ఎకానమీతో 78 వికెట్లుతీసాడు. ఆతడి అత్యుత్తమ బౌలింగ్‌ప్రదర్శన 4/31.



## విండీస్ దిగ్గజంతో టీమిండియా ముచ్చట్లు!

**డొమినికా:** వెస్టిండీస్‌తో టెస్టుసిరీస్‌కోసం భారత జట్టు సన్నద్ధం అవుతోంది. భారత బృందం అంతా విండీస్‌చేరింది. కెన్నింగ్టన్ ఓవల్‌ప్రాక్టీస్ సమయంలో టీమిండియాను ఒక విశేష అతిథి కలుసుకున్నారు. మాజీ లెజెండ్ విండీస్ దిగ్గజం సర్‌గారీఫీల్డ్‌సోబర్స్ అందరినీ కలిసారు. గ్యారీఫీల్డ్‌ను చూడగానే టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ వంటి వాళ్లు ఆతని దగ్గరకు వెళ్లి కలిసారు. గారీఫీల్డ్‌తో ఆటపై చర్చలు జరిపారు. టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్‌కూడా వచ్చి కలిసాడు. తనతోపాటు శుభ్‌మన్‌గిల్‌ను తీసుకొచ్చి పరిచయంచేసాడు. ఆ తర్వాత శార్దూల్‌ఠాకూర్‌ను ద్రావిడ్‌పరిచయంచేసాడు. అజింక్యరహానే, రవిచంద్రన్ అశ్విన్‌లు కూడా గారీఫీల్డ్‌తో కరచాలనంచేసారు. గ్రేట్‌నెస్‌ముందు నిలబడితే అంటూ ఒక వీడియోను బిసిసిఐ షేర్‌చేసింది. విండీస్‌లో ఉన్న అతిగొప్ప ఆల్‌రౌండర్లలో గారీఫీల్డ్‌సోబర్స్ ఒకడు. తన గౌరవార్థం కెన్నింగ్టన్ ఓవల్‌లో ఒక పెవిలియన్‌కు ఆయనపేరుపెట్టారు. ప్రస్తుతం సోబర్స్ వయసు 86 ఏళ్లు. అయినా క్రికెట్‌గురించి టీమిండియా జట్టుతో ఉత్సాహంగా మాట్లాడాడు.చిన్నతనంలో చూసినమ్యాచ్‌లు గుర్తొచ్చాయనిఅశ్విన్‌పోస్టుచేసాడు. 1990లు, 2000ల సంవత్సరాల్లో భారత్ ఇక్కడ ఆడుతుంటే టివిలోచూసిన రోజులు గుర్తొచ్చాయని ఆంటిగ్వాలో సర్‌వివ్‌రిచర్డ్స్‌ను కలిసానని,ఇపుడు సర్‌గ్యారీని కలిసిన గౌరవం దక్కిందని అశ్విన్‌పోస్టుచేసాడు.

## విండీస్ ప్రాక్టీస్‌లో జైస్వాల్‌కు కోహ్లీ పాఠాలు



**డొమినికా:** వెస్టిండీస్‌తో టెస్టుసిరీస్‌కుముందు టీమిండియాస్టార్‌బ్యాటర్ విరాట్‌కోహ్లీ నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నాడు. సహచర ఆటగాళ్లతోకలిసి నెట్‌ప్రాక్టీస్‌లో బిజీగా గడుపుతున్నాడు. రవిచంద్రన్‌అశ్విన్, రవీంద్ర జడేజా, జయదేవ్ ఉనద్కత్ వంటి సీనియర్ల బౌలింగ్‌లో కోహ్లీప్రాక్టీస్‌లో ఉన్నాడు. వెటరన్ ఆఫ్‌స్పిన్నర్ అశ్విన్‌బౌలింగ్‌లో రివర్స్ స్వీప్‌షాట్లను కోహ్లీప్రాక్టీస్‌చేసాడు. అంతర్జాతీయ క్రికెట్‌లోకోహ్లీ ఎప్పుడూ రివర్స్ స్వీప్‌షాట్లకు ప్రయత్నించడు. అయితేనెట్స్‌లో మాత్రం అశ్విన్‌బౌలింగ్‌లో రివర్స్‌స్వీప్ షాట్‌కు రవీంద్రజడేజా ఫిదా అయిపోయాడు. నెట్స్‌లో జైస్వాల్‌తో చాలా సమయం కోహ్లీగడిపాడు. ఆతడికి చాలా విషయాలు నేర్పాడు. తొలిసారిగా భారత టెస్టుజట్టులో జైస్వాల్‌కు చోటు దక్కింది. దేశవాళీ క్రికెట్‌తోపాటు ఐపిఎల్‌లో అద్భుతంగా రాణించడంతో సెలక్టర్లు ఈ యువ ఆటగాడికి పిలుపునిచ్చారు. డొమినికా వేదికగా జులై 12నుంచి ఈ రెండుమ్యాచ్‌ల టెస్టుసిరీస్‌ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌జ ఐస్వాల్ టెస్టుల్లో అంతర్జాతీయ అరంగేట్రంచేసే ఛాన్స్ ఉంది.

# వాణిజ్యం

## మారుతి సుజుకీ నుంచి 'ఇన్విక్టో'

**ముంబై, జులై 5:** హైబ్రిడ్ కార్ల మార్కెట్‌పై పట్టు బిగించేందుకు మారుతి మరో అడుగు ముందుకేసింది. స్ట్రాంగ్ హైబ్రిడ్ విభాగంలో రెండో కారును వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది. 'ఇన్విక్టో' పేరిట ఎంపివిని బుధవారం మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ కారు బుకింగ్స్‌ను జూన్ 19 నుంచే మారుతీ స్వీకరించడం మొదలుపెట్టిన విషయం విదితమే. ఇన్విక్టో విక్రయాలను మారుతి ప్రీమియం రేంజి కార్లకోసం ఏర్పాటు చేసిన నెక్సా షోరూంలలో చేపట్టనున్నారు. మూడు వరుసల సీట్లున్న ఈ కారు అందుబాటులో ఉంటుంది. ఈ కారు 4,755 ఎంఎం పొడవు, 1,850 ఎంఎం వెడల్పు, 1,795 ఎంఎం ఎత్తు ఉంది. నెక్సా బ్లూ, మిస్టిక్ వైట్, మెజిస్టిక్ సిల్వర్, స్టెల్లార్ బ్రాంజ్ వర్ణాల్లో ఇది విక్రయానికి సిద్ధమైంది. ఈ కారులో ఇంటెలిజెంట్ ఎలక్ట్రిక్ హైబ్రిడ్ సిస్టమ్‌తో 2.0 లీటర్ ఇంజిన్, 10.1 అంగుళాల స్మార్ట్ ప్లే మాగ్నమ్, డ్రైవ్ మోడ్ కలర్ థీమ్‌లతో కూడిన 7 అంగుళాల మల్టీ ఇన్ఫోటైన్‌మెంట్, ఆరు ఎయిర్ బ్యాగ్స్, నెక్స్ట్ జెన్ సుజుకీ కనెక్ట్ నుంచి 50 ఫీచర్లు, వన్‌టచ్ పవర్ టెయిల్ గేట్, హిల్‌హోల్డ్ అసిస్ట్, టిపిఎంఎస్, డ్యూయల్ జోన్ క్లైమెట్ కంట్రోల్, 360 డిగ్రీ వ్యూ మానిటర్, యాంబియంట్ లైటింగ్, పనోరమిక్ సన్‌రూఫ్ వంటి ఆకర్షణయమైన ఫీచర్లున్నాయి. ఇటీవల మా కొత్త కార్లు గ్రాండ్ విటారా, ఫ్రాంక్స్, జిమ్నీ రాకతో విక్రయాలు స్థిరంగా వృద్ధి చెందుతున్నాయి. కార్బన్ న్యూట్రాలిటీకి మారుతి కట్టుబడి ఉంది. 2030–31 నాటికి సంస్థ మొత్తం ఆరు ఎస్‌యువిలను మార్కెట్లోకి తీసుకురానుంది. భారత మార్కెట్లో నెక్సా లైనప్‌లోని ఎనిమిదో కారు ఇన్వెక్టో. ఈ కారు విసయవంతమై మార్కెట్లో మా విక్రయాల సంఖ్యను పెంచుతుందని బలంగా నమ్ముతున్నాం అని ఈ సందర్భంగా కంపెనీ ఎండి, సిఇఒ హిసాషీ టకేయుచి పేర్కొన్నారు. యువి విభాగంలో గత ఆరేళ్లుగా మారుతి లీడర్‌గా ఉంది. బ్రెజ్జా, ఎర్టిగా, ఎక్స్‌ఎల్–6 వాహనాలు బ్రాండ్‌ను నిలబెట్టాయి అని సంస్థ విక్రయాలు, మార్కెటింగ్ విభాగం సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శశాంక్ శ్రీవాస్తవ వెల్లడించారు. తాజాగా టయోటా ఇన్నోవా హైక్రాస్ వాహనాన్ని మారుతి రీబ్యాడ్జ్ చేసి ఇన్విక్టోగా తీసుకొచ్చింది.




## జిఎస్‌టి దెబ్బకు 'హవాయి' కనుమరుగు

**ముంబై, జులై 5:** పేదలు, దిగువ మధ్యతరగతి ప్రజలు ధరించే హవాయి చెప్పులు జిఎస్‌టి దెబ్బకు కనుమరుగవుతున్నాయి. పెరిగిన జిఎస్‌టితో వందలాది తయారీ కేంద్రాలు మూతపడుతున్నాయి. జిఎస్‌టి పెంపు కారణంగా దాదాపు 325 హవాయి చెప్పుల తయారీ యూనిట్లు మూతపడ్డాయని జలంధర్ రబ్బర్ గూడ్స్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ తాజాగా తెలిపింది. ఏడేళ్లక్రితం ఒక్క జలంధర్‌లోనే 400 హవాయి చెప్పుల తయారీ యూనిట్లు ఎంఎస్‌ఎంఇ పరిశ్రమలుగా ఉండేవి. జిఎస్‌టిని పెంచడం, అదే సమయంలో ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడంతో వీటిలో దాదాపు 325 యూనిట్లు మూత



పడ్డాయని అసోసియేషన్ పేర్కొంటోంది. హవాయి చెప్పులపై జిఎస్‌టిని 5శాతం నుంచి 12 శాతానికి పెంచడమే యూనిట్ల మూసివేతకు కారణమని ఆయా పరిశ్రమల నిర్వాహకులు ఆరోపిస్తున్నారు. జలంధర్ రబ్బర్ గూడ్స్ తయారీదారుల సంఘం కార్యదర్శి రాకేష్ బెహల్ మాట్లాడుతూ, 2017 జులై 1న జిఎస్‌టిని ప్రవేశపెట్టినప్పుడు రూ.1000 కంటే తక్కువ ధర ఉన్న పాదరక్షలు, వస్త్రాలను 5శాతం జిఎస్‌టి శ్లాబ్ కింద ఉంచాలని నిర్ణయించారు. ఆ తర్వాత జిఎస్‌టి 7శాతం పెంచి 2 శాతం శ్లాబ్ కిందకు చేర్చారు. దీని ప్రభావం దేశవ్యాప్తంగా హవాయి చెప్పుల డిమాండ్, సరఫరాపై తీవ్రంగా పడింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకుముందు ఈ ఉత్పత్తులపై వ్యాట్ రేటు చాలా రాష్ట్రాల్లో సున్నా లేదా కొన్ని రాష్ట్రాల్లో 0.5శాతం ఉండేది. పేదలు, దిగువ మధ్యతరగతి ప్రజలు ధరించే తక్కువ ధర హవాయి చెప్పులపై 12 శాతం జిఎస్‌టి అస్సలు సమర్ధనీయం కాదని, వెంటిలేటర్‌పై ఉన్న హవాయి చెప్పుల పరిశ్రమను బతికించాలని పరిశ్రమల నిర్వాహకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.


## నష్టాల్లో సెన్సెక్స్, లాభాల్లో నిఫ్టీ



**ముంబై. జులై 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాలకు బ్రేక్ వేసి నష్టాల్లో ముగిసాయి. విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లతో కొత్త రికార్డులు నెలకొల్పుతూ దూసుకెళ్లిన సూచీలు బుధవారం అవాంతరం ఎదురైంది. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడంతో ఒడుదుడుకుల అనంతరం సూచీలు ఫ్లాట్‌గా ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 33.01 పాయింట్లు క్షీణించి 65,446.04 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 9.50 పాయింట్ల లాభంతో 19,398.50 పాయింట్ల వద్ద నిలిచింది. మారుతి సుజుకీ, టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, బజాజ్ ఫైనాన్స్, విప్రో, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. కన్‌స్ట్రక్షన్, హాస్పిటాలిటీ సంస్థ పికెహెచ్ వెంచర్స్ తన ఐపిఒను ఉపసంహారించుకుంది. మంగళవారంతో ముగిసిన ఐపిఒ సబ్‌స్క్రిప్షన్‌కు ఆశించిన స్థాయిలో ఇన్వెస్టర్ల నుంచి స్పందన లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకుంది. 2,56,32,000 షేర్లు సబ్‌స్క్రిప్షన్‌కు ఉంచగా, 1,67,25,800 షేర్లకు మాత్రమే బిడ్లు లభించాయి. ఈ నేపథ్యంలో ఐపిఒను ఉపసంహారించుకుంటున్నట్లు ఆ కంపెనీ ఎన్‌ఎస్‌ఇకి సమాచారం అందించింది.

## స్టార్టప్ వ్యవస్థ బలోపేతానికి కృషి: పియూష్ గోయల్

**గురుగావ్, జులై 5:** అంకుర సంస్థలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ చెప్పారు. స్టార్టప్‌ల వ్యవస్థను ప్రోత్సహించేందుకే తప్ప నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రయత్నించబోదని ఆయన స్పష్టం చేశారు. ఆ వ్యవస్థలో భాగమైన వర్గాలే స్వీయ నియంత్రణ పాటించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. స్టార్టప్ 20 సదస్సులో పాల్గొన్న సందర్భంగా మంత్రి ఈ విషయాలు చెప్పారు. అంకుర సంస్థల పురోగతికి అవరోధాలు కల్పించాలనేది ప్రభుత్వాల ఉద్దేశం కాదనే స్పష్టమైన సందేశం స్టార్టప్‌లకు చేరాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. భారత్‌లో అవకాశాలను అందిపుచ్చుకోవాలని అంకుర సంస్థలను ఆహ్వానించారు. 2030 నాటికి అంకుర సంస్థల వ్యవస్థలోకి జీ20 దేశాలన్నీ కలిసి యేటా లక్ష కోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టేలా చూసేందుకు స్టార్టప్ 20 గ్రూప్ చేస్తున్న ప్రయత్నాలు సాకారమైతే స్టార్టప్‌లకు మరిన్ని ప్రయోజనాలు చేకూరగలవని గోయల్ చెప్పారు. సరైన అంకుర సంస్థలకు పెట్టుబడుల కొరతేమీ లేదని జీ20 షెర్పా అమితాబ్ కాంత్ స్పష్టం చేశారు. పటిష్టమైన వ్యాపార విధానాలున్న మంచి స్టార్టప్‌లకు నిధుల లభ్యత బాగానే ఉందని ఆయన చెప్పారు. ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కార మార్గాలను కనుగొనేందుకు స్టార్టప్ వ్యవస్థ చురుగ్గా పని చేస్తోందని స్టార్టప్ 20 శిఖర సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన పేర్కొన్నారు. భారత్‌లో లక్ష పైచిలుకు స్టార్టప్‌లు, 108 యూనికార్న్‌లు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.



## రూ.15లకే లీటరు పెట్రోల్..కేంద్ర మంత్రి గడ్కరీ!

**న్యూఢిల్లీ, జులై 5:** భారీగా పెరిగిన పెట్రోల్ ధరలతో సామాన్యులు ఇబ్బందిపడుతున్నారు. అయితే పెట్రోల్ ధరకు సంబంధించి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన చేశారు. లీటరు పెట్రోల్‌ను రూ.15లకే అందించవచ్చని చెప్పారు. కానీ సగటున 60శాతం ఇథనాల్, 40శాతం విద్యుత్ తీసుకుంటే లీటరుకు రూ.15 చొప్పున పెట్రోల్ లభిస్తుందని తెలిపారు. ఇలా చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. రాజస్థాన్‌లోని ప్రతప్‌గఢ్‌లో రూ.5,600 కోట్ల విలువైన 11 జాతీయ రహదారి ప్రాజెక్టులకు గడ్కరీ శంకుస్థాపన చేశారు. 219 కిలోమీటర్ల దూరం రూ.3,775 కోట్ల వ్యయంతో నాలుగు జాతీయ రహదారులు ప్రారంభించారు. 'సగటున 60శాతం ఇథనాల్, 40శాతం విద్యుత్ తీసుకుంటే, పెట్రోల్ లీటరుకు రూ.15 చొప్పున అందుబాటులో ఉంటుంది. ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. కాలుష్యం, దిగుమతులు తగ్గుతాయి. దిగుమతులు సొమ్ము రూ.16లక్షల కోట్లు రైతుల ఇళ్లకు వెళ్తుంది అని



గడ్కరీ అన్నారు. ప్రతాప్‌గఢ్ బైపాస్ నిర్మాణం వల్ల నగరంలో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుంది. రాస్ నుంచి బియోరా వరకు రోడ్డు నిర్మాణంతో భిల్వారా వైపు వెళ్లే వాహనాలు సులభ తరం అవుతాయన్నారు. దుంగార్‌పూర్, ఉదయ్‌పూర్, బన్స్వారా ప్రాంతాల్లోని గిరిజన ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ లభిస్తుందని చెప్పారు.

## మస్క్ నిర్ణయం సరైనదే: ట్విట్టర్ సిఇఒ

**వాషింగ్టన్, జులై 5:** ట్వీట్స్ వీక్షణకు లిమిట్ తీసుకొచ్చిన మస్క్ నిర్ణయంపై ట్విట్టర్ సిఇఒ లిండా యాకారినో స్పందించారు. మస్క్ తీసుకున్న కొత్త నిర్ణయాన్ని ఆమె సమర్థించారు. ట్విట్టర్ లాంటి ప్లాట్‌ఫామ్‌ను బలపరచడానికి ఈ నిర్ణయం సహాయపడుతుందన్నారు. ఈ విషయాన్ని ఆమె తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో పంచుకున్నారు. మస్క్ నిర్ణయంపై తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సిఇఒ ట్వీట్ చేశారు. 'ట్విట్టర్ లాంటి ప్లాట్‌ఫామ్‌ను బలోపేతం చేయడానికి ఇటువంటి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ నిర్ణయం సరైనది' అంటూ ట్విట్టర్ సిఇఒ యాకారినో తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ట్విట్టర్‌లోని బాట్స్‌ను గుర్తించి అరికట్టడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. అయితే ఈ నిర్ణయంతో సాధారణ యూజర్లపై ఎక్కువ ప్రభావం ఉండదన్నారు.



ఎలాన్‌మస్క్ నిర్ణయం తీసుకున్న మూడు రోజుల తర్వాత ఈ సంస్థ సిఇఒ చేసిన మొదటి ట్వీట్ ఇదే కావడం విశేషం. ట్విట్టర్ సేవల్లో శనివారం రాత్రి నుంచి అంతరాయం ఏర్పడింది. ట్వీట్లను చూడలేకపోతున్నామంటూ చాలా మంది యూజర్లు యాప్‌లో నెలకొన్న అంతరాయంపై ఫిర్యాదు చేశారు. దీనిపై మస్క్ స్పందిస్తూ ట్విట్టర్‌లో పోస్టులను వీక్షించడంపై పరిమితులు తీసుకొచ్చినట్లు ప్రకటించారు. డేటా స్క్రాపింగ్, సిస్టమ్ మానిప్యులేషన్ల సమస్యలను పరిష్కరించడానికి ఈ నిర్ణయం తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు. అయితే మస్క్ నిర్ణయంపై చాలా మంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదే సరైన సమయంగా భావించిన మెటా, ట్విట్టర్‌కు పోటీగా థ్రెడ్స్‌ను తీసుకురానున్నట్లు ప్రకటించిన విషయం విదితమే.

## ఇన్ఫోసిస్‌కు సిఐఎస్ఒ గుడ్‌బై

**న్యూఢిల్లీ, జులై 5:** భారత ఐటి సేవల సంస్థ ఇన్ఫోసిస్ వరుసగా ఎదురు దెబ్బలు చవిచూస్తోంది. ఆరు నెలల కాలంలోనే ఇద్దరు ఉన్నత స్థాయి అధికారులు కంపెనీని వీడడం ఇన్వెస్టర్లను కొంత కలవరానికి గురి చేస్తోంది. ప్రస్తుతం కంపెనీలో చీఫ్ ఇన్ఫర్మేషన్ స్ట్రాటజీ ఆఫీసర్ (సిఐఎస్ఒ)గా ఉన్న విశాల్ సాల్వి ఇన్ఫోసిస్‌ను వీడారు. ఆయన సైబర్ సెక్యూరిటీ కంపెనీ క్విక్‌హీల్‌కి నూతన సిఇఒగా బాధ్యతలు చేపట్టేందుకు తాజా నిర్ణయం తీసుకున్నారు. సైబర్ సెక్యూరిటీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో సాల్వి విస్తృతమైన నైపుణ్యాన్ని కలిగి ఉన్నారు. ఇన్ఫోసిస్, పిడబ్ల్యూసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకు, గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకు, డెవలప్‌మెంట్ క్రెడిట్ బ్యాంకు, క్రాంప్టన్ గ్రీవ్స్ వంటి ప్రఖ్యాత సంస్థల్లో కీలక పాత్రల్లో పనిచేశారు. సైబర్ సెక్యూరిటీ రంగంలో 29యేళ్ల పాటు సుదీర్ఘ అనుభవం కలిగిన సాల్వి ఇన్ఫోసిస్ కంపెనీలో దాదాపు 7 సంవత్సరాలు పనిచేశారు. సైబర్ సెక్యూరిటీ పరిశ్రమలో విశ్వసనీయ సంస్థగా ఉన్న క్విక్ హీల్ సిఇఒగా విశాల్ బాధ్యతలు చేపట్టం కంపెనీకి కలిసొచ్చే అంశంగా ఉంది. నిరంతరం పెరుగుతున్న సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ భద్రత ప్రాధాన్యతలు ఈ రంగంలో వ్యాపారాన్ని పెంచుతున్నాయి. ఈ క్రమంలో సైబర్ భద్రతను అందరికీ ప్రాథమిక హక్కుగా మార్చే భాగస్వామ్య లక్ష్యానికి తాను పూర్తిగా కట్టుబడి ఉన్నట్లు విశాల్ సాల్వి తన నియామకం తర్వాత ఒక ప్రకటనలో తెలిపారు. సాల్వి బాధ్యతలు స్వీకరించిన క్విక్ హీల్ సైబర్ సెక్యూరిటీ కంపెనీ వ్యవస్థాపకుడు, అవుట్‌గోయింగ్ సిఇఒ కైలాష్ కట్కర్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా మారతారు. కస్టమర్ సెంట్రిసిటీ, ఇన్నోవేషన్ తమను ముందుకు నడుపుతుందని ఆయన తెలిపారు. భారతదేశంలోని సైబర్ సెక్యూరిటీ పర్యావరణ వ్యవస్థను మార్చడంతో పాటు ప్రపంచ పటంలో తమ స్థానాన్ని పటిష్టం చేసుకునేందుకు పూర్తిగా కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో ఐటి కంపెనీ నుంచి ఉన్నతాధికారి స్థాయి వ్యక్తులు రాజీనామాలు చేయడం కొనసాగుతున్నాయి. 2023 ప్రారంభంలో ఇన్ఫోసిస్ ప్రెసిడెంట్ మోహిత్ జోషి, టెక్ మహీంద్రా సిఇఒగా చేరడానికి కంపెనీని వీడారు. దీనికి ముందు ప్రెసిడెంట్ రవికుమార్ ఎస్ కాగ్నిజెంట్ సిఇఒగా చేరారు. అలాగే సుదీప్ సింగ్ ఇన్ఫోటెక్ సిఇఒగా చేరడానికి వైదొలిగారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.